నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

మెదక్

బుధవారం | 18 సెప్టెంబర్ 2024 | www.navatelangana.com

తెగిపోయిన కల్వర్టును పరిశీలించిన ఎస్ఈ



నవతెలంగాణ-న్యాల్‌కల్

'కల్వర్టు తెగిపోయిన పట్టించుకోరా' అనే శీర్షికన నవతెలంగాణ దినపత్రికలో మంగళవారం ప్రచురితమైన వార్తకు సంగారెడ్డి జిల్లా ఆర్అండ్‌బి ఎస్ఈ వసంత్ నాయక్ వెంటనే స్పందించి.. కల్వర్టు, బ్రిడ్జిలను, రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాహనదారులకు ఇబ్బంది లేకుండా హై లెవెల్ కల్వర్టులు నిర్మించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ రోడ్డులో బ్రిడ్జిలు కల్వర్టు ఎన్ని అవసరం ఉన్నాయో.. సామర్థ్యం ఏ స్థాయిలో ఉండేలో ఆర్అండ్‌బి సిబ్బంది చూడాలన్నారు. ద్విచక్ర పెద్ద వాహనాలు వెళ్లకుండా రోడ్డు రాకపోకలు నిలిపివేస్తున్నట్టు చెప్పారు. తాత్కాలిక మరమ్మతులు చేశాక.. పూర్తి స్థాయిలో పునరుద్ధరిస్తామన్నారు. నాలుగు కల్వర్టులు అవసరం ఉన్నట్లు అంచనా వేసి మంజూరు కోసం ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అందోల్ డీఈ శ్రీనివాస్, రవీందర్, సిబ్బంది, రాఘవపూర్ కాంగ్రెస్ నాయకులు రాములు సేట్, గ్రామస్తులు ఉన్నారు.

ప్రశాంతంగా నిమజ్జనాలు జరిగేలా చూడాలి



నవతెలంగాణ-జహీరాబాద్

వివిధ శాఖల అధికారులు సమన్వయంతో వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని శాంతియుతంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని పలు వినాయకుల వద్ద మంగళవారం చేపట్టిన ప్రత్యేకా పూజా కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మెన్ శివకుమార్ కలిసి పాల్గొన్నారు. వినాయక నిమజ్జనం సందర్భంగా జహీరాబాద్ పట్టణంలో శోభాయాత్ర వెళ్లే మార్గాలను, వినాయక ఘాట్‌లో ఏర్పాట్లను పరిశీలించారు. కొత్తూరు బి నారింజ డ్యాం వద్ద నిమజ్జనానికి చేసిన ఏర్పాట్లను పరిశీలించి అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మెన్ గుండప్ప, ఆత్మ చైర్మెన్ పెంటారెడ్డి, చైర్మెన్ మచెందర్, మాజీ సొసైటీ చైర్మన్ సంజీవ్ రెడ్డి, సీనియర్ నాయకులు నామ రవికిరణ్ , మాజీ పట్టణాధ్యక్షులు మొహిఉద్దీన్, మాజీ సర్పంచ్ కలిమ్ తదితరులు..

రూ. 2 లక్షలకే డబుల్ ఇళ్లు.?

- డబుల్ ఇండ్ల కేటాయింపులో దళారుల చేతివాటం
- బల్వంతాపూర్ డబుల్ ఇండ్లలో అనర్హులకు అందలం
- ఇళ్లు కావాలంటే రూ. 2 లక్షలు చెల్లించాల్సిందే..!
- అర్హులను తొలగించి అనర్హులకు కేటాయింపు ?
- ఆస్తులు, భూములున్నోళ్లకు కట్టాబెడుతారని విమర్శలు
- పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన బాధితులు
- అసలైన అర్హులకు కేటాయించాలని డిమాండ్







నవతెలంగాణ-దుబ్బాక రూరల్

గత ప్రభుత్వం దారిద్ర్య రేఖకు దిగువనున్న నిరుపేదలకు సొంతింటి కల నెరవెర్చాలనే గొప్ప లక్ష్యంతో డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణానికి ప్రతి ష్టాత్మకంగా శ్రీకారం చుట్టి ఇండ్లను నిర్మించింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దుబ్బాక మండల పరిధిలోని బల్వంతాపూర్ గ్రామంలో స్వర్గీయ మాజీ ఏమ్మెల్యే సోలిపేట రామలింగా రెడ్డి హయాంలో 2014లో 20 డబుల్ ఇండ్ల నిర్మించి పనులు పూర్తి చేశారు. తమకు ఇళ్ళు వస్తాయని పేద ప్రజల్లో చిగురించిన ఆశలు అడియాశలై కన్న కళలు కళలుగానే మిగులు పోతున్నాయని నీరుపేదలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏళ్ళ తరబడి ఇళ్ల కోసం పడిగాపులు కాస్తున్న అసలైన లబ్దిదారులు నిరాశే మిగులుతోందని తాజాగా దళారుల చేతివాటంతో అనర్హులకు ఇళ్లను కేటాయిస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్రమార్కులకు కేటాయించిన ఇళ్ల విషయంలో జిల్లా స్థాయి అధికారులు చర్యలు తీసుకుంటారా ..? లేక అసలైన లబ్దిదారులకు తిరిగి అప్పగిస్తారా..?చర్చనీయంగా మారింది.

అనర్హులు ఆక్రమించారని ఫిర్యాదు

అనర్హులు డబల్ ఇండ్లలో అక్రమంగా చొరబడి అక్రమించారని వారిని తొలగించి అసలైన లబ్దిదారులకు కేటాయించాలని ఈ నెల 11న బల్వంతాపూర్ గ్రామస్తులు కలెక్టర్‌కి ఫిర్యాదు చేసి ఎంపీడీఓకి వినతి పత్రం అందజేసి కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈనెల 13లోగా అధికారులు అనర్హులను ఖాళీ చేయించి అర్హులకే డబుల్ ఇండ్లను కేటాయించాలని కోరారు. ఈనెల 12 డిప్యూటీ తహసీల్దార్ సందీప్, ఆర్ఐ నర్సింహారెడ్డి గ్రామస్తుల సమక్షంలో డబుల్ ఇండ్లలో నివాసం ఉంటున్న వారిని వివరాలు ఆరా తీసి తహసీల్దార్‌కి నివేదిక అందజేశారు. శుక్రవారం డబల్ బెడ్ రూమ్ ఇళ్లను ఆక్రమించుకున్న వారిని ఖాళీ చేయాలనీ గ్రామస్తులు ఆందోళన చేయడంతో తహసీల్దార్ వెంకట్ రెడ్డి, ఎస్ఐతో కలిసి వారం రోజుల్లో ఖాళీ చేయిస్తానని అనంతరం గ్రామ సభ నిర్వహించి నిబంధనల ప్రకారం కేటాయిస్తామని హామీ ఇచ్చారు.

డబుల్ ఇండ్లకు రూ. 2 లక్షలు?

అనర్హులను అధికారులు తొలగించి తిరిగి గ్రామ సభ ద్వారా కొత్త వారిని కేటాయించడంలో కొందరు అక్రమార్కులు (గ్రామ పెద్దలు) లబ్దిదారుల నుంచి రూ. 2 లక్షలు వసూళ్లు చేసి అసలైన అర్హులను మోసం చేశారాని పలువురు నిరుపేదలు ఆరోపిస్తున్నారు. గతంలో కేటాయించిన వారిని జాబితా నుంచి నిర్దాక్షిణ్యంగా పేర్లు తొలగించి దళారుల అనుచరులు(ఆస్తులు, భూములున్నవారి పేర్లు)మాత్రమే జాబితాలో చేర్పించారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఆస్తులు, భూములు ఉన్నవారికి ఎలా కట్టాబేడుతారని ప్రశ్నిస్తున్నారు.ఏది ఏమైనా ఇళ్ల కేటాయింపులో అధికారులు అర్హులను గుర్తించడంలో విఫలమయ్యారని మరోమారు జిల్లా స్థాయి అధికారులు గ్రామస్తుల సమక్షంలో విచారణ చేపట్టాలని అసలైన లబ్దిదారులు డిమాండ్ చేస్తున్నారు. నిరుపేద కుటుంబాలకు అధికారులు ఇళ్ల కేటాయింపులో అన్యాయం చేస్తే సీపీఐ(ఎం) పార్టీ పక్షాన పోరాటం చేస్తామని పార్టీ నాయకులు హెచ్చరించారు.



ఇళ్ల కేటాయింపులో అవకతవకలు...

బల్వంతాపూర్ అసలైన లబ్దిదారులు

గత 4 ఏండ్ల బల్వంతాపూర్ గ్రామంలో తమకు సొంతం ఇల్లులు, వ్యవసాయ భూముల్లేవని గుర్తించి అధికారులు సర్వే చేసి సుమారు 10 మందికి పైగా డబుల్ ఇండ్లను కేటాయించారు. రోజువారీ కూలీ పనులు చేసుకుంటూ అక్కడే నివాసముంటూ కుటుంబాలతో జీవనం సాగిస్తున్నాం. ఈనెల 13 ఎమ్మార్వో సందర్శించి 18 లోగా ఇళ్ళు ఖాళీ చేయాలని ఆదేశించారు. తమకు స్వంత ఇళ్ళ్లేక గ్రామంలో కిరాయికి ఇళ్ళు దొరకని పరిస్థితిలో ఉన్నామని తాము ఎక్కడికి వెళ్లాలో దిక్కుతోచని పరిస్థితులు నెలకొన్నయన్నారు. గతంలో తమకు కేటాయించిన డబుల్ ఇండ్లను తమకే కేటాయించాలని మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బల్వాంతాపూర్ గ్రామ నీరుపేదలు వినతి పత్రం అందజేశారు.

అనర్హులను తొలగించి అర్హులకు ఇళ్ళు కేటాయించాలి

బల్వాంతాపూర్ డబుల్ బెడ్రూమ్ ఇళ్ల కేటాయింపులో అనర్హుల జాబితా తొలగించి అర్హులైన వారికీ ఇళ్ళు కేటాయించాలి. అనర్హులకు ఇళ్ళు కేటాయించిన అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి. ఈ విషయంలో ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా గ్రామ సభ నిర్వహించి, సర్టిఫికెట్లు ఇచ్చి అధికారులు ఇళ్ళు పంపిణీ చేయాలి. న్యాయమైన పేద ప్రజలకు ఇళ్ళు కేటాయించని పక్షంలో పార్టీ ఆధ్వర్యంలో పోరాటలు చేస్తామని హెచ్చరిస్తున్నాం.



– సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి. భాస్కం

గీతమ్‌లో 'టెక్నాలజీ ఎక్స్ ఫ్లోరేషన్, ప్రొడక్ట్ ఇంజినీరింగ్ లాబొరేటరీ' ప్రారంభం



నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో అత్యాధునిక 'టెక్నాలజీ ఎక్స్ పో రేషన్ అండ్ ప్రొడక్ట్ ఇంజనీరింగ్ లాబొరేటరీ' (టీఈ సీ)ని తెలంగాణ ప్రభుత్వంలోని టీ-వర్క్స్ ముఖ్య కార్యనిర్వహణాధికారి జోగిందర్ తనికెళ్ల మంగళవారం ప్రారంభించారు. గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డి.ఎస్.రావు, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్, డీన్-కోర్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ రామశాస్త్రి వేదాల, ఎంఎస్ ఎంఈ నోడల్ అధికారి అరవింద్ బాబుల సమక్షంలో దీనిని నిర్వహించారు. వాస్తవ ప్రపంచ సమస్యలతో పాటు సరికొత్త సాంకేతికతలతో దేశంలోని యువతను సన్నద్ధం చేయాల్సిన అవసరాన్ని జోగిందర్ నొక్కి చెప్పారు. పరిశ్రమ ఆధారిత పాఠ్యాంశాలతో పాటు గణనీయమైన అనుభవం, ఇంటర్న్ షిప్ లతో పరిశ్రమకు సిద్ధంగా ఉన్న సాంకేతిక విద్యార్థులను తయారు చేయ డం గీతం వంటి విశ్వవిద్యాలయాల ప్రాముఖ్యత అని చెప్పారు.సుమారు రెండు కోట్ల రూపాయల బడ్జెట్ తో ఈ సదుపాయాన్ని ఏర్పాటు చేసినట్టు ప్రొఫెసర్ శాస్త్రి తెలిపారు. రాష్ట్రంలోని ఏదెనా విద్యాసంస్థ/ విశ్వవిద్యాలయంలో ఇటువంటి ల్యాబ్‌ను నెలకొల్పిన దాఖలాలు లేవని, ఇదే మొదటిదన్నారు. టీఈసీ ల్యాబొరేటరీ ద్వారా గీతం తొలి ఏడాది బీటెక్ విద్యార్థులందరూ వివిధ యంత్రాలు, పవర్ టూల్స్, మెకానిజమ్స్, కంట్రోల్ యూనిట్లు, ప్రాథమిక ఎలక్ట్రానిక్స్, మైక్రోకంట్రోలర్లు, సెన్సార్లు, మోటార్లు, సంపులు మొదలైన వాటిని వినియోగించడంలో తర్ఫీదు పొందుతారన్నారు. ఈ ప్రయోగశాలలో రూటింగ్ సీఎన్సీ మెషిన్, డెల్టా ట్రాప్ లేత్ కమ్ మిల్లింగ్ కమ్ డ్రిల్లింగ్ మెషీన్, వుడ్ బర్నింగ్ రత్, ఎంబజ్ వెల్డింగ్ మెషిన్, ఈడీఎం వెర్ట్ కట్ మెషిన్, లేజర్ కట్టింగ్ మెషిన్, త్రీడీ స్కానర్, వివిధ రకాలైన సీసీబీ ప్రోటో ప్రింటర్లు వంటివెన్నో అత్యాధునిక పరికరాలు ఉన్నాయని డాక్టర్ శాస్త్రి పేర్కొన్నారు. ఈ ల్యాబొరేటరీని ప్రారంభించడం వల్ల విద్యార్థుల అభ్యాస అనుభవాన్ని సంపాదించడంతో పాటు భౌతిక ప్రాజెక్టులను వారు స్వయంగా చేపట్టి, అభివృద్ధి చేయడానికి, ఇంజనీరింగ్, టెక్నాలజీలో భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లకు వారిని సిద్ధం చేసే నైపుణ్యాలను అందించాలని భావిస్తున్నారు.

సాయుధ రైతాంగ పోరాట చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్



నవతెలంగాణ-కంగ్టి

చారిత్రాత్మకమైన వీరతెలంగాణ సాయుధ రైతాంగం పోరాట చరిత్రను పాఠ్య పుస్తకాల్లో ఎక్కించాలని.. వెట్టి చాకిరి నుంచి ప్రజలను విముక్తి చేసింది తెలంగాణ సాయుధ పోరాటమే అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్ అన్నారు. మంగళవారం కంగ్టిలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో మానిక్ హాజరై మాట్లాడుతూ.. 1946 నుండి 1951 వరకు చారిత్రా త్మకమైన తెలంగాణ సాయుధ పోరాటంలో అనేకమంది అమరవీరులు నేలకొరిగారన్నారు. ఆ అమరవీరుల వారసత్వాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం సీపీఎం కృషి చేస్తుందని చెప్పారు. ఆ పోరాటానికి కమ్యూనిస్టు యోధులు నాయకత్వం వహించి తుపాకీ ఎక్కు పెట్టి పోరాడా రన్నారు. సాయుధ పోరాటంలో ఎర్రజెండా ముద్దుబిడ్డలు.. కమ్యూనిస్టు కార్యకర్తలు సుమారు 4000 మంది అమరులయ్యా రన్నారు. రూ.10లక్షల ఎకరాల భూ పంపిణీ జరిగిందని మూడువేల గ్రామాల్లో ప్రజారాజ్యాలు ఏర్పడ్డాయన్నారు. విధిలేని పరిస్థితుల్లో నైజాం నవాబు నెహ్రూ యూనియన్ సైన్యాలకు కబురు పంపి లొంగిపోయారన్నారు. విలీనం తర్వాత సాయుధ పోరాటం ద్వారా పంపిణీ చేసిన భూములకు పట్టాలు ఇప్పించిన ఘనత కమ్యూనిస్టులదే అన్నారు. నాటి పోరాటస్ఫూర్తిని నింపేందుకే కమ్యూనిస్టులు కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ ఏరియా కమిటీ ఇంచార్జీ నల్లవల్లి రాజేష్, కంగ్టి మండల సీపీఐ(ఎం) ప్రజా సంఘాల నాయకులు సంగ్రామ్, సతీష్, పవన్, సురేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సామ్‌సంగ్ కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలి

- యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు



నవతెలంగాణ-సంగారెడ్డి

సామ్‌సంగ్ కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు డిమాండ్ చేశారు. కార్మికుల అరెస్టును నిరసిస్తూ సంగారెడ్డిలోని న్యూ బస్టాండ్ వద్ద కార్మికులకు సంఘీభావంగా.. యాజమాన్యం మొండి వైఖరికి నిరసనగా మంగళవారం ఆందోళనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ.. శాంసంగ్ యాజమాన్యం కార్మికులు చేస్తున్న న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని.. అరెస్టు చేసిన సీఐటీయూ నాయకులను, కార్మికులను బేషరుతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. యాజమాన్యం మొండి వైఖరికి నిరసనగా కార్మికులు శాంతి యుతంగా జిల్లా కలెక్టరేట్‌కు వెళ్తుండగా.. సీఐటీయూ నాయకులను, వందలాది మంది కార్మికులను అక్రమంగా అరెస్టు చేయడం సరికాదన్నారు. ఈ చర్యను సీఐటీయూ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. అరెస్టు చేసిన నాయకులను, కార్మికులను తక్షణమే బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తమిళనాడు ప్రభుత్వం చొరవ తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు. సాంసంగ్ కార్మికుల పోరాటానికి సీఐటీయూ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి, నాయకులు శ్రీరామ్, లక్ష్మణ్, యాదగిరి, రమేష్, నారాయణ, యాదయ్య, పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌లో ఆటో డ్రైవర్ ఆత్మహత్యాయత్నం



నవతెలంగాణ-హత్నూర

పోలీసులు దుర్భాషలాడుతూ.. బెదిరించారని ఆరోపిస్తూ ఓ ఆటో డ్రైవర్ పోలీస్ స్టేషన్‌లోనే ఆత్మహత్యాయత్నం చేశాడు. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా హత్నూర పోలీస్ స్టేషన్‌లో మంగళవారం జరిగింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. హత్నూర మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ పటేల్ విట్టల్ గౌడ్‌కు గజ్వేల్-ప్రజ్ఞాపూర్ డిపోకు చెందిన ఆర్టీసీ డ్రైవర్‌తో సైడ్ విషయమై గొడవ జరిగింది. ఈ విషయంపై పోలీస్ స్టేషన్‌కు వెళ్లగా.. అక్కడ పోలీసులు దుర్భాషలాడుతూ బెదిరించారని విట్టల్ గౌడ్ మనస్తాపం చెంది పోలీస్ స్టేషన్‌లోనే ఒంటిపై డీజిల్ పోసుకొని నిప్పంటించుకొని ఆత్మహ త్యాయత్నానికి పాల్పడ్డాడు. తీవ్రగాయాలు కావడంతో ఆయన్ను నర్సాపూర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు తనపై దుర్భాషలాడడంతోనే మనస్థాపానికి గురై సూసైడ్ అటెంప్ట్ చేసినట్టు బాధితుడు తెలిపాడు.

ఎస్సై సుభాష్ వివరణ..

ఆర్టీసీ బస్సు డ్రైవర్ సైడ్ ఇవ్వలేదని మల్కాపూర్ పెట్రోల్ పంపు వద్ద బస్సును ఆపి.. ఆటో డ్రైవర్ విట్టల్ గౌడ్ చెప్పుతో కొట్టాడు. డ్రైవర్ 100కు కాల్ చేయడంతో పోలీసులు అక్కడికి చేరుకొని బస్సులో ఉన్న ప్యాసింజర్‌ను దించి ఆటోను పోలీస్ స్టేషన్‌కు తరలించాం. ఆర్టీసీ డ్రైవర్ ఫిర్యాదు ఇస్తున్న క్రమంలో ఆటో డ్రైవర్ బయటకు వచ్చి పోలీస్ స్టేషన్ పార్కింగ్ ప్లేస్‌లో డీజిల్ పోసుకొని ఆత్మహత్యయత్నం పాల్పడ్డాడు. ఫిర్యాదు చేస్తున్నాడని భయపడి ఇలా చేసి ఉంటాడు. అతడిని పోలీసులు ఎవరూ బెదిరించలేదు.

తెలంగాణ అంటే ఇప్పుడు ఒక మినీ ఇండియా

- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- ఎందరో మహానుభావుల ఉద్యమ ఫలితమే నేటి తెలంగాణ
- ఈ నేల బిడ్డగా పార్లమెంటులో ప్రత్యేక తెలంగాణా గళాన్ని వినిపించాను
- తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగాజాతీయ జెండా ఆవిష్కరించిన మంత్రి

నవతెలంగాణ-సిద్దిపేట

తెలంగాణ ప్రాంతంలో హిందూ, ముస్లిం సహజీవన సంస్కృతి పరస్పర గౌరవం ఎంతగానో విరాజిల్లుతున్నాయని, మహాత్మా గాంధీ అంతటి మహనీయుడు తెలంగాణ ప్రాంత జీవన వైవిధ్యతను గంగా- జమున తెహజీబ్ అని ప్రశంసించారు. బౌగోళికంగా కూడా తెలంగాణ ఉత్తర భారతం-దక్షిణ భారతాలకు మధ్య సంధానంగా ఉందని, తెలంగాణ అంటే ఇప్పుడు ఒక మినీ ఇండియా అని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా పట్టణంలోని డిగ్రీ కళాశాల మైదానంలో జాతీయ జెండాను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాది కాలం నుంచి తెలంగాణకు అత్యంత వైభవమైన చరిత్ర ఉందని, శాతవాహన చక్రవర్తుల పాలనకు తొలి మూలాలు తెలంగాణలోనే ఉన్నాయని, తెలంగాణ అస్తిత్వానికి ఆకృతి ఇచ్చిన కాకతీయ నిర్మాణాత్మక ప్రజారంజక పాలనకు పునాదులు తెలంగాణలోనే ఉన్నాయని అన్నారు. 1948 సెప్టెంబర్ 17న సువిశాల భారతదేశంలో రాచరిక పరిపాలన నుంచి ప్రజాస్వామ్య రాష్ట్రంగా తెలంగాణ మారిందన్నారు. ఎందరో మహానుభావులు వారందరికీ శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని అన్నారు. 1956లో తెలుగు భాషను మాట్లాడే ఆంధ్ర, తెలంగాణను కలిపి పెద్దమనుషుల ఒప్పందంతో 1956లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఏర్పాటుచేశారని అన్నారు. ఇరు ప్రాంతాల పండుగలు, వేషధారణలో కూడా తేడాలు ఉండడం మూలంగా తెలంగాణ ప్రాంత యాస, భాష, సంస్కృతి చిన్న చూపు చూస్తున్నారనే భావనతో, పెద్దమనుషుల ఒప్పందం అమలు కాకపోవడం, ముల్కీ నిబంధనలను ఉల్లంఘించి తెలంగాణ ప్రాంతీయేతరులను అధిక సంఖ్యలో ఉద్యోగాలలో నియమించుకోవడంతో 1969 తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనకు తొలి దశ ఉద్యమం ప్రారంభమైందన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో భాగస్వాములయ్యాయని, మలిదశ తెలంగాణ ఉద్యమం కొత్త పుంతలను తొక్కిందన్నారు. కవులు, సాహితీవేత్తలు, మేధావులు, విద్యార్థులు, కళాకారులు, సాంస్కృతిక ప్రతినిధులు కీలకపాత్ర వహించారని, శ్రీకాంతాచారి, యాదగిరి మొదలుకొని వందలాది మంది విద్యార్థులు, యువకులు బలిదానాలు చేసుకోవడం తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలను కంటతడి పెట్టించిందన్నారు. తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ సహాయ నిరాకరణ, పెన్డౌన్, ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద తెలంగాణ ఉద్యోగ సంఘాల ఆందోళనలు, తెలంగాణ ఉద్యోగుల జేఏసీ 42 రోజులపాటు తెలంగాణ వ్యాప్తంగా లక్షలాది మంది సింగరేణి కార్మికులు, ఆర్టీసీ, విద్యుత్తు, సెక్రటేరియట్, జిల్లా, మండల, గ్రామ స్థాయి ఉద్యోగులందరితో పాటు సబ్బండవర్గాల ప్రజలు సకలజనుల సమ్మెలో పాల్గొని విజయవంతం చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో మిలియన్ మార్చ్ కీలక ఘట్టమని అన్నారు. ప్రజల ఆకాంక్షల మేరకే కాంగ్రెస్ కేంద్ర ప్రభుత్వం చిదంబరంతో ప్రత్యేక తెలంగాణ అధికార ప్రకటన చేయించారని అన్నారు. నేను కూడా కరీంనగర్ లోక్ సభ సభ్యుడిగా, ఈ నేల బిడ్డగా, ఈ తెలంగాణ మట్టిని ప్రేమించిన వ్యక్తిగా, పార్లమెంటులో ప్రత్యేక తెలంగాణా గళాన్ని వినిపించానని అన్నారు. తెలంగాణ ప్రజల అభీష్టం మేరకు సోనియా గాంధీ, కాంగ్రెస్ ప్రభుత్వం పార్లమెంటులోని ఉభయ సభలు, రాష్ట్రపతి ఆమోద ముద్రను సాధించి, రాష్ట్ర ఏర్పాటును చేసిందన్నారు. ప్రజాపాలన, పారదర్శక పాలన సమాజంలోని అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు దక్కాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, జిల్లాలో ఇప్పటివరకు 2 కోట్ల 72 లక్షల మంది మహిళలు ఉచిత రవాణా సౌకర్యాలు ఉపయోగించుకున్నారు. దీని ద్వారా మహిళలకు రూ.100 కోట్ల 39 లక్షల లబ్ధి చేకూరిందన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని రూ.10 లక్షలకు పెంచి, జిల్లాలో 17 వేల 261 మంది పేదలు చికిత్స పొందారని, ప్రభుత్వం రూ.38 కోట్ల 44 లక్షలు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో 3500 గృహాలు, 500 రూపాయలకే వంట గ్యాస్ సరఫరా, గృహ జ్యోతి కార్యక్రమం కింద 200 యూనిట్ల లోపు జిల్లాలో 1 లక్ష 89 వేల 806 కుటుంబాలకు ఈ పథకంతో లబ్ధి చేకూరుతుందని అన్నారు. మూడు విడతల్లో రుణమాఫీకి అర్హులైన 1 లక్ష 2 వేల 75 మంది రైతులకు రూ.839 కోట్లను వారి ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. మహిళాశక్తి పథకాన్ని జిల్లాలో 2024-25 సంవత్సరానికి గాను 18 వేల 788 మంది స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ.165 కోట్లతో జీవనోపాదులు కల్పించడానికి ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. ఫ్రెండ్లీ పోలీస్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి, సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ, ఇతర శాఖ అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



సాయుధ పోరాటంలో 4 వేల మంది కమ్యూనిస్టు వీరుల రక్తతర్పణ..

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ళ ఆశయ్య

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4వేల మంది కమ్యూనిస్టు వీరుల రక్త తర్పనతో తెలంగాణ విలీనం అయిందని, ఆ పోరాట పలితంగానే పేదల చేతుల్లోకి భూములు వచ్చాయని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ళ ఆశయ్య అన్నారు. సిద్దిపేట స్థానిక ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ వారోత్సవ సభ పార్టీ అర్బన్ మండల కార్యదర్శి చొప్పరి రవి కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆశయ్య మాట్లాడుతూ నేడు తెలంగాణ సమాజం అనుభవిస్తున్న స్వేచ్ఛ వాయువుల వెనుక వేలాది మంది కమ్యూనిస్టుల త్యాగం దాగి ఉందని, భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరీ నుంచి విముక్తి కోసం సాగిన మహోన్నత తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం జరిగిందని ఈ పోరాటంలో దొడ్డి కొమరయ్య, భీమిరెడ్డి నరసింహారెడ్డి, షేక్ బందగి, షోయబుల్లాఖాన్, రావి నారాయణరెడ్డి, చాకలి ఐలమ్మ వంటి ఎందరో వీరులు పోరాటంలో పాల్గొని తమ జీవితాలను తెలంగాణ కోసం ధారపోశారని తెలిపారు. వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా మొదలైన ఈ ప్రతిఘటన ఉద్యమం క్రమంగా భూ పోరాటంగా మారిందని దున్నేవాడికే భూమి దక్కాలని నినదించిందని అన్నారు. నిజాం రాచరిక నిరంకుశ పాలన మీద తిరుగుబాటుగా మారి పెత్తందారులకు వ్యతిరేకంగా ఊర్లకు ఊర్లే ఏకమై ప్రజలు సంఘటితంగా పోరాడారని అన్నారు. వ్యవసాయ కార్మికుల వేతనాలు పెంచి మహిళను నిర్ణయాలలో భాగస్వాములను చేసి రుణపత్రాలను సైతం రద్దు చేసినపోరాటం ప్రపంచ చారిత్రక పోరాటామని అన్నారు. జమీందారీ దోపిడీకి అణచివేతకు వ్యతిరేకంగా సాగిన ఈ రైతాంగ పోరాటంలో కుల పట్టింపులు కొట్టుకపోయి వివక్ష అంటరానితనం అంతమైందని అన్నారు. ప్రపంచ చరిత్రలో 5 ఏళ్ల పాటు సాగిన సుదీర్ఘ మహోన్నత పోరాటం గురించి బీజేపీ వంటి మతోన్మాద పార్టీలు రెండు వర్గాల మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరించడం తగదని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఏమాత్రం సంబంధం లేని బీజేపీ తెలంగాణ గురించి మాట్లాడే అర్హత లేదని అన్నారు రాజకీయ అవసరాల కోసం చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీకి ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెప్పాలని కోరారు. రైతాంగ పోరాట దాటికి తట్టుకోలేక నిజాం రాజు చేతులెత్తి చేసిన సమయంలో పటేల్ సైన్యాలు రంగంలోకి దిగి సాయుధ పోరాటాన్ని అణిచివేశారని లేకపోతే నిజాం రాచరికం కుప్పకూలేదని ఈ మహోన్నత పోరాటంలో 4వేల మంది అమరత్వం పొందగ వేలాది మంది కమ్యూనిస్టులు తమ జీవితాలను త్యాగం చేసారని ఇది ముమ్మాటికి తెలంగాణ విలీన దినమే గాని విమోచన, విద్రోహ దినం కానే కాదని అన్నారు నాటీ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో భూస్వామ్య వ్యతిరేక పోరాటాలను బలపరిచి దున్నేవాడిదే భూమి అని నినదిస్తూ భూ పోరాటాలకు ప్రజలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి, రాళ్ల బండి శశిధర్, గుడ్డు బర్ల భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల్ నర్సయ్య, బండ కింది అరుణ్ కుమార్, జాలిగపు శిరీష, దాసరి సిద్దిపేట రూరల్ మండల కార్యదర్శి మామిడాల కనకయ్య, మండల బాధ్యులు చల్లారపు తిరుపతిరెడ్డి, తునికి మహేష్, ఎల్లయ్య, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



ఇందిరా మహిళా శక్తి ద్వారా స్వయం ఉపాధి



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

మహిళలకు ఇందిరా మహిళా శక్తి ద్వారా స్వయం ఉపాధి కోసం కుట్టు మిషన్లు, పెరటి కోళ్లను ఖేడ్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవారెడ్డి చేతుల మీదుగా మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇందిరా మహిళా శక్తి ద్వారా డ్వాక్రా గ్రూప్ మహిళలకు, చాలామందికి ఉపాధి కల్పిస్తున్నామన్నారు. అనంతరం ఎమ్మెల్యే పెరటి కోళ్లను లబ్దిదారులకు అందజేశారు. కుట్టు మిషన్ కుట్టే వాళ్లకు చెక్కులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సంగన్న వకిల్, రమేష్ చౌహాన్, పండరిరెడ్డి, దత్తు గౌడ్, ఐకెపి ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

మహాలక్ష్మి పథకం ప్రారంభం..

నారాయణఖేడ్ మండల పరిధిలోని తుర్కపల్లి, గంగాపూర్ గ్రామాల్లో మహాలక్ష్మి పథకాన్ని ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తమ ప్రజా ప్రభుత్వం ప్రతి పేదవానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తున్నదన్నారు.. మహాలక్ష్మి పథకం కింద రూ.500 కే గ్యాస్ సిలిండర్, ఆడబిడ్డలకు ఉచితంగా బస్సు సౌకర్యం కల్పించిందని, గృహ జ్యోతి పథకం కింద ప్రతి ఒక్క పేదవానికి 200 యూనిట్ల విద్యుత్ ఇస్తున్నదన్నారు. తమ ప్రభుత్వం ప్రతి రైతుకి రెండు లక్షల రుణమాఫీ చేసిందన్నారు. ఏదో కొంత చిన్నచిన్న సమస్యల వల్ల కొంతమంది రైతులకు రుణమాఫీ జరగలేదని.. అందరికీ జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ మండల ఎంపీడీవో, దుర్గ ప్రసాద్, తోహెర్ మండల నాయకులు,రమేష్ చౌహాన్, పండరి రెడ్డి, యాదవ్ రెడ్డి,దత్తు గౌడ్, నెహ్రూ నాయక్, జ్ఞానేశ్వర్ రెడ్డి,శంకర్ ముదిరాజ్,కిషన్ నాయక్, పాల్గొన్నారు.

గ్యాస్ వాడకంపై అవగాహనా కార్యక్రమ



నవతెలంగాణ-న్యాల్‌కల్

న్యాల్‌కల్ శ్రీ గురు ఇండియన్ గ్యాస్ ప్రొఫెటర్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో సేల్స్ ఆఫీసర్ కవిత.. గ్యాస్ వాడకంపై ప్రజలకు అవగా హన కల్పించారు. న్యాల్‌కల్ గ్రామంలో ఇండ్లల్లోని గ్యాస్‌లను నేరుగా పరిశీలిం చారు. గ్యాస్ లీకేజ్ రాకుండా అప్రమత్తంగా ఉండాలని అవగాహన చేశారు. గ్యాస్ ఆఫీసును ఆకస్మికంగా సందర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెటర్ భాస్కర్ రెడ్డి , సిబ్బంది కుమార్, స్థానికులు బసవరాజ్, యూనుస్ ఖాన్ ఉన్నారు.

జాతరలో భక్తులకు ఇబ్బందులు తలెత్తొద్దు



నవతెలంగాణ-జహీరాబాద్

మండలంలోని శేఖాపూర్ జాతరకు వచ్చే భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు జరగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని మాజీ మంత్రి, జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్ అన్నారు. ముందుగా శేఖాపూర్ గ్రామంలో గత మూడు రోజులుగా కొనసాగుతున్న రోడ్డు మరమ్మత్తు పనులను పరిశీలించారు. అనంతరం జేజే కన్స్ట్రక్షన్ అధి.నేత మీర్ జావిద్ అలీకి పని సూచనలు చేశారు. పనులను హాజరత్ షేక్ శహబొద్దిన్ ఉర్సు వరకు పూర్తి చేయాలన్నారు. వివిధ గ్రామాలకు ప్రయాణించే వాహనదారుల కష్టలను తీర్చడంతో పాటు చోటేపిరా నుంచి అంబెడ్కర్ విగ్రహం వరకు సీసీ డ్రైన్ తో పాటు సీసీ రోడ్డు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. దాంతో రోడ్డు సమస్యన తీర్చిన ఆయనకు శేకపూర్ గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం దర్గాలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ సాయి చరణ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కండేం నర్సింలు, మాజీ దర్గా కమిటీ అధ్యక్షుడు జహిరుద్దీన్, మాజీ సర్పంచ్ జహురుద్దీన్, కోటవలె శాహబుద్దీన్, ఎం ఏ రావుఫ్, మాజీ వైస్ చైర్మన్ ఖాజా మియా, జేజే కన్స్ ట్రాక్షన్ అధినేత మీర్ జావిద్ అలీ, మొహమ్మద్ నాయిమ్ ప్యారమౌంట్ పాల్గొన్నారు.

రామచంద్రారెడ్డినగర్ వినాయకుని లడ్డూలకు రూ.4.21 లక్షలు



నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురం డివిజన్లోని రామచంద్రారెడ్డినగర్ కాలనీలో వినాయ కుని రెండు లడ్డూలు రూ.4.21 లక్షలు పలికాయి. కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వినాయ కుని నవరాత్రి ఉత్సవాలు అందరూ కలిసికట్టుగా జరుతు న్నారు. ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు కాలనీవాసుల సమక్షంలో రెండు లడ్డులు ఒకటి ప్రత్యేకంగా మహిళలకు మరొకటి జనరల్ లడ్డుగా వేలం వేస్తారు. జిల్లా మాజీ గ్రంథాలయ డైరెక్టర్ కుమార్ గౌడ్ సతీమణి తాళ్ళ పద్మ కుమార్ గౌడ్ రూ.2 లక్షలకు మహిళా లడ్డూను చేజిక్కించుకున్నారు. జనరల్ లడ్డును కాలనీవాసులు పెద్దమైల్ వెంకట్‌రెడ్డి విజయ దంపతులు రూ.2.21 లక్షలకు దక్కించుకున్నారు. లడ్డులను దక్కించుకున్న వారికి స్థానిక కార్పొరేటర్ పుష్పనగేష్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులతో కలిసి అందించారు. వివిధ విభాగాల్లో గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానం చేశారు. అనంతరం వినాయకుని నిమజ్జన కార్యక్రమం అంగరంగ వైభవంగా నృత్యాలు, డప్పు వాయిద్యాలతో శోభాయాత్రను ఘనంగా సాగించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి, నగేష్, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీ మహిళలు, సభ్యులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంపై సమీక్ష

నవతెలంగాణ-జోగిపేట



పంచాయతీ కార్యదర్శులతో స్వచ్ఛత హీ సేవా 2024 (సెప్టెంబర్ 17 నుంచి 02 అక్టోబర్ వరకు జరిగే కార్యక్రమాలపై)పై స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాజేష్ కుమార్ కార్యదర్శులకు పలు సూచనలు చేశారు. ఎస్హెచ్ఎస్ 2024లో భాగంగా రోజువారీగా గ్రామ స్థాయిలో చేసే కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. గ్రామాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులపై అవగాహన, ఐహెచ్హెచ్ఎల్ కొత్తగా మంజూరు, ప్లాస్టిక్ వాడకం తగ్గించడం పై అవగాహన చేశారు. కార్యక్రమంలో ఎంపీవో అశోక్, గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అమర వీరులకు ఘన నివాళ్లు..

నవతెలంగాణ-సంగారెడ్డి



ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి ఆధ్వర్యంలో ఐబి వద్ద ఉన్న అమర వీరుల స్తూపం వద్ద పూలమాల వేసి ఘన నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఫోరమ్ అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర మాట్లాడుతూ.. వేలాదిమంది పోరాట వీరుల త్యాగాల ఫలితంగా నాటి నిజాం పాలకులు హైదరాబాద్ నిజాం సంస్థానాన్ని భారత యూనియన్‌లో విలీనం చేశారన్నారు. నేటి ప్రభుత్వాలు చేస్తున్న నియంత పాలనకు వ్యతిరేకంగా ఆనాటి పోరాట వీరుల స్ఫూర్తితో సమస్యల మీద ప్రజాస్వామ్య పోరాటలు చేయాల్సిన అసవరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి ఉపా అధ్యక్షులు సజ్జద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి అమిది పురం మహేష్ కుమార్, సహా కార్యదర్శి పాండురంగం, కార్యవర్గ సభ్యులు సాయి వరాల తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సాగిన పుల్కల్ గణపతి శోభాయాత్ర

నవతెలంగాణ-పుల్కల్



పుల్కల్ మండల కేంద్రంలోని మల్లికార్జున యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడిని 11 రోజుల పాటు పూజలు చేసి.. మంగళవారం అంగరంగ వైభవంగా నిమజ్జనం చేశారు. కుల మతాలకు అతీతంగా పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహ, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గారెడ్డి, కాంగ్రెస్‌పార్టీ చౌటాపూర్ మండలాధ్యక్షులు దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తల్లిని అవమానించేలా కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాలు



నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ తల్లిని అవమానించేలా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయాలు చేస్తున్నదని సంగారెడ్డి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం తెలంగాణ అస్తిత్వాన్ని తాకట్టు పెట్టే సిగ్గుమాలిన చర్య అని మండిపడ్డారు. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టుకుంటే అభ్యంతరం లేదని.. కానీ తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాల్సిన స్థలంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయటాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. కాంగ్రెస్ చర్య ప్రతి తెలంగాణ వ్యక్తి మనసును గాయపర్చేలా ఉందన్నారు. రేవంత్ రెడ్డి తాను చేసిన తప్పును సరిదిద్దుకోవాలని.. లేదంటే కచ్చితంగా తెలంగాణ ప్రజలు సరైన సమయంలో బుద్ధి చెప్పటం ఖాయమన్నారు.

ఖైరతాబాద్ గణేషుడి శోభాయాత్రలో బొల్లారం నాయకులు

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జన శోభా యాత్రలో బొల్లారం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ అనిల్ కుమార్ రెడ్డి, యువజన నాయకుడు ప్రవీణ్ రెడ్డిలు మహాగణపతిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తజన సమూహంలో శోభాయాత్రగా నిమజ్జనానికి తరలి వెళ్లారు. నిమజ్జన కార్యక్రమంలో ప్రతి యేడు పాల్గొనడం పై అనిల్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డిలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు రాజ్ కుమార్ , చందు, మహేందర్ గారు, ప్రవీణ్ గారు, మున్సిపల్ వాసులు దిగంబర్, సురేష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం



నవతెలంగాణ-సంగారెడ్డి

సచివాలయం ఎదుట తెలంగాణ తల్లి విగ్రహానికి బదులుగా రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ.. సంగారెడ్డిలోని కలెక్టరేట్ ఎదుట గల తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ శ్రేణులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీడీసీ మాజీ చైర్మెన్ విజేందర్ రెడ్డి, పట్టణాధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి నర్సింలు, విఠల్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, మందుల వరలక్ష్మి, కసిని శ్రీకాంత్, నవీన్ కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతా కార్యక్రమాలపై అవగాహన

నవతెలంగాణ-న్యాల్‌కల్



ఈనెల 17 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు చేపట్టే స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలపై ఎంపీడీవో రాజశేఖర్, ఏపిఓ రంగారావు మంగళవారం అవగాహనా సమావేశం నిర్వహించారు. పంచాయతీ సెక్రటరీలు, వైద్య, ఈజీఎస్, ఆయా శాఖల అధికారులకు ఈ కార్యక్రమం గురించి వివరించారు. ప్రతీ ఒక్కరినీ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీలు ధనరాజ్, చంద్రశేఖర్, కృష్ణ ప్రతాప్ రెడ్డి, తిరుపతి, శివానంద్, ఫీల్డ్ అసిస్టెంట్‌లు జగనాథ్‌రెడ్డి, అంగన్వాడి ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

పీఎం పుట్టినరోజు సందర్భంగా పండ్లు పంపిణీ



నవతెలంగాణ-జోగిపేట

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా బీజేపీ ఆధ్వ ర్యంలో జోగిపేట ప్రభుత్వ ఆసు పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. ప్రభాకర్ గౌడ్, నాయకులు పులుగు గోపాల్, ఉల్వాల వెంకటేశం, రవీంద్ర గౌడ్, గాజుల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రజాపాలనా దినోత్సవం

అన్ని ప్రభుత్వ కార్యాలయాలపై జాతీయ పతాకావిష్కరణ..

















నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం ఉదయం ఎస్పీ చెన్నూరి రూపేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. సిబ్బందితో కలిసి జాతీయ గీతాలపన చేసి, గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలీసు అధికారులకు, సిబ్బందికి జిల్లా ప్రజలందరికి తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. 1947 ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ప్పటికీ, హైదరాబాద్ సంస్థానం నిజాం నిరంకుశ పాలన లోనే ఉండేదన్నారు. ఆనాటి కేంద్ర హెూమ్ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో నిర్వహించిన ఆపరేషన్ పోలో విజయవంతమై, 1948 సెప్టెంబర్ 17 సాయంత్రం 5 గంటలకు మీర్ ఉస్మాన్ అలీఖాన్ రేడియో ద్వారా ఉపన్యాసం ఇస్తూ హైదరాబాద్ సంస్థానాన్ని భారత యూనియన్‌లో అంతర్భాగం అని ప్రకటించారన్నారు. అప్పటి వరకు నిజాం నిరంకుశ పాలనలో ఉన్న హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం కావడం జరిగిందన్నారు. కాబట్టి ఆ రోజును 'తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం'గా జరుపుతున్నామన్నారు. ఉద్యోగంలో చేరిన మొదటి రోజు ఏ విధంగానైతే సమాజ సేవ చేయాలని ఉత్సాహంగా విధుల్లో చేరామో, అదే ఉత్సాహం చివరి వరకు కొనసాగించాలన్నారు. తమకు కేటాయించిన విధిని సక్రమంగా నిర్వర్తిం చినప్పుడే దేశానికి సేవ చేసినవారం అవుతామని, ప్రతి ఒక్కరు తమ విధిని శ్రద్ధగా, అంకిత భావంతో నిర్వర్తించి, దేశ సేవలో ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ.సంజీవరావ్, సంగారెడ్డి డీఎస్పీ సత్తయ్య గౌడ్, అడ్మినిస్ట్రేషన్ అధికారి ఇ.కళ్యాణి, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ విజయకృష్ణ, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ బి.రమేష్, ఐటి ఇన్‌స్పెక్టర్ రమేష్ ఆర్ఐలు రామరావ్, డానియోల్, ఎస్‌బీ, డీసీఆర్‌బీ ఎస్ఐలు, సూపరింటెండెంట్‌లు అశోక్, వెంకటేశం పాల్గొన్నారు.

నారాయణఖేడ్‌రూరల్ : నారాయణఖేడ్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ఆర్డిఓ అశోక చక్రవర్తి జాతీయజెండాను ఆవిష్కరించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి హాజర య్యారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ తాసిల్దార్ భాస్కర్, డిప్యూటీ తాసిల్దార్ రాజు పటేల్, ఆర్డీవో కార్యాలయ డిటి సతీష్, ఆర్ఐ మాధవరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ఈశ్వర్, రామలక్ష్మి సొసైటీ చైర్మన్ అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్ పట్టణంలోని ఇందిరా గాంధీ చౌక్ వద్ద ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొదటి భారత ప్రధాని నెహ్రూ, హెూం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆధ్వర్యంలో నైజం పరిపాలనకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం చేసి.. ప్రజలు విజయం సాధించారు కాబట్టే ప్రజా పరిపాలన దినోత్సవంగా జరుపుతున్నామ న్నారు.. తెలంగాణ ఏర్పడినాక 17 వేల కోట్లు మిగులు బడ్జెట్ ఉన్నదని.. కానీ తెలంగాణ వచ్చిన తర్వాత 10 ఏండ్ల పాలనలో తెలంగాణ పేరు చెప్పి ప్రజలను మోసం చేశారన్నారు. సోనియాగాంధీ చొరవతోనే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ ఆనంద్ స్వరూప్ సెట్కార్, వైస్ చైర్మెన్ దారం శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు థాయిర్, రమేష్ చౌహన్, మలిశెట్టి యాదవ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పటాన్‌చెరు : పటాన్‌చెరు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నేడు వాటి అమలుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తూ వారి జీవితాల్లో ఆర్థిక అభ్యున్నతి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి దేవుజ, తహసీల్దార్ రంగారావు, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ విజయ్ కుమార్, నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, నరసింహారెడ్డి, నాయకులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

చిట్కుల్ గ్రామపంచాయతీ ఆవరణలో గాంధీ విగ్రహం వద్ద జరిగిన ఉత్సవాల్లో నాయకులు, అధికారులతో కలిసి మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ కాంగ్రెస్ పార్టీ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ.. తెలంగాణలో ప్రజాపాలన నడుస్తుందన్నారు. అన్ని వర్గాల సంక్షేమం, సమ న్యాయం ప్రధాన ఎజెండా గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి బాల శౌరీ, పంచాయతీ కార్యదర్శి కవిత, వి నారాయణ,వెంకటేష్, మురళీ, పొట్టి నారాయణ రెడ్డి, సిహెచ్ వెంకటేష్,శ్రీను,గోపాల్, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

జహీరాబాద్ : ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ స్టేషన్లో డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వెంకటరామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్ హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గత 10 ఏండ్లగా సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించలేదన్నారు. ప్రజలందరికీ ప్రజా పాలన ద్వారా సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో మంకల్ సుభాష్, మురళి కృష్ణ గౌడ్ , తిరుపతి రెడ్డి, ఖాజా మియా, నయిమొద్దీన్ గౌసోద్దీన్, అఖీల్ కాంగ్రెస్ పార్టీ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గుమ్మడిదల : మండలంలోని 13 పంచాయతీ కార్యాలయాల వద్ద, అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల వద్ద జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాల్లో భాగంగా ఎంపీడీవో ఉమాదేవి సమక్షంలో దోమడుగు పంచాయతీ పరిధిలో చెట్లు నాటారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఈ.రాములు, బాలకృష్ణ గౌడ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

న్యాల్‌కల్ : మండల తహసీల్దార్, ఎంపీడీవో, ఎంఈఓ కార్యాలయాలతోపాటు.. అన్ని గ్రామ పంచాయతీల్లో, రైతు వేదికల వద్ద పంచాయతీ సెక్రెటరీలు, నాయకులు, అంగన్వాడీ, ఆశా వర్కర్లు ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా పలు చోట్ల ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్ భూపాల్, ఉపతహసీల్దార్ రాజిరెడ్డి, ఆర్ఐ శ్యామ్‌రావు, ఎంపీడీవో రాజశేఖర్, సురేష్, రంగారావు, సనిత్ రెడ్డి, సాయిలు, ఆయా అధికారులు సెక్రటరీలు ధన రాజ్, అరుణ జ్యోతి, కృష్ణ ప్రతాప్ రెడ్డి తదితరులు ఉన్నారు.

మనూర్ : మనూర్, నాగలిగిద్దా మండలం కేంద్రాలతో పాటు అన్ని గ్రామాల్లో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వం పాఠశాలల్ల, కార్యాలయాలు, గ్రామ పంచాయతీల వద్ద సంబంధిత అధికారులు, బాధ్యుల ఆధ్వర్యంలో జెండాలను ఎగురవేశారు.

వట్‌పల్లి : మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రభుత్వ కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. అయితే కొన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది నామమాత్రంగానే కార్యక్రమాల్లో పాల్గొన్నారని పలువురు ఆరోపిస్తున్నారు. మరికొన్ని గ్రామాల్లో ప్రజాప్రతి నిధులకు సమాచారం ఇవ్వకుండానే మొక్కుబడిగా జెండా ఆవిష్కరణ జరిగింది. కాగా మరికొన్ని గ్రామాల్లో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, ఆశావర్కర్లు, ఐకెపి, గ్రామ సమైక్య సంఘాల అధ్యక్షులు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మెన్లు పాల్గొనకపోవడం చర్చనీయాంశంగా మారింది.

చౌటకూర్ : మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆర్ఐ నాగరాజు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చరిత్రను మరవొద్దని.. చరిత్రను తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తగ్రామ కార్యదర్శి సందీప్ గౌడ్, రెవెన్యూ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జోగిపేట : తహశీల్దార్, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, ఎంపీడీవో, జోగిపేట వ్యవసాయశాఖతోపాటు ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి తహసిల్దార్ మధుకర్ రెడ్డి, ఎంపీడీవో రాజేష్ కుమార్, వ్యవసాయ శాఖ ఏడిఏ రమాదేవి, ఎంపీవో శ్రీహరి, ఎంపీఓ అశోక్, హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ సౌజన్య, డాక్టర్ శివ శంకర్ రెడ్డి, నాగరాజ్ పాటిల్, డాక్టర్ మజుల , హరీష్ కుమార్ ,కిరణ్ కుమార్, నాగలక్ష్మి హెడ్ నర్స్ సునంద తదితరులు పాల్గొన్నారు.

కోహిర్ : తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శంకర్, తమండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో భారతి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా మండలంలోని బిలాల్పూర్ గ్రామంలో, రైతువేదిక వద్ద జెండా ఆవిష్కరణ చేశారు. అదేవిధంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి మౌనిక, గ్రామ సెక్రెటరీ శ్వేత, మాజీ సర్పంచ్ ఎం.నర్సింలు, మాజీ సర్పంచ్ అశోక్, మాజీ ఉప సర్పంచ్ శైలజ నర్సింలు, నసీర్ పటేల్, మనోహర్, ప్రకాష్, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

సదాశివపేట : తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సరస్వతి చేతుల మీదుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపతహసీల్దార్ వీరేశం, మున్సిపల్ వైస్‌చైర్మెన్ చింతా గోపాల్, అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మునిపల్లి : మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఆశాజ్యోతి, ఎంపీడీఓ కార్యాలయంలో మండల స్పెషలాఫీసర్ రామాచారి, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ దశరథ్ తోపాటు ఆయా ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ డాక్టర్ హరినందన్ రావు, డిప్యూటీ తహసీల్దార్ కృపానందం, ఎంపీఓ అండాలమ్మ తదితరులు ఉన్నారు.


విశ్వకర్మ జయంతి వేడుకలు



నవతెలంగాణ-గుమ్మడిదల

విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని గుమ్మ డిదల, కానుకుంట గ్రామాల్లో విశ్వకర్మ సంఘాల ఆధ్వర్యంలో జగద్గురు విశ్వకర్మ భగవాన్ చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేస్తూ యజ్ఞం, అన్న సంతర్పణ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో మాజీ ప్రజా ప్రతినిధులు, భక్తులు, విశ్వకర్మ జయంతి ప్రత్యేక పూజలకు హాజరై తీర్థప్రసాదాలు తీసుకున్నారు.

చౌటకూర్ : మండల కేంద్రంలో విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వ బ్రాహ్మణులు మాట్లాడుతూ.. ఆది కార్మికులు విశ్వకర్మ, పంచకర్మల సృష్టి కర్త విశ్వకర్మలు అని అన్నారు.కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం గ్రామ అధ్యక్షులు దర్మనచారి, వీరన్న, వీరేశంచారి, శేఖర్‌చారి, హరికృష్ణ చారి తదితరులు పాల్గొన్నారు.



జర్నలిస్ట్ హౌసింగ్ అండ్ హౌస్‌సైట్స్ కమిటీ మెంబర్‌గా అన్వర్ హుస్సేన్

నవతెలంగాణ-హత్నూర



హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ యూనియన్ కార్యాలయంలో ఆదివారం మంగళవారం జరిగిన తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల కార్యవర్గ సమావేశంలో సంగారెడ్డి జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ అన్వర్ హుస్సేన్‌ను జర్నలిస్టుల హౌసింగ్ మరియు హౌస్ సైట్స్ రాష్ట్ర స్థాయి కమిటీలో సభ్యుడిగా నామినేట్ చేస్తూ కార్యవర్గం ఆమోదం తెలిపింది రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నికైన అన్వర్ హుస్సేన్‌ను, రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఎంఏకె ఫైసల్, జిల్లా అధ్యక్షులు (టియు డబ్ల్యూజే) యాదగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి (టియుడబ్ల్యూ జే) విష్ణు లు అభినందించారు. అనంతరం సీనియర్ జర్నలిస్ట్ అన్వర్ హుస్సేన్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఉన్నత స్థానం కల్పించిన రాష్ట్ర కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.


రైతాంగ పోరాట యోధులకు జోహార్లు

నవతెలంగాణ-మునిపల్లి



తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులకు సీపీఐ(ఎం) నాయకులు మంగళవారం ఘన నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాటం చేసి.. హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో చేరి 77వ సంవత్స రంలోకి అడుగుడుతున్న సందర్భంగా ఆనాడు పోరాటంలో మరణించిన 4500 మంది ఉద్యమకారులకు, సమరయో ధులకు విప్లవ జోహార్లు అరుణరుణాంజలి తెలియజేస్తున్నా మన్నారు. ప్రజా సంఘాల నాయకులు, పరమే శ్వర్ రావు, దాసు, నిసార్, ప్రకాష్, సుధాకర్, ప్రేమ్ సాగర్, పాల్గొన్నారు.

ప్రజల ఆకాంక్షలను పట్టించుకోని రేవంత్ సర్కార్



నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ విమోచన వేడుకలు అధికారకంగా నిర్వహించకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రజల మనోభీష్టానికి వ్యతిరేకంగా పాలన సాగిస్తోందని బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి మండిపడ్డారు. పార్టీ జిల్లా కార్యాలయంలో మంగళవారం జాతీయ పతాకం ఎగురవేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు మాట్లాడుతూ.. ఇది నిజాం నిరంకుశ పాలనపై పోరాడిన సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాల్సిన రోజు అని అన్నారు. అనంతరం విశ్వకర్మ జయంతి, దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లా ఆసుపత్రిలో రోగులకు పండ్లు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంజిరెడ్డి, ఎడ్ల రమేష్, రాజేశ్వర్ దేశ్పాండే, విష్ణువర్ధన్ రెడ్డి, నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు వెంకట నరసింహారెడ్డి, పోచారం రాములు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ ఒంటెద్దు పోకడలు ఇక సాగవు

నవతెలంగాణ-జహీరాబాద్



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒంటెద్దు పోకడలకు పోతున్నదని.. ఇకనుంచి ఆ చర్యలు సాగవని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్యరావు అన్నారు. మంగళవారం స్థానిక కాపు కార్యాలయంలో తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సచివాలయం ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాలతో.. తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశామన్నారు. తెలంగాణ తల్లిని అవమానించేలా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని బీఆర్ఎస్‌తో పాటు తెలంగాణ వాదులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారన్నారు. తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయ శంకర్ విగ్రహంతో పాటు తెలంగాణలో ఎంతోమంది మేధావులు ఉన్నారని.. వారి విగ్రహాలు పెట్టకుండా రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ గుండప్ప,ఆత్మ చైర్మన్ పెంటా రెడ్డి, మచెందర్, సొసైటీ మాజీ చైర్మెన్ సంజీవ్ రెడ్డి, ఎస్ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్, మాజీ పట్టణ అధ్యక్షులు మోహి ఉద్దీన్, సిద్దన పటేల్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు హిరు రాథోడ్, చిన్నరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సాయుధ పోరాటాల వారసులు కమ్యూనిస్టులే..

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసులు కమ్యూనిస్టులే అని ఎంసీపీఐయూ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఇంచార్జ్ తుకారం నాయక్ అన్నారు. తెలంగాణ రైతంగ సాయుధ పోరాట వార్షికోత్సవ ముగింపు సమావేశాన్ని నారాయణఖేడ్‌లో ఎంసీపీఐయూ నాయకులు కుమార్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ముందుగా చిట్యాల ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక ఐబి గెస్ట్ హౌస్‌లో జరిగిన సభలో తుకారం నాయక్ మాట్లాడుతూ.. 1946 నుండి 1951 వరకు జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో సుమారు 4000 లకు పైగా అమరులయ్యారన్నారు. వారి పోరాట ఫలితమే నిజం రాజులు హైదరాబాద్ స్టేట్‌ను భారత దేశంలో విలీనం చేశారన్నారు. ఈ రైతంగ పోరాట ఫలితంగానే 10 లక్షల ఎకరాల భూమి పేదలకు పంచబడిందని.. మూడు వేల గ్రామాలలో కమ్యూనిస్టు పాలన ఏర్పడిందన్నారు. కానీ ఈ మధ్యకాలంలో కొంతమంది మనువాదుల ముసుగులో తెలంగాణ రైతంగా చరిత్రను వక్రీకరికరిస్తున్నారన్నారు. హిందూ ముస్లిం పోరాటంగా చిత్రీకరిస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కొండయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక ఆరోగ్య కేంద్రాలు మెరుగైన సేవలు అందించాలి

- కౌడిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




నవతెలంగాణ- కౌడిపల్లి

సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులతో ఆరోగ్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. మందులు నిల్వ ఉంచే గదిని, పరిసరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ కౌడిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్య సదుపాయాలపై పలు ఫిర్యాదులు వచ్చాయన్నారు. అందుకోసమే ఆకస్మికంగా తనిఖీ చేశామన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మెరుగైన వైద్య సేవలు ప్రజలకు అందించాలన్నారు. వారం రోజుల్లో ఇక్కడ ఉన్న అన్ని సమస్యలు గుర్తించి, పరిష్కరిస్తామన్నారు. ఇద్దరు సిబ్బందిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో డాక్టర్లలు ప్రవీణ్, ఫర్నాజ్ బేగం సిహెచ్ఓ ఎలిజబెత్ రాణి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, పాల్గొన్నారు.

ఘనంగా గణనాథుని నిమజ్జనం



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలో గణనాథుని ఘనంగా నిమజ్జనం చేశారు. సోమవారం రాత్రి మహారాష్ట్రలోని నాందేడ్ పట్టణానికి చెందిన బ్యాండు ట్రూపు వారు డోలుతో యువతి యువకులతో భారీగా డాన్సులతో గణనాథుని ఘనంగా ఊరేగింపుగా తీసి మల్కా చెరువులో మంగళవారం నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా గణనాథుని ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ 1.5లక్షలతో వినాయక విగ్రహాన్ని తీసుకొచ్చి, దాదాపు రూ.2 లక్షలతో నాందేడ్ బ్యాండ్ వారితో అట్టహాసంగా బ్యాండ్ చప్పులతో డ్యాన్సులతో మండల కేంద్రం మారు మోగింది అన్నారు. కనివిని ఎరుగని రీతిలో భారీ ఉత్సాహంగా పండగను జరుపుకోవడం జరిగిందన్నారు. చుట్టుముట్టు గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి మంత్రముగ్ధులయ్యారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి వెంకటేష్ గౌడ్ మావురం రాజు, వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్, పన్యల వెంకట్ రెడ్డి, సిద్ధరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రాచరిక వ్యవస్థ నుంచి ప్రజా పాలన వ్యవస్థ ఆవిర్భావానికి నాంది

- తెలంగాణలో రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ
- రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మెన్ ఎం కోదండ రెడ్డి



నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

తెలంగాణ ప్రజా పాలనా దినోత్సవము నిర్వహించుకుంటున్న శుభ సందర్భంగా రాచరిక వ్యవస్థ నుంచి ప్రజా పాలనా వ్యవస్థ ఆవిర్భావానికి నాంది పలికిన అమరులైన తెలంగాణ సాయుధ, రైతాంగ పోరాట యోధులకు స్వాతంత్ర్య సమరయోధులు అని రైతు సంక్షేమ కమిషన్ చైర్మెన్ కోదండ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో మొదటిసారి అసువులు బాసిన దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో తెలంగాణ ఉద్యమం తీవ్రతరమైనది. ఆనాటి పోరాటంలో తెలంగాణ మహిళలైన చిట్యాల ఐలమ్మ, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలా దేవి కీలక పాత్ర పోషించారు. నల్లగొండ జిల్లా నుంచి బండి యాదగిరి రాసిన బండెనకబండి కట్టి పదహారు బండ్లు కట్టి ఏ బండ్లో పోతావు కొడుకో.. నైజాం సర్కారోడో పాట సాయుధ పోరాటాన్ని ఉధృతం చేసి రాచరిక ప్రభుత్వం పై తిరుగుబాటు చేయడానికి ప్రజల్లో చైతన్యం రగిలించింది. ప్రపంచ పోరాటాల చరిత్రలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. 1948 సెప్టెంబరు 17 డెక్కన్ రేడియోలో ఇండియన్ యూనియన్ లో చేరుతానని ప్రకటించారు. ఆ రోజు నుంచి నాటి హైదరాబాద్ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రారంభం అయిందన్నారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంది అని, ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు అభయహస్తం హామీలను ఒక్కొక్కటిగా అధికారంలోకి వచ్చిన 48 గంటల నుంచే అమలుచేయడం జరిగిందన్నారు. ఇందిరమ్మ గ్రామసభలు నిర్వహించి ప్రజల నుంచి ధరఖాస్తులు స్వీకరించి పథకాలు అమలు చేస్తున్నాం.రాష్ట్రంలో ఆడపడుచులకు మరియు ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ప్రభుత్వం అమలు చేస్తుంది. మహిళలు పైసా ఖర్చు లేకుండా రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే సౌలభ్యం ఈ పథకం ద్వారా లబిస్తుంది. మెదక్ జిల్లాలో ఇప్పటివరకు 1 కోట్ల 31 లక్షల మంది మహిళలు ఈ ఉచిత రవాణా సౌకర్యాన్ని వినియోగించుకున్నారు. దీని ద్వారా మహిళలకు రూ.38 కోట్ల 75 లక్షల లబ్ది జరిగిందన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచి అమలు పథకం ద్వారా మెదక్ జిల్లాలో 10 వేల 722 మంది పేదలు చికిత్సలు పొందగలిగారు, అందుకు గాను ప్రభుత్వం రూ.25 కోట్ల 6 లక్షల ఖర్చు చేసింది అని అన్నారు.

నిరుపేదలు ప్రతి ఒక్కరికి సొంత ఇంటికల నిజం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తుంది.ఈ లక్ష్యాన్ని సాదించే క్రమంలో ఇందిరమ్మ ఇళ్ళ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తుంది అన్నారు. ఈ పథకం ద్వారా మన రాష్ట్రంలో ఈ ఒక్క సంవత్సరములోనే 4 లక్షల 50 వేల గృహాలు నిర్మించతలపెట్టాం. ఈ పథకం ద్వారా ప్రతి నియోజకవర్గంలో 3,500 గృహాలు నిర్మించడం జరుగుతుందన్నారు. నానాటికి పెరుగుతున్న ధరల ప్రభావం పేద ప్రజలపై పడకూడదన్న సంకల్పంతో మహాలక్ష్మి పథకం ద్వారా కేవలం 500 రూపాయలకే వంట గ్యాస్ సరఫరా చేసే కార్యక్రమాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం అమలు పథకం ద్వారా మెదక్ జిల్లాలో ఇప్పటివరకు 1 లక్ష 22 వేల 672 మంది వినియోగదారులకు 2 లక్షల 53 వేల 125 గ్యాస్ సిలిండర్లు పంపిణి చేయడం ప్రభుత్వం 7 కోట్ల 18 లక్షల రూపాయల సబ్సిడీ అందించడం జరుగుతుందన్నారు. గృహజ్యోతి కార్యక్రమం ద్వారా 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగదారులకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సరఫరా మెదక్ జిల్లాలో 1 లక్ష 24 2 370 మంది వినియోగదారులకు జీరో బిల్లు జారి చేయడం ఈ పథకం ద్వారా ప్రభుత్వం జిల్లాలో ఇప్పటివరకు 23 కోట్ల 54 లక్షల సబ్సిడి అందించడం జరిగిందన్నారు. రైతుల రుణమాఫిచేసి రాష్ట్ర ప్రభుత్వం చరిత్ర సృష్టించింది. 2 లక్షల రూపాయలు వరకు ఏకకాలంలో ఋణ మాఫీ చేయడంతో జిల్లాలో రైతు రుణమాఫీ పథకం ద్వారా మొత్తం 86 వేల 919 మంది రైతన్నలకు రూ.638.9 కోట్ల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో, నేరాలు నిరోదించడంలో, రహదారుల ప్రమాదాల నివారణలో అహర్నిశలు కృషి చేస్తున్న పోలీసు యంత్రాంగానికి నా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆయా శాఖల అధికారులు, నాయకులు, పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపక పోస్టుల దరఖాస్తులు

నవతెలంగాణ-మెదక్ టౌన్

మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో (01) అతిథి అధ్యాపక పోస్టు కోసం, రామాయంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణితములో (01), భౌతిక శాస్త్రంలో (01) చొప్పున దరఖాస్తులు కోరుతున్నట్లు ప్రిన్సిపల్ హుస్సేన్ తెలిపారు. సంబంధిత సబ్జెక్ట్ లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ ను 55శాతం మార్కుల తో పూర్తి చేసి ఉండి నెట్, సెట్, పీ.హెచ్ డి అర్హత కలిగి బోధన అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుందని ఆయన అన్నారు. మెదక్, రామాయంపేట డిగ్రీ కళాశాలలకు చెందిన దరఖాస్తులు మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనే ఈనెల 19 వ తేదీలోగా అందజేయాలని, 20వ తేదీన ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకొని డెమో క్లాసు కి హాజరు కావాలని తెలిపారు.

పుస్తెలతాడు దొంగిలించిన దొంగలు



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నందిగామ శివారులో గొలుసు దొంగలు రెచ్చిపోయారు. నందిగామ నుంచి రామాయంపేటకు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న మల్లేశం, లక్ష్మి దంపతులను గుర్తు తెలియని ఇద్దరు దుండగులు ద్విచక్ర వాహనంపై వచ్చి వారిని అడ్డగించారు. మేము పోలీసులమని బంగారు పుస్తెలతాడు మెడలో వేసుకొని వెళ్ళవద్దని దొంగలు వస్తున్నారని నమ్మించి. మాయ మాటలు చెప్పి వారి మెడలోంచి బంగారు నగలను తీసి ఒక పేపర్లో పెట్టుకుని వెళ్ళమ్మా అని చెప్పి వారి దగ్గర నుంచి ఒక పేపర్ తీసి పుస్తెలతాడు పెట్టి అది వాళ్ల దగ్గర పెట్టుకొని, రాళ్లు పెట్టిన పేపర్ను మహిళకు ఇచ్చి పారిపోయారు. ఆ మహిళ రామాయంపేటకు వెళ్లిన తర్వాత సంచిలో నుంచి పేపర్ను తీసి చూసేసరికి రాళ్లు ప్రత్యక్షమయ్యాయని లబోదిబోమంటూ బాధితురాలు నిజాంపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండలం మక్క రాజుపేట గ్రామానికి చెందిన కొండల్ రెడ్డి కి రూ.18 వేల సీఎం రిలీఫ్ పండ్ అందజేసిన బి ఆర్ఎస్ పార్టీ వై స్ ప్రెసిడెంట్ స్వామి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ కవిత విశ్వేశ్వర్లు లబ్దిదారునికి నేరుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేష్ రెడ్డి, సత్తిరెడ్డి, వెంకట్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

గంగ ఒడికి చేరిన గణనాథుడు

- వైభవంగా వినాయక నిమజ్జనం
- కన్నుల పండువగా సాగిన ర్యాలీలు



నవతెలంగాణ- కొల్చారం

వినాయకచవితి ఉత్సవాల్లో భాగంగా ఆఖరి ఘట్టమైన వినాయక నిమజ్జనం మంగళవారం కొల్చారం మండల వ్యాప్తంగా అంగరంగ వైభవంగా జరిగింది. సర్వమత సమ్మేళనంగా వివిధ పార్టీల నాయకులు, పలు సంఘాలు సమ్మిళితంగా కృషి చేసి వినాయకుడిని అత్యంత శాస్త్రోక్తంగా సాగనంపారు. పైతర గ్రామంలో వినాయక విగ్రహాల నిమజ్జనాన్ని వేడుకగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. పదకొండు రోజుల పాటు పూజలందుకున్న గణనాథుడు మంగళవారం ఉదయం 11 గంటలకు ప్రారంభమై రాత్రి వరకు శోభయాత్రగా సాగింది. నిమజ్జన ర్యాలీలో చిన్నారుల నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అలాగే బాణాసంచా పేలుళ్లు, డీజే పాటలు, యువకుల కేరింతలు, చిందులతో నిమజ్జన ర్యాలీలు కోలాహలంగా సాగింది. నిమజ్జనం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్ పర్యవేక్షణలో పటిష్టమైన చర్యలు చేపట్టారు. చివరకు విగ్రహాలను సమీప పటేల్ చెరువులో నిమర్జనం చేశారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల నాయకులు, గ్రామాస్తులు పాల్గొన్నారు.

కళాశాలకు రాని విద్యార్థులను వార్షిక పరీక్షలకు అనుమతించబడదు

- 2023 విద్యా సంవత్సరం మెమోలు అందుబాటులో ఉన్నాయి
- కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు



నవతెలంగాణ- వెల్దుర్తి

2024- 25 విద్యా సంవత్సరం మొదలై నాలుగు నెలలు కావస్తున్న విద్యార్థులు సక్రమంగా కళాశాలకు రావడంలేదని రాయరావు సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. కళాశాలకు సక్రమంగా రాని విద్యార్థులు వార్షిక పరీక్షలకు అనుమతించబడదని అన్నారు. 2023 విద్యా సంవత్సరం మార్చి, మే నెలలో నిర్వహించిన పబ్లిక్ పరీక్షల్లో పాసైన ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పాస్ మెమోలు కళాశాలలో అందుబాటులో ఉన్నాయని అన్నారు. పాస్ అయిన ప్రతి విద్యార్థి కళాశాలకు వచ్చి మెమోలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుత సంవత్సరం చదువుతున్న ప్రథమ ద్వితీయ అకాడమీ లో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, స్కాలర్షిప్ కోసం ఆన్లైన్లో అప్లై చేసుకుని జిరాక్స్ పేపర్స్ ను కళాశాలలో అందజేయాలని ఆయన సూచించారు. విద్యార్థులు రోజు కళాశాలకు రావాలని యూనిట్ పరీక్షలు అన్నీ కూడా రాయాలని పరీక్షలు రాయకుండా అటెండెన్స్ లేకపోయినా వార్షిక పరీక్షలకు ఫీజు తీసుకోవడానికి అవకాశం లేదని సూచించారు.

పొలం వద్దకు వెళ్లిన వ్యక్తి అదృశ్యం



నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండలం మక్కరాజుపేట్ గ్రామానికి చెందిన అంతు నరసయ్య (69) వృత్తి వ్యవసాయం , సెప్టెంబర్ 14న గేదెల వద్దకు అని పొలం వద్దకు వెళ్లి తిరిగి రాత్రి వరకు రానందున అతని కుటుంబ సభ్యులు చుట్టుపక్కల, వారి బంధువుల వద్ద వెతికిన ఎలాంటి ఆచూకీ లభించలేదు అని తన కుమారుడు సిద్ధిరాములు ఫిర్యాదు మేరకు చేగుంట ఎస్సై చైతన్య రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మెదక్ కౌన్సిలర్ కుటుంబానికి పరామర్శ

- సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు, మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి



నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మున్సిపల్ 5వ వార్డు కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు మాతృమూర్తి గత రెండు రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతు మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు ఆంజనేయులు మండల పరిధిలోని స్వగ్రామమైన జక్కన్నపేటకు మాజీ మంత్రి హరీశ్ రావు వెళ్లి కుటుంబ సభ్యులను మంగళవారం ఓదార్చారు.గంగమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ మంత్రి వెంట మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, ఎర్రోల్ల శ్రీనివాస్, మున్సిపల్ చైర్మెన్ మల్లికార్జున్ గౌడ్, సైబర్ క్రైమ్ డిఎస్పీ సుభాష్ చంద్ర బోసు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు ఉన్నారు.

ప్రమాదవశాత్తు చెరువులో పడి మహిళ మృతి



నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండలం పెద్ద శివునూరు గ్రామానికి చెందిన తలారి పోచమ్మ (83), సెప్టెంబర్ 15న ఇంటి సమీపంలో గల మొగుళ్ల చెరువు నందు కాలకృత్యాలు తీర్చుకొనుటకు వెళ్లి ప్రమాద వైశ్యత్తు చెరువులో పడి మునిగి పోవుచుండగా స్థానికులు రక్షించి అదే రోజు తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా డాక్టర్లు పరీక్షించి, మెరుగైన వైద్యం కోసం సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రికి పంపించారు. అక్కడ చికిత్స పొందు సెప్టెంబర్ 17న మరణించారు. ఎస్సై చైతన్య రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పోరాట అమరవీరుల ఆశయాలకు వారసులు కమ్యూనిస్టులు

- కేవల్ కిషన్ ప్రజా ఉద్యమ నాయకుడు
- పోరాట స్ఫూర్తితో ఉద్యమిద్దాం
- కేవల్ కిషన్ అనందా దేవీలకు పూలమాలలు వేసి నివాళులు
- సాయుధ పోరాట వార్షికోత్సవ సభ



నవతెలంగాణ-చేగుంట

నైజం రాజు కమ్యూనిస్టుల భయం వల్ల భారత దేశంలో కలిసిపోయాడని, రాజకీయ పార్టీలతో కాదని, తెలంగాణ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే అని సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర కమిటి సభ్యులు భూపాల్ అన్నారు.

సెప్టెంబర్ 17 న తెలంగాణా సాయుధ రైతాంగ పోరాట వారోత్సవ ముగింపు సభ చేగుంట మండలంలోని పొలం పల్లి గ్రామ శివారులో ఉన్న కేవల్ కిషన్ సమాధి దగ్గర మంగళవారం సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవ సభ జిల్లా కార్యదర్శి ఏ మల్లేశం అధ్యక్షతన జరిగింది. సీపీఐ(ఎం) జెండాను ఆవిష్కరించి, అనంతరం కేవల్ కిషన్, ఆనంద దేవిలకు పూలమాల వేశారు. సాయుధ పోరాట వార్షికోత్సవ సభలో పాల్గొని ఈ సందర్భంగా భూపాల్ మాట్లాడుతూ భారత దేశానికి స్వతంత్రం వచ్చింది. తెలంగాణ కు మాత్రం స్వతంత్రం రాలేదు. ఆ సమయంలో తెలంగాణ నైజాం నవాబు పరిపాలిస్తున్నారు.ఆ సమయంలో భూస్వాములు పేద ప్రజలతో వెట్టి చాకిరీ చేయిస్తున్న సమయం, కొన్ని లక్షల ఎకరాల భూములు భూస్వాముల దగ్గర ఉన్నాయి. తెలంగాణ లోని కార్మిక వర్గాన్ని ,ప్రజలను ఐక్యం చేసి దొరలను పోరాడి ఓడించిన చరిత్ర సీపీఐ(ఎం) పార్టీదేనని ఆయన అన్నారు. ఆరోజుల్లో జరిగే వెట్టి చాకిరికి వ్యతిరేకంగా చదువుకున్న మేధావులతో పాటు చిట్యాల ఐలమ్మ తమ భూమిని కాపాడుకోవడం కోసం భూస్వాముల ,దొరలతో విసునూరు రామచంద్రారెడ్డి కి వ్యతిరేకంగా పోరాటం చేసింది. కమ్యూనిస్టులు నిరంతర పోరాట ఫలితంగా 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ నుంచి నైజాం నవాబు వెళ్లిపోయిన తర్వాత భారత దేశం లో విలీనం చేయడం జరిగిందని ఆయన కొనియాడారు. ఏ మల్లేశం మాట్లాడుతూ మెదక్ జిల్లాలో కేవల్ కిషన్ ఒకరు.ఆయన మెదక్ జిల్లాలో నీటి పారుదల కోసం,సాగునీటి కోసం, పేద లకు భూముల పంచాలని ,పాలేరు గాళ్ళ జీతాల పెంపు, వెట్టి చాకిరీ కి వ్యతిరేకంగా పోరాడ రన్నారు. కేవల్ కిషన్ ప్రజల సమస్యలను పరిష్కరించాలని, వెట్టిని విముక్తి చేయాలని ప్రజా ఉద్యమాల బాటలో సామాజిక ఉద్యమాలు నిర్వహించారన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలు చిట్యాల ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ప్రారంభమైన వారో త్సవాలు సెప్టెంబర్ 17వ తెలంగాణ విలీన దినం వారోత్సవాలు ముగిస్తాయని ఆయన అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటాలతో ఏమాత్రం సంబంధం లేని పాలక వర్గాలు తెలంగాణ సాయుధ పోరాటాలను పక్క దోవ పట్టిస్తున్నాయని అన్నారు. అనాడు తెలంగాణ ఉద్యమం కమ్యూనిస్టులు నిరంతర పోరాట ఫలితంగా సాధించిన ఫలితమే తెలంగాణ విలీన దినం. కేవల్ కిషన్ మెదక్ జిల్లా లో అనేక పోరాటాలు నిర్వ హించి ప్రజలకు తలలో నాలుకలా ఉన్నారన్నారు. ఆయన పోరాట వారసత్వాన్ని కమ్యూనిస్టులుగా ఆయన వారసత్వాన్ని కొనసాగిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె నర్సమ్మ, కె మల్లేశం, బస్వరాజు, కమిటి సభ్యులు సంతోష్ ,లక్ష్మి నర్సయ్య నాయకులు, రైతులు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్‌లో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం ప్రారంభం

- మున్సిపల్ చైర్పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ పురపాలక సంఘ కార్యాలయంలో తూప్రాన్ మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ ముదిరాజ్, మున్సిపల్ కమిషనర్ ఖాజా మోయిజుద్దీన్, వైస్ చైర్మెన్ నందాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాన్ని మంగళవారం రోజున ప్రారంభించారు. ఈ సందర్భంగా మామిండ్ల జ్యోతి కృష్ణ మాట్లాడుతూ స్వచ్ఛత పై మున్సిపల్ కౌన్సిలర్లు, ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం మహాత్మా గాంధీ కలలు కన్నా పరిశుభ్రత అనగా పరిసరాల పరిశుభ్రత అలాగే చెత్త రహిత భారతదేశాన్ని తయారు చేయడమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ నందాల శ్రీనివాస్, కమిషనర్ ఖాజా మొయినుద్దీన్, కౌన్సిలరు , మున్సిపల్ మేనేజర్ రఘువరన్, జూనియర్ అసిస్టెంట్ , విద్యార్థులు, ప్రజలు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తూప్రాన్ లో ఘనంగా ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు

- తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జండా ఆవిష్కరణ చేసిన బీజేపీ నాయకులు



నవతెలంగాణ-తూప్రాన్

తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా మంగళవారం తూప్రాన్ లో జాతీయ జెండాను బీజేపీ మున్సిపల్ శాఖ అధ్యక్షుడు భూమన్న గారి జానకిరామ్ గౌడ్ మంగళవారం మహాకాళి ఆలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు. అనంతరం మోడీ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డి, రమేష్ గౌడ్ , మండల ఇన్చార్జ్ మహేష్ గౌడ్, టౌన్ వైస్ ప్రెసిడెంట్ పోతరాజు నాగరాజ్, టౌన్ జనరల్ సెక్రటరీ, పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ పేదల పాలిట వరం

- తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకులు మన్నె శ్రీనివాస్



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మున్సిపాలిటీకి చెందిన ఆముద శ్రీనివాస్ కు 40వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్‌ను అందజేసిన బ్రాహ్మణపల్లి బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో లబ్ధిదారుడికి మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, సీనియర్ ఉద్యమ నాయకులు మన్నే శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన ఎంపీడీవో, తహసీల్దార్



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలో స్వచ్ఛత సైసేవ వక్షోత్సవాల్లో భాగంగా అమ్మ పేరు మీద చెట్టు మొక్క అనే కార్యక్రమంలో గ్రామపంచాయతీ మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణ లో ఎంపీడీవో రాజిరెడ్డి, తహసీల్దార్ సురేష్ కుమార్‌లు చెట్ల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని 14 గ్రామ పంచాయతీలకు సంబంధించి అమ్మ పేరు మీద చెట్టు మొక్క నాటే కార్యక్రమం చేపట్టేమన్నారు. ఈ కార్యక్రమం 17 నుంచి అక్టోబర్ 2 వరకు కొనసాగుతుందని ప్రతి ఒక్కరూ చెట్ల మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో శ్రీనివాస్, ఎంపీడీవో జూనియర్ అసిస్టెంట్ వినయ్, నర్సింలు, గ్రామ కార్యదర్శి నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

విశ్వకర్మ హస్త కళాకారులు వాస్తు శిల్పు లందరికీ అధిపతి

- మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు
- విశ్వదైనందిక హస్త కళాకారుడు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



నవతెలంగాణ- హవేలి ఘనాపూర్

విశ్వకర్మ జయంతి అనేది హిందూ దేవుడు, దైవిక వాస్తుశిల్పి అయిన విశ్వకర్మ పుట్టినరోజున నిర్వహించే పండుగ అని మెదక్ జిల్లా శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు పేర్కొన్నారు. మంగళవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో విశ్వకర్మ జయంతి వేడుకల్లో మెదక్ జిల్లా శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం కోదండ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్, అడిషనల్ ఎస్పీ మహేందర్, బీసీ సంక్షేమ అధికారి నాగరాజుగౌడ్, సంబంధిత కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు. విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.విశ్వకర్మ జయంతి ఉద్దేశించి మెదక్ జిల్లా శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సెప్టెంబరు 17న విశ్వకర్మ పూజను నిర్వహిస్తారు. హిందూ పురాణాల ప్రకారం విశ్వకర్మ స్వయంభుగా, ప్రపంచ సృష్టికర్తగా పరిగణించబడ్డాడు. దివ్య వడ్రంగి అని కూడా పిలువబడ్డాడు. అని వివరించారు. జిల్లా కలెక్టర్ రాహుల్రాజ్ మాట్లాడుతూ. .హిందూ సంప్రదాయం ప్రకారం, విశ్వకర్మను ప్రపంచంలోని డివైన్ ఇంజనీర్ అని పిలుస్తారు. విశ్వకర్మకు పుట్టినరోజున విశ్వకర్మ జయంతిగా పిలువబడుతోంది అని, ప్రపంచానికి అసలైన సృష్టికర్తగా పిలువబడుతున్న విశ్వకర్మ ప్రపంచం కంటే ముందు నుండే ఉన్నాడు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

ఘనంగా తెలంగాణ ప్రజాపాలనా దినోత్సవం

- జండావిష్కరణ చేసిన చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ పురపాలక సంఘ పరిధిలో మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని తూప్రాన్ మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ ముదిరాజ్ మంగళవారం రోజున జండా ఆవిష్కరణ ఈ సందర్భంగా జ్యోతి కృష్ణ మాట్లాడుతూ రాష్ట్రానికి, ప్రజలకు విముక్తి కలిగిన రోజున తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సెప్టెంబర్ 17న జరపవలసిన తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రజాపాలన దినోత్సవంగా అధికారికంగా నిర్వహించుకుంటున్నా మన్నారు. తూప్రాన్ ఆర్డిఓ,ఎమ్మార్వో ఆఫీస్ నందు జండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయిజుద్దీన్, తహసీల్దార్ విజయలక్ష్మి, వైస్ చైర్మెన్ నందాల శ్రీనివాస్, కౌన్సిలర్లు , మున్సిపల్ మేనేజర్ రఘువరన్, సీనియర్ అసిస్టెంట్ దుర్గయ్య,మున్సిపల్ సిబ్బంది,కాంగ్రెస్ నాయకులు, కార్యాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

నవతెలంగాణ
సిద్దిపేట
బుధవారం | 18 సెప్టెంబర్ 2024 | www.navatelangana.com

మున్సిపాలిటీకి మంచి పేరు తీసుకురండి

- దుబ్బాక ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేసి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపల్ చైర్మెన్ ఇంటిలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కేసీఆర్ నిధులు కేటాయించగా వాటి ద్వారా అభివృద్ధి జరిగిందని, నిధులను తీసుకొచ్చి మరింత అభివృద్ధి చేయాలని కోరారు. నాలుగున్నర ఏళ్లలో మున్సిపాలిటీలో అభివృద్ధి చెరవేగంగా జరిగిందని పదవీకాలంలోపు అభివృద్ధి పనులు పూర్తి చేసి మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. మున్సిపల్ పాలకవర్గం అభివృద్ధి దృష్టి పెట్టాలని చెప్పారు. ఈ సన్మాన కార్యక్రమం లో మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి, చైర్మెన్ జకీర్, మాజీ జెడ్పీటీసీ మల్లేశం, కౌన్సిల్ సభ్యులు రహీముద్దీన్, గోపాల్ రెడ్డి, నాయకులు నేతి చిన్న సంతోష్ గుప్త, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రానికి విద్యుత్తును అందించండి



నవతెలంగాణ-గజ్వేల్

అంగన్వాడీ కేంద్రానికి విద్యుత్తును అందించాలని బీజేపీ గజ్వేల్ పట్టణ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ అన్నారు. మంగళవారం పట్టణంలో 11వ వార్డులో ఉన్న అంగన్వాడీ భవనం తోపాటు మూత్రశాలలు మరుగుదొడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో విద్యుత్తు సరఫరా లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఈ విషయాన్ని మెదక్ పార్లమెంటు సభ్యులు రఘునందన్ రావు దృష్టికి తీసుకుపోగా వెంటనే పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చినట్లు చెప్పారు. మరుగుదొడ్లు మూత్రశాలలు కూడా శుభ్రంగా ఉంచాలని కోరారు. సీజన్ వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు నత్తి శివకుమార్, నరసింహ తదితరులున్నారు.

మున్సిపల్ సమస్యలు మంత్రి దృష్టికి తీసుకువెళ్లాం



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేటకు వచ్చిన బీసీ వెల్ఫేర్, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి మున్సిపల్ వార్డుల్లో నెలకొన్న సమస్యలను తీసుకువెళ్లినట్లు 37 వ వార్డు కాంగ్రెస్ నాయకులు సాకి ఆనంద్ తెలిపారు. మంగళవారం అయన మాట్లాడుతూ మంత్రి వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ కు ఫోన్ ద్వారా ఆదేశాలు జారిచేసినట్లు తెలిపారు.

బీఆర్ఎస్ నాయకులు నిరసన



నవతెలంగాణ -నంగునూరు

సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాల్సిన స్థానంలో రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టాడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకాలు చేశారు. మంగళవారం నంగునూరు మండల కేంద్రంలో పార్టీ అధ్యక్షులు ఆనగోని లింగం గౌడ్ ఆధ్వర్యంలో గ్రామాల్లో పార్టీ అధ్యక్షులు తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో నంగునూరు మండల కేంద్రంలో, గట్ల మల్యాల, ఖాతా, కొండం రాజు పల్లి గ్రామాల్లో పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు..

కూటిగల్ సాయుధ పోరాట అమరవీరులకు నివాళులు



నవతెలంగాణ-మద్దూరు

తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా కూటిగాల్ గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అమరులైన వారిని స్మరించుకుంటూ గ్రామస్తు లందరూ స్తూపం వద్ద తూటాల మర్రి వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో అమరుడైన ఆరే సాయన్న, కుమారుడైన ఆరే వెంకటయ్య, జాతీయ జెండాను ఆవిష్కరించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాముల సత్తయ్య, పాకాల హరిభూషణ్, పాకాల వెంకన్న, సిరిగిరి ఉప్పలయ్య, యువకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు

ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాల ఆవిష్కరణ



నవతెలంగాణ-మద్దూరు

కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాల్లో మంగళవారం జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సంజీవ్ కుమార్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రామ్మోహన్, పోలీస్ స్టేషన్ లో ఎస్సై షేక్ మహబూబ్, ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యాధికారి రజిత, పశువైద్య కార్యాలయంలో డాక్టర్ హరికృష్ణ, విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏఈలు సుధీర్ బాబు, శ్రీనివాసరావు, రైతు వేదికలో ఏవో రామకృష్ణ, మండల సమైక్య కార్యాలయంలో ఏపీఎం బాబురావు, రేబర్తి పీఏసీఎస్ కార్యాలయంలో వైస్ చైర్మెన్ ఇర్రి రాజిరెడ్డి, మద్దూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి గద్ద వెంకటేశ్వర్లు, జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

ఘనంగా ప్రపంచ ఓజోన్ పరిరక్షణ దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-గజ్వేల్

స్థానిక గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కో ఎడ్యుకేషన్ కళాశాలలో రసాయన శాస్త్రం విభాగాధిపతి డాక్టర్ .అలివేలు ఆధ్వర్యంలో ప్రపంచ ఓజోన్ పరిరక్షణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ గణపతి రావు ఈ కార్యక్రమానికి అధ్యక్ష వహించి మాట్లాడుతూ ఓజోన్ పొరను సంరక్షించుట మానవాళికి ఎంతో అవసరం అని తెలిపారు. ఓజోన్ పొర విచ్ఛిన్నమవటానికి క్లోరో కార్బన్లు, హైడ్రోక్లోరో కార్బన్లు, నైట్రస్ ఆక్సైడ్ కారణాలని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులకు వకృత, పోస్టర్ ప్రదర్శన పోటీలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ డి. వెంకటేష్, అకాడమీ కోఆర్డినేటర్ లక్ష్మీ నరసయ్య ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళా సంఘాలకు భవనం కేటాయించాలని వినతిపత్రం



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలోని బెక్కల్ గ్రామంలో పాత గ్రామపంచాయతీ భవనాన్ని రావలింగేశ్వర మహిళా సంఘం సభ్యులకు కేటాయించాలని, కోరుతూ మహిళా సంఘాల ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి మహేందర్‌కు వినతి పత్రాన్ని మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న పాత గ్రామపంచాయతీ భవనంలో ఒక ఆర్ఎంపీ డాక్టర్ ఆస్పత్రి పెట్టి మెడికల్ షాప్ తో నడిపిస్తున్నాడని అట్టి షాపును ఖాళీ చేయించి మహిళా సంఘాలకు కేటాయించాలని వారు కోరారు. గ్రామంలో 36 గ్రూపులో సంఘాలు ఉన్నాయని 360 మంది సభ్యులు ఉన్నారని వారు తెలిపారు. ప్రభుత్వ భవనంలో ప్రయివేటు ఆర్ఎంపి వైద్యుడు భవనాన్ని వినియోగించుకోవడం సరైనది కాదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల మహిళలు, గ్రామస్తులు ఉన్నారు.

ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ అవార్డు గ్రహీత అందే భాస్కర్‌కు సన్మానం

- అలరించిన అందె భాస్కర్ బృంద ప్రదర్శన



నవతెలంగాణ-మిరుదొడ్డి

విమోచన దినోత్సవం వేడుకల్లో మిరుదొడ్డి మండలం అందె గ్రామానికి చెందిన ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ అవార్డ్ గ్రహీత జానపద సామ్రాట్ ,అందె భాస్కర్ బోనాలు పోతారాజుల డప్పుల బృందం ఆకట్టుకున్నారు. ఈ విమోచన వేడుకను భారత దేశ సంస్కృతిక శాఖ, సౌత్ జోన్ సాంస్కృతిక కేంద్ర ఆధ్వర్యంలో ,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కేంద్ర మైనింగ్ శాఖ మంత్రి కిషన్ రెడ్డి చేతుల మీదగా సౌత్ జోన్ డైరక్టర్ చేతుల మీదగా సన్మానించారు. పల్లె నుంచి ఢిల్లీకి ప్రపంచానికి మరొక్క రూపంలో డప్పు దరువును జానపద కళారూపాలు ప్రదర్శన చేస్తున్న నీకు శుభాకాంక్షలు భాస్కర్ అని అభినదించారు. తెలంగాణ రాష్టానికి ఉస్తాద్ అవార్డ్ డప్పు వాయిద్యానికి రావడం అంటే మట్టికళారుపాలను కాపాడుకోవడం అని తెలియచేశారు.

మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌గా అర్చన ప్రియదర్శిని



నవతెలంగాణ - మిరుదొడ్డి

మిరుదొడ్డి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌గా అర్చన ప్రియదర్శిని బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పని చేసిన ప్రిన్సిపల్ భారతి బదిలీపై బచ్చన్నపేటకు వెళ్లడంతో, మానకొండూరులో విధులు నిర్వహిస్తున్న ప్రిన్సిపల్ అర్చన బదిలీపై మిరుదొడ్డికి రావడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పాఠశాలలో మెరుగైన విద్యా బోధనకు తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఇక్కడి ప్రాంత ప్రజలతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు. పాఠశాలలో ఏవైనా సమస్యలు ఉంటే విద్యార్థులు తమ దృష్టికి తీసుకొస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వెల్లడించారు.

శభాష్ గూడెం గ్రామంలోని సమస్యలను పరిష్కరించాలి

- సమస్యలు పరిష్కరించాలని పంచాయతీ కార్యాలయం ఎదుట సీపీఐ(ఎం) ధర్నా
- ఫిల్టర్ వాటర్ ప్లాంట్ పాడైపోయి రెండు నెల్లు గడుస్తున్నా పట్టించుకోని ప్రభుత్వం
- సీపీఐ(ఎం)మండల కమిటీ సభ్యులు ఎస్ కనకయ్య



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండల పరిధిలోని శభాష్ గూడెం గ్రామంలో నెలకొని ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం)చేర్యాల మండల కమిటీ సభ్యులు ఎస్. కనకయ్య డిమాండ్ చేశారు. ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం)ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు మంగళవారం పంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఇంచార్జి పంచాయతీ కార్యదర్శి రాజు కు పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కనకయ్య మాట్లాడుతూ గ్రామంలో రెండు నెలల క్రితం పాడైపోయిన ఫిల్టర్ వాటర్ ప్లాంట్ పట్టించుకోవడంలేదని, గ్రామస్తులు మంచినీటి కోసం పక్క గ్రామాలకు వెళ్లవలసి వస్తుందని, విధి లేని పరిస్థితుల్లో నల్ల నీటిని తాగ వలసి వస్తుందని వెంటనే వాటర్ ప్లాంట్ ను రిపేర్ చేయించి త్రాగునీటిని అందించాలని డిమాండ్ చేశారు. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేక మురీకి నీళ్ల బజార్లలోకి వస్తున్నాయని దీనితో పారిశుద్ధ్యం లోపించి విష జ్వరాలు సోకుతున్నాయని అన్నారు. వీధి లైట్లు వెలగడం లేదని అన్నారు. వెంటనే సమస్యలను పరిష్కరించాలని లేని యెడల గ్రామస్తులందరినీ ఏకం చేసి పోరాటాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి గందాల బాలు, నాయకులు దాసరి కనకయ్య, ధన్ల రమేష్, దన్ల కొమురయ్య, వుల్లంపల్లి, మహేష్, బొడ్డు ప్రకాష్, మ్యార బోయిన రాజు, బొడ్డు నాగేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

సమర్థవంతమైన పాలనను అందిస్తున్న కాంగ్రెస్

- మార్కెట్ కమిటీ చైర్మెన్ వంటేరు నరేందర్ రెడ్డి



నవతెలంగాణ- గజ్వేల్

సమర్థవంతమైన పాలనను రాష్ట్రంలో కాంగ్రెస్ అందిస్తుందని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మెన్ గాడి పల్లి భాస్కర్ అన్నారు. మంగళవారం గజ్వేల్ సమీకృత మార్కెట్లో ప్రజా పాలన కార్యక్రమాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన కొనసాగు తుందని వారు చెప్పారు. ప్రభుత్వం ప్రకటించిన పథకాలు ప్రజలకు అందుతున్నాయని అందుకే ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వారు పేర్కొన్నారు. తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ కార్యదర్శి జాన్ వెస్లీ, కాంగ్రెస్ గజ్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్, నాయకులు రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నిజాం ప్రభుత్వాన్ని కూల్చిన ఘనత కమ్యూనిస్టులదే

- నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్పూర్తితో ఉద్యమించాలి.
- సాయుధ పోరాటంలో ఇసుక రేణువంత పాత్ర కూడా బీజేపీకి లేదు.
- మంద పవన్, సీపీఐ జిల్లా కార్యదర్శి, సిద్దిపేట



నవ తెలంగాణ సిద్ది పేట అర్బన్ .

నాటి దొరలు, దేశముఖ్ లు, రజాకారుల మూకలను తరిమికొట్టి తెలంగాణకు విముక్తి కలిగించింది కమ్యూనిస్టులేనని, అదే స్పూర్తితో ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న నేటి పాలకులను తరిమికొట్టాల్సిన అవసరం ఉందని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ పిలుపునిచ్చారు.మంగళవారం సిద్దిపేట లోని స్థానిక ఎడ్ల గురువారెడ్డి భవన్ వద్ద సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ విలీన దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం మంద పవన్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో భారత కమ్యూనిస్టు పార్టీ పాత్ర ఎంతో ఉందని, భూమి కోసం, భుక్తి కోసం, అణగారిన వర్గాల కోసం ముఖ్యంగా రైతుల సమస్యల గురించి, రజాకారుల రాజకీయ పాలనను అంతమొందించడంలో సీపీఐ కీలకపాత్ర పోషించిందన్నారు. 1947 సెప్టెంబర్ 11న అమరవీరులు రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మఖ్దుం మొహియుద్దీన్ పిలుపుతో మహోద్యమం ప్రారంభం అయ్యిందని, వారి నాయకత్వంలో సాగిన సాయుధ పోరాటం వందల ఏండ్ల చరిత్ర ఉన్న నిజాం రాజును గద్దె దింపిందని, నిజాం స్వాదీనంలో ఉన్న తెలంగాణా భూ భాగాన్ని భారతదేశంలో అంతర్భాగం చేసిందన్నారు. అదే ప్రమాదకర పరిస్థితులు ప్రస్తుతం దేశంలో నెలకొన్నాయన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఇసుక రేణువంత పాత్ర కూడా బీజేపీకి లేదని, ఈ పోరాటాన్ని తామే చేసినట్లుగా చెప్పుకోవడం, ఉత్సవాలకు సిద్ధం కావడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పదిలక్షల ఎకరాల భూమిని ఈ పేదలకు పంచిన ఘనత సీపీఐ కే దక్కుతుందని తెలిపారు. గత పది ఏళ్లగా నియంతలాగా వ్యవహరించిన కేసీఆర్ ప్రభుత్వం విలీన దినోత్సవం అధికారికంగా నిర్వహించలేదని నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం విలీన దినోత్సవాన్ని ప్రజాపాలన దినోత్సవంగా అధికారికంగా వేడుకలు నిర్వహించడం సంతోషకరమని ప్రజాసమస్యలపై దృష్టి సారించి ప్రజలకు మేలు చేసే విధంగా పాలన ఉండాలని, పాలక ప్రభుత్వాలు ప్రజలను విస్మరిస్తే తెలంగాణ సాయుధ పోరాట స్పూర్తితో ఉద్యమిస్తామని ఆయన అన్నారు..ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కిష్టపురం లక్ష్మణ్, గజాభీమకర్ బన్సీలాల్, జిల్లా నాయకులు, తదితరులు పాల్గొన్నారు

ప్రజా పాలన అంటే కేసీఆర్‌దే

- మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి



నవతెలంగాణ-గజ్వేల్

గత పదేండ్లుగా తెలంగాణలో ప్రజాపాలన చేపట్టడం కేసీఆర్ కే సాధ్యమైందని మున్సిపల్ చైర్మెన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేండ్లుగా కేసీఆర్ నాయకత్వంలో ప్రాజెక్టు నిర్మించి రైతులకు సాగునీరు అందించిన ఘనత దక్కిందని ఆయన కొనియాడారు. అంతేకాకుండా అన్ని సామాజిక వర్గాలకు చెందిన అంశాలను జోడించి కెసిఆర్ పథకాలు తీసుకొచ్చినట్లు ఆయన గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వంలో ప్రజలకు న్యాయం చేసే పథకాలను తీసుకురావాలని ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నిధులు లేకుండానే ప్రజాపాలన పేరిట కార్యక్రమం నిర్వహించడం విడ్డూరంగా ఉందన్నారు. మున్సిపల్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ జకీర్, కమిషనర్ గోల్కొండ నరసయ్య, కౌన్సిల్ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సైక్లింగ్ పోటీల్లో సత్తా చాటిన సిద్దిపేట సెంటర్ క్రీడాకారులు



నవతెలంగాణ-సిద్దిపేట

సైకిల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సీఎఫ్ఐ ఆదేశాల మేరకు ఈనెల 14న, 15న నిజామాబాద్ జిల్లా సైకిల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దక్షిణ భారతదేశ స్థాయి కే లో ఇండియా ఉమెన్స్ లీగ్ నిర్వహించగా, సిద్దిపేట కే లో ఇండియా సెంటర్ క్రీడాకారులు సత్తా చాటినట్లు కోచ్ సంజీవ్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ పది కిలోమీటర్ల సైకిల్ పోటీలో సిద్దిపేట జిల్లా కే లో ఇండియా సైకిల్ సెంటర్ అకాడమీ క్రీడాకారులు 25 మంది క్రీడాకారులు (బాలికలు) వివిధ విభాగాల్లో సత్తా చాటడం తో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అభినందించినట్లు తెలిపారు. ఈ పోటీల్లో ఆరు రాష్ట్రాల నుంచి 300 మంది బాలికలు వివిధ విభాగాల్లో పాల్గొనగా, సబ్ జూనియర్ విభాగంలో 10 కిలోమీటర్ల ఆర్డినరీ సైకిల్ రేసులో సిద్దిపేట సెంటర్‌కు చెందిన ఏం లిఖిత మొదటి స్థానం బి.హారిక రెండవ స్థానంలో, రిజ్వానా బేగం, పి రవళి నాలుగు, ఐదు స్థానాల్లో, డి వర్షిత, అంకిత సాయి, ప్రసన్న వరస స్థానాల్లో నిలిచినట్లు తెలిపారు. జూనియర్ విభాగంలో హర్షిత 12వ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. మహిళల విభాగంలో 20 కి.మీ దూరాన్ని రాగిణి మొదటి స్థానంలో, ఎం నవ్య రెండవ స్థానంలో నిలువగా వీరికి టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ విజయ కాంతారావు మెమొంటోలతో అభినందనలు తెలిపారు. సౌత్ జోన్ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులను జిల్లా క్రీడల అధికారి జయదేవ్ ఆర్య అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిజామాబాద్ ఎంపీ అరవింద్, ఎమ్మెల్యే డి సత్యనారాయణ, ఆర్ భూపతి రెడ్డి, ఎస్పీ కమలేశ్వర్, హైదరాబాద్ స్పోర్ట్స్ డైరెక్టర్ నిషా, రాష్ట్ర అధ్యక్షులు మల్లారెడ్డి, కార్యదర్శి విజయ కాంతారావు, నిర్వాహణ కార్యదర్శి దత్తాత్రేయ పాల్గొన్నట్లు తెలిపారు.

సీఎం చిల్లర చేష్టలు మానుకోవాలి

- గజ్వేల్ బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి



నవతెలంగాణ- గజ్వేల్

సీఎం రేవంత్ రెడ్డి చిల్లర రాజకీయాలు, చిల్లర చేష్టలు చేస్తున్నారని గజ్వేల్ బీ ఆర్ ఎస్ పార్టీ ఇన్చార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. మంగళవారం గజ్వేల్ లో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అంబేద్కర్ సచివాలయం ముందు రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడం నిరసిస్తూ ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. తెలంగాణ తల్లి విగ్రహం పెట్టే చోట తెలంగాణ రాష్ట్రానికి ఉద్యమానికి సంబంధం లేని వ్యక్తి విగ్రహాన్ని తీసుకొచ్చి పెట్టడం తాము బ్లాక్ డే ప్రకటించినట్లు ఆయన పేర్కొన్నారు.కేసీఆర్ రాష్ట్రాన్ని సాధించి ఒక శక్తిగా ఎదిగినట్లు ఆయన గుర్తు చేశారు. పది సంవత్సరాల్లో రెండు ప్రాజెక్టులను నిర్మించి లక్ష ఎకరాలకు సాగునీరు అందిస్తున్న ఘనత కేసీఆర్ కుందని ఆయన గుర్తు చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు బస్సు ప్రయాణం మినహా ఏది కూడా అమలు కాలేదని ఆయన అన్నారు. తులం బంగారం, లక్ష రూపాయలు నగదు, రైతు బీమా, భరోసా, పింఛన్ పెంపు, వ్యవసాయ కూలీలకు నగదు బదిలీ, కౌలు రైతులు సహాయం మర్చిపోయిన సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపక్షాలపై దుమ్మెత్తి పోస్తున్నారని ఆయన అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ఆందోళనకు దిగుతామన్నారు. రెండు లక్షల పైగా ఉన్న రైతులకు రుణమాఫీ జరగలేదని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి, వైస్ చైర్మెన్ జకీర్, మండల పార్టీ అధ్యక్షులు మధు, మాజీ జెడ్పీటీసీ మల్లేశం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ మాదాసు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి



నవతెలంగాణ-గజ్వేల్

టీపీటీఎఫ్ గజ్వేల్ జోన్ ఆధ్వర్యం లో టీపీటీఎఫ్ ఆత్మీయ సమ్మేళనానికి సంబంధించిన కరపత్రం గజ్వేల్ లోని జోన్ కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జోన్ కన్వీనర్ సుంచు నరేందర్ మాట్లాడుతూ 19న గురువారం సాయంత్రం గజ్వేల్ పట్టణం లోని ప్రజ్ఞా గార్డెన్స్ లో టీపీటీఎఫ్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ప్రో.కోదండరాం ఎమ్మెల్సీ హాజరవుతున్నారని, కార్యక్రమంలో ఇటీవల బదిలీలు, పదోన్నతులు, ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు పొందిన ఉపాధ్యాయులకు ఆత్మీయ అభినందన సన్మానం ఉంటుందని,ఉపాధ్యాయులు అందరు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాంచంద్రం, పలు మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గాంధీలు పోయి గాడ్సేలు వచ్చారు

- గాంధీభవన్లో జిల్లేడు చెట్లు మొలుస్తాయి
- తులసి వనములో గంజాయి మొక్కలుగా మారిన సీఎం
- దుబ్బాక ఎమ్మెల్యే, సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

రాష్ట్ర కాంగ్రెస్లో గతంలో గాంధీలు ఉండేవారని ఇప్పుడు గాడ్సేలు వచ్చారని దుబ్బాక ఎమ్మెల్యే , సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి విమర్శించారు. మంగళవారం గజ్వేల్ లో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రాణాలను అడ్డం పెట్టి రాష్ట్రం సాధించిన కేసీఆర్ తెలంగాణ కుర్చీ వేసి పెడితే ఆ కుర్చీలో కూర్చున్న సీఎం రేవంత్ రెడ్డి గాడ్సేలా మాటాడుతున్నారని ఆరోపించారు. బీ ఆర్ ఎస్ పార్టీ భవనంలో జిల్లెడు చెట్లు మోలుస్తాయని సీఎం స్థాయి వ్యక్తి అనడం సిగ్గుచేటు అన్నారు. గాంధీభవన్లో జిల్లేడు చెట్లు మొలుస్తున్నాయని త్వరలోనే గాంధీభవన్ జిల్లేడు చెట్లతో కూలిపోతుందని ఆయన ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ సాధించకుంటే రేవంత్ రెడ్డి సీఎం హోదా దక్కేదా అని ఆయన ప్రశ్నించారు. నిజాం నవాబు పాలన నుంచి వల్లభాయ్ పటేల్ రాష్ట్రాన్ని సాధించి వియోచన దినం నిర్వహించినట్లు ఆయన గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని అమరవీరుల త్యాగాల ఫలితంగా సాధించుకున్నామని ఆయన అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని స్థలం వదిలిపెట్టగా అదే స్థలంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం తాము బ్లాక్ డేగా ప్రకటిస్తున్నామని ఆయన అన్నారు. తాము అధికారం రాగానే రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగించి అదే చోట తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రంలోపరిపాలన చేతబట్టి 10 నెలలు గడుస్తున్నా గ్రామ పంచాయతీలకు నయా పైసా నిధులు ఇవ్వలేదని ఆయన విమర్శించారు. గ్రామాల్లో పారిశుధ్యం కుంటూ పట్టిందన్నారు. మున్సిపాలిటీలో మురికి ఎత్తే వాళ్ళు లేరన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం విలయతాండవం చేస్తుందని ఆయన విమర్శించారు. ఈ విలేకరుల సమావేశంలో గజ్వేల్ బీ ఆర్ ఎస్ పార్టీ ఇన్చార్జి వంటేరు ప్రతాపరెడ్డి, మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి, వైస్ చైర్మెన్ జకీర్, మండల పార్టీ అధ్యక్షులు బెండ మధు, రాష్ట్ర నాయకులు దేవి రవీందర్, నర్సింగారావు, కౌన్సిల్ సభ్యులు రజిత, బాలమణి, గోపాల్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ మల్లేశం, పట్టణ అధ్యక్షులు నవాజ్ మీరా నాయకులు పాల్గొన్నారు.

బాల్ బ్యాడ్మింటన్ తెలంగాణ చాంపియన్‌గా మెదక్ జట్టు ఎంపిక

- మెదక్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్. వర్కింగ్ ప్రెసిడెంట్ బైరయ్య



నవతెలంగాణ-మిరుదొడ్డి

బాల్ బ్యాడ్మింటన్ తెలంగాణ చాంపియన్గా మెదక్ జిల్లా ఎంపిక అవడం ఎంతో సంతోషకరమని మెదక్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 14-15 వరకు జరిగిన రాష్ట్ర స్థాయి సబ్-జూనియర్ (అండర్-15) పోటీల్లో ఉమ్మడి మెదక్ జిల్లా క్రీడాకారులు మంచి ప్రతిభను సాధించారు. ఈ బాలుర జట్టు బాలికల జట్టు అద్భుతంగా రానించారు. ఈ పోటీల్లో జిల్లా క్రీడాకారులు గతంలో కంటే మంచి ప్రతిభను చూపించి బాలుర జట్టు ప్రథమ స్థానం సాధించింది. బాలికల జట్టు కూడా 3వ స్థానం లో నిలిచింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి రమణ,అధ్యక్షులు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు శ్రీనివాస రావు,అసోసియేషన్ బాధ్యులు శ్రీనివాస రెడ్డి,పాశ, శరణప్ప జిల్లా అసోసియేషన్ బాధ్యుల నిరంతర ప్రోత్సాహం తో క్రీడాకారులు రాణించడం జరిగింది అన్నారు. సీనియర్ నేషనల్ ప్లేయర్స్ కిరణ్, వాసు, జలీల్, సంకల్ప వెల్ఫేర్ సభ్యులకు, జిల్లా క్రీడాకారులకు, క్రీడాభిమానులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-బెజ్జంకి

మండలంలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, గ్రామ పంచాయతీ కార్యలయాల్లో పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతం అలపించారు. అయా కార్యాలయాల సిబ్బంది, గ్రామస్తులు హజరయ్యారు.

ఏఎంసీ కార్యాలయం వద్ద..

మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ కార్యాలయం వద్ద ఏఎంసీ చైర్మెన్ పులి క్రిష్ణ జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం చైర్మెన్ పులి క్రిష్ణ అధ్వర్యంలో పాలకవర్గం సర్వ సభ్య సమావేశం నిర్వహించి మార్కెట్ యార్డ్‌లో నెలకొన్న సమస్యలపై సమీక్ష నిర్వహించారు. వైస్ చైర్మెన్ చిలివేరు శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద..

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతం అలపించారు. మండల నాయకులు, అనుబంధ కమిటీల నాయకులు, కార్యకర్తలు హజరయ్యారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

పేద బడుగు బలహీన వర్గాల కోసం సీఎం రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాదగిరి, సీనియర్ నాయకులు రామ గౌడ్ అన్నారు. మంగళవారం అక్కారం గ్రామానికి చెందిన దాకూరి బాలకృష్ణకు రూ .27 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్కారం గ్రామనికి చెందిన డాకూరి బాలకృష్ణకు ఇటీవల అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరారన్నారు. వారికి వైద్య ఖర్చులు అధికమవడంతో సీఎంఆర్ఎఫ్ సహాయం కోసం అర్జీ పెట్టుకున్నారన్నారు. బాలకృష్ణకు ఆసుపత్రి వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 27 వేలు మంజూరయ్యాయని పేర్కొన్నారు. వారికి చెక్కును అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలుగిరిపల్లె నరసింహులు, సంఘ బాబు, సత్యనారయణ, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సిద్దిపేట
బుధవారం | 18 సెప్టెంబర్ 2024 | www.navatelangana.com

గౌతోజిగుడ నిందితులను అరెస్ట్ చేయాలి



- డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి

నవతెలంగాణ- గజ్వేల్

మనోహరబాద్ మండల్ గౌతోజిగుడలో దళిత కుటుంబాన్ని సామాజిక బహిష్కరణ చేసిన నిందితులను వెంటనె అరెస్ట్ చేయాలని డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి డమాండ్ చేశారు. మంగళవారం గజ్వేల్ లో స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ గత వారం రోజుల క్రితం దళిత కుటుంబాన్ని సామాజిక బహిష్కరణ చేసిన నిందితులపై కేసు నమోదు చేయాలని చెప్పారు.డీబీఎఫ్, అంబేద్కర్ విద్యార్థి సంఘం, మానవ హక్కుల సంఘం చేసిన పోరాటం ఫలితంగా అతికష్టం మిద పోలిసులు నిందుతులపై కేసు అట్రాసిటి కేసు నమోదు చేసి కొత్తగా వచ్చిన భారతీయ న్యాయ సంహిత ప్రకారం కేసు నమోదు చేయలేదన్నారు. అత్యచార నిరొధక చట్టం ప్రకారం విచారణ జరిపి నిందితులను అరెస్ట్ చేయాలి కాని వరసుగా సెలవు దినాల దృష్ట్య వారిని అరెస్ట్ చేసే అవాకశమున్న నిందితులు పారారిలో ఉన్నరని ఇంతవరకు అరెస్ట్ చేయకపొవటం అనేది ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరొధక చట్టాన్ని ఉల్లంఘించడమే అవుతుంది.వెంటనే నిందితులను అరెస్టు చేసి బాధితులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో మైసయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల ఐలమ్మ స్ఫూర్తి మరువలేనిది

- సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి ఎల్లం



నవతెలంగాణ- మిరుదొడ్డి

చిట్యాల ఐలమ్మ స్ఫూర్తి తెలంగాణ రాష్ట్రానికి మరువలేనిదని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎల్లామన్నారు. మంగళవారం అక్బర్పేట భూంపల్లి మండల కేంద్రంలో సహకరి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయిధ పోరులో పోరాడు చేసిన నాయకురాలు ఐలమ్మన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ అక్బర్పేట్ భూంపల్లి మండల కన్వీనర్ లింగంపేట ఎల్లం, రైతు కూలీ సంఘం మండల అధ్యక్షులు కుమ్మరి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు కూతురు స్వామి, సీఐటీయూ అక్బర్పేట్ గ్రామ శాఖ అధ్యక్షులు ధర్మారం శేఖర్, భూంపల్లి సీఐటీయూ అధ్యక్షులు కుమ్మరి ఎల్లం, ఉపాధ్యక్షులు తోటయ్య ప్రధాన కార్యదర్శి ఉస్కె వేణు, సీనియర్ నాయకులు స్వామి, కోశాధికారి, కార్మికులు, తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

కాంగ్రెస్ పార్టీని కార్యకర్తలు అందుకే వీడుతున్నారు

- సీపీఐ(ఎం)చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్లబండి నాగరాజు

నవతెలంగాణ-చేర్యాల

కాంగ్రెస్ పార్టీలో ఎవరు ఉన్నారో ఎవరు లేరో తెలియని విధంగా వ్యవహరిస్తున్నందువల్లనే కాంగ్రెస్ పార్టీని ఆ పార్టీ కార్యకర్తలు వీడుతున్నారని సీపీఐ(ఎం) చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్లబండి నాగరాజు అన్నారు. చేర్యాల పట్టణ కేంద్రంలో మంగళవారం ఆ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో నాగరాజు మాట్లాడుతూ సోమవారం చేర్యాల పట్టణానికి చెందిన బుట్టి చందు కాంగ్రెస్ పార్టీని వీడి సీపీఐ(ఎం) పార్టీలో చేరితే ఆయనకు మా పార్టీకి ఎలాంటి సంబంధం లేదని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మంచాల చిరంజీవులు ప్రకటన చేయడం తెలివి తక్కువ తనానికి నిదర్శనమన్నారు. 2023 నవంబర్ 24 న కాంగ్రెస్ పార్టీలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కండువా కప్పి పార్టీలో చేర్చుకొని ప్రకటనలు చేశారని, ఈ విషయం కూడా తెలవనంత అజ్ఞానంలో కాంగ్రెస్ నాయకులు ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తలకు రక్షణ లేకనే ఆ పార్టీని వీడి ఇతర పార్టీలోకి చేరుతున్నారని, కనీసం కార్యకర్తలకు గుర్తింపు లేదని ఈ ప్రకటన ద్వారా రుజువు అవుతుందని అన్నారు. ఇప్పటికైనా చేసిన ప్రకటనను వెనక్కి తీసుకోవాలని లేకపోతే ప్రజలే కాంగ్రెస్ పార్టీ నాయకులకు బుద్ధి చెప్తారన్నారు. ఈ సమావేశంలో పోలోజు శ్రీహరి, బండకింది అరుణకుమార్,ఏ.నర్సిరెడ్డి, రాళ్లబండి భాస్కర్,పాల్గొన్నారు.

రైతులకు పారదర్శక సేవలందించాలి

- ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని అధికారులు ఆకస్మిక తనిఖీ
- డీసీవో నాగేశ్వరరావు



నవతెలంగాణ-ములుగు

సహకార సంఘాల్లో రైతులకు పారదర్శకంగా సేవలందించాలని జిల్లా సహకార అధికారి నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన ములుగులో ప్రాథమిక వ్యవసాయ సహకార పరిమిత సంఘాన్ని సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్టర్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఏసిఎస్ ఆధ్వర్యంలో కామన్ సర్వీస్ సెంటర్స్‌ను ఏర్పాటుచేసి రైతులకు ఈ గవర్నెన్స్ సేవలందించాలని సూచించారు. రైతులకు స్వల్ప వ్యవధిలో రుణాల అందించాలని సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంటసీనియర్ ఇన్స్పెక్టర్యాదగిరి. పిఏసిఎస్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి రమేష్ బాబు సిబ్బంది అశోక్, స్వరూప ఉన్నారు

ప్రధానమంత్రి జన్మదినం సందర్భంగా పండ్ల పంపిణీ



నవతెలంగాణ- రాయపోల్

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేయడం జరిగిందని బీజేపీ మండల అధ్యక్షులు రాజాగారి రాజా గౌడ్ అన్నారు. మంగళవారం రాయపోల్ మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి జన్మదిన సందర్భంగా పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ కీర్తి ప్రతిష్టలు ప్రపంచ స్థాయిలో నిలపడంలో మోడీ ఘనత ఎంతో ఉందన్నారు. దేశాన్ని మూడవ ఆర్థిక దేశంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ప్రధానమంత్రి ఆయురారోగ్యాలతో ఉండి దేశానికి మరింత సేవ అందించాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ మహారాజ్, సూపర్వైజర్ శ్రీనివాస్, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి రవీందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రాజిరెడ్డి, మాజీ మండలాధ్యక్షులు వెంకట్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు నరేష్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి నీల స్వామి, ఓబీసీ మండల అధ్యక్షులు నామసాని స్వామి, మైనార్టీ మండల అధ్యక్షులు షాదుల్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు నర్సింలు, బీజేవైఎం మండల అధ్యక్షుడు సుఖేందర్ రెడ్డి, నాయకులు, ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధ భరించలేక ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ-మద్దూరు

కూతురు పెళ్లి కోసం చేసిన అప్పులు తీర్చలేక జీవితంపై విరక్తి చెంది ఓ వ్యక్తి ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొని మృతి చెందిన సంఘటన మండలంలోని లద్నూర్ గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. మద్దూరు ఎస్సై షేక్ మహబూబ్, తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కర్రే నర్సాయ్య, (50) అనే వ్యక్తి కి ముగ్గురులో ఉన్నారు. ఇద్దరు కూతుర్లు వివాహం కాగా తన చిన్న కూతురు. వివాహానికి ఇంటిపై 3.5లక్షల ఫైనాన్స్ తీసుకున్నాడని. అలాగే గ్రామంలో కొన్ని అప్పులు చేశాడని ఆయన తెలిపారు. అప్పులు తీర్చలేక జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొని మృతి చెందినట్లు .మృతుని భార్య కనకవ్వ, ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతునికి ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

తొగుట అమరవీరులకు ఘన నివాళి



నవతెలంగాణ-తొగుట

రజాకార్లకు వ్యతిరేకంగా చేసిన పోరాటాల నుంచి నేటి తరం స్ఫూర్తి పొందాలని అంబేద్కర్ సమతా యూత్ అధ్యక్షుడు భాను చందర్ అన్నారు. మంగళవారం మండలంలోని వెంకట్రావు పేట అంబెద్కర్ విగ్రహం వద్ద చిట్యాల ఐలమ్మ, కొమురం భీం చిత్ర పాటలకు నివాలర్పించారు. అనంతరం మాట్లాడుతూ నిజాం నిరంకుశ, రాచరిక పాలన నుంచి విముక్తి, భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాటం చేసిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరవీరులకు అంబేద్కర్ సమతా యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళి అర్పించామన్నారు. దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, కొమురం భీమ్, షేక్ బందగి మొదలైన వీరుల త్యాగాలను స్మరించుకున్నామని తెలిపారు. దొరలు, భూస్వాములు, జమీందార్లు, రజాకార్లకు వ్యతి రేకంగా చేసిన పోరాటాల నుంచి నేటి తరం స్ఫూర్తి పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సమతా యూత్ సభ్యులు, నందు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యురాలు బాలలక్ష్మికి సన్మానం



నవతెలంగాణ-మద్దూరు

రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యురాలుగా నియమి తులైన బాల లక్ష్మి మంగళ వారం దూళ్మిట్ట మండలంలోని బైరాన్ పల్లి గ్రామానికి రావడంతో దూళ్మిట్ట తహసీల్దార్ మధుసూదన్ ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా మద్దూరు, వల్లంపట్ల, గ్రామాలలో బాలలక్ష్మిని మాజీ సర్పంచ్ ఆలేటి రజిత యాదగిరి, మండల కార్యదర్శి బూరుగు శంకర్ ,మహిళా మండల అధ్యక్షురాలు గుండెగోని లలిత మల్లేశం, మద్దూరు గ్రామ శాఖ అధ్యక్షుడు ఎఫ్ఎం షౌకత్ అలీ, నాయకులు గొట్టే పరమేశ్వర్, బోయిని రాంబాబు, ఘనంగా సన్మానం చేశారు.

గ్రామపంచాయతీ ఎన్నికల పై సమావేశం

నవతెలంగాణ-వర్గల్

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ ఎన్నికల ఓటర్ జాబితాలను ఏర్పాటు చేసి గ్రామపంచాయితీల వద్ద, మండల కార్యాలయాలలో ప్రదర్శించామని. ఓటర్ జాబితాపై ఎలాంటి అభ్యంత్రాలు ఉన్న స్థానిక పంచాయితీ కార్యదర్శులకు, అధికారులకు తెలపవల్సిందిగా ఎంపీడీఓ విజయ లక్ష్మి కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువారం 11 గంటలకు ఎంపీడీఓ కార్యాలయంలో ఓటర్ జాబిత అభ్యంతరాలపై సమావేశం నిర్వహిస్తామని అన్నారు. పంచాయితీ కార్యదర్శులు, వివిధ పార్టీల అధ్యక్షులు, సమావేశానికి హాజరు కావాలని కోరారు.

కార్మికులందరికీ కనీస వేతనం రూ.26 వేలు నిర్ణయించాలి

- నాన్ పర్మినెంట్ కార్మికులను పర్మినెంట్ చేయాలి
- ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలి
- 28న కలెక్టరేట్ ముట్టడి జయప్రదం చేయండి
- సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య



నవతెలంగాణ-జగదేవపూర్

జిల్లాలో కనీస వేతనం రూ.26 వేలు నిర్ణయించి, నాన్ పర్మినెంట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఈఎస్ఐ, పీఎఫ్ చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని 28న జరుగు ఛలో కలెక్టరేట్ కార్యాలయం జయప్రదం చేయాలని సీఐటీయూసిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య కార్మికులకు పిలుపునిచ్చారు. జగదేవ్పూర్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో గ్రామపంచాయతీ కార్మికులకు మూడు నుంచి ఐదు నెలల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులను పట్టించుకోవడంలేదని అన్నారు. ప్రభుత్వ, ప్రయివేట్ రంగంలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ లో పనిచేస్తున్న కార్మికులందరికీ కనీస వేతనం రూ.26 వేలు నిర్ణయించాలని, కార్మికులందరికీ ఎనిమిది గంటల పని విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. 20 ఏళ్లు దాటిన కార్మికులను పర్మినెంట్ చేయడం లేదని అన్నారు. పెరుగుతున్న ధరలతో కార్మికుల కుటుంబాలు తీవ్రమైన ఆందోళన ఎదుర్కొంటున్నయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కనీస వేతనాలు రూ.26 వేలు సవరించకుండా కేవలం బేసిక్ వీడియో కలిపి కనీస వేతనంగా రూ.12 వేలు నిర్ణయించి డ్రాఫ్ట్ నోటిఫికేషన్ విడుదల చేసిందని విమర్శించారు ప్రభుత్వం కనీస వేతనాల సలహా మండలి లేకుండానే డాక్టర్ అక్రాయిడ్ ఫార్ములా పాటించకుండా, 1952 లో జరిగిన 15వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ నిర్ణయించిన విధానం లేకుండ డ్రాఫ్ట్ నోటిఫికేషన్ విడుదల చేసిందని విమర్శించారు. జిల్లాలో పరిశ్రమలు కనీస వేతనాలు అమలు చేయడం లేదని, 12 గంటల పని విధానం అమలు చేస్తూ కార్మికులను పాల్పడుతుందని చట్టబద్ధ సౌకర్యాలు అమలుచుకోవడం లేదని అన్నారు. పరిశ్రమ యజమానియాలు తీవ్రమైన శ్రమ దోపిడీకి పాల్పడడం జరుగుతుందని అన్నారు. 28న జరిగే కలెక్టరేట్ ముట్టడిలో కార్మికులను పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు నర్సింలు యాదగిరి బిక్షపతి పాల్గొన్నారు.

అమరుల త్యాగాలను రూపుమాపాలని బీజేపీ కుట్ర

- ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కమ్యూనిస్టులుగా పని చేద్దాం.
- సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

దేశాన్ని పాలిస్తున్న బీజేపీ ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను నేటి తరాలకు అందించకుండా అడ్డుపడుతూ అమరుల త్యాగాల రూపుమాపాలని కుట్రలు చేస్తున్నారని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్ విమర్శించారు. మంగళవారం తెలంగాణ సాయుధ పోరాట 76వ వారోత్సవాల్లో భాగంగా మండలంలోని పొతారం (ఎస్) గ్రామానికి చెందిన తెలంగాణ సాయుధ పోరాట యోధులు అమరజీవులు వంగపెల్లి సోమరాజం స్మారక స్థూపానికి, పట్టణంలోని పొగుల మల్లేశం, కమ్యూనిస్టు సావుల ఎల్లయ్య,అనభేరి సింగిరెడ్డి అమరుల భవన్‌లో వరుకొలు నర్సన్న స్మారక స్థూపలు చిత్రా పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం హుస్నాబాద్ పట్టణంలో సీపీఐ కార్యాలయం వద్ద జాతీయ పతాకం,అరుణ పతాకాన్ని గడిపె మల్లేశ్ ఆవిష్కరించారు. అనంతరం గడిపె మల్లేశ్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం సీపీఐ కార్యకర్తలు సైనికుల వలేపని చేసి అన్యాయాన్ని ఎదిరించేందుకు గుండె ధైర్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అప్పుడే ప్రజలకు న్యాయం జరిగినప్పుడే తెలంగాణ సాయుధ పోరాట యోధులకు నిజమైన ఘన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అయిలేని సంజీవరెడ్డి, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మండల ఉపాధ్యక్షులు జంగ విజయ, పట్టణ అధ్యక్షులు కాల్వల ఎల్లయ్య, సీపీఐ మండల నాయకులు , తెలంగాణ సాయుధ పోరాట యోధుల కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.

రాజ్యాంగంలోని అంశాలు పేదలకు చేరవేయడంలో అధికారులు అలసత్వం



నవతెలంగాణ-సిద్దిపేట

పేద ప్రజల కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన అనేక అంశాలను ప్రజలకు చేరవేయడంలో అధికారులు అలసత్వం వహిస్తున్నారని జిల్లా వినియోగదారుల ఫోరం జిల్లా అధ్యక్షులు కుంభాల రవి, వైస్ ప్రెసిడెంట్ గుర్రాల శ్రీనివాస్ అన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో జిల్లా వినియోగదారుల ఫోరం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల చివరి వారంలో దుబ్బాకలో వినియోగదారుల ఫోరం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. మార్కెట్లో లభ్యమవుతున్న అనేక వస్తువుల వల్ల ప్రజలకు ఇబ్బందులు గురవుతున్నాయని, కానీ ఎవరికి, ఎక్కడ కంప్లైంట్ చేయాలో ప్రజలకు తెలియడం లేదు అన్నారు. అందుకోసమే వినియోగ దారులకు అవగాహన కల్పించేందుకు దుబ్బాక పట్టణ కేంద్రంలో అవగాహన కార్యక్రమం చేపడతామని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో అన్ని విభాగాల అధికారులు, ప్రజలు, వినియోగదారుల ఫోరం సభ్యులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ అజయ్ కుమార్, జాయింట్ సెక్రటరీ ఎండి రెహానా బేగం, ఈసి మెంబర్ పర్శరాములు, లాలయ్య పాల్గొన్నారు.

బైరాన్‌పల్లి అమరవీరుల స్ఫూర్తితో తెలంగాణ ఉద్యమంలో కొట్లాడా..

- బీసీ కమిషన్ సభ్యురాలు బాలలక్ష్మి



నవతెలంగాణ-మద్దూరు

తెలంగాణ ఉద్యమంలో బైరాన్ పల్లి అమరవీరుల స్ఫూర్తితోనే ఉద్యమంలో పాల్గొన్నానని వారి త్యాగాలు ఎన్నడూ మరిచిపోలేనివని, బీసీ కమిషన్ సభ్యురాలు బాల లక్ష్మి అన్నారు. మంగళవారం దూళ్మిట్ట మండలంలోని బైరాన్ పల్లి బురుజు అమరవీరుల స్థూపాల వద్ద అమరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ అనేక పోరాటాలకు బైరాన్ పల్లి అమరవీరుల సాయుధ పోరాటం ఒక స్ఫూర్తిదాయకమని ఆమె అన్నారు. తెలంగాణ ఉద్యమంలో తను ఎంతగానో కొట్లాడాలని తన కష్టానికి ఈ రోజు ఈ పదవి దక్కిందని ఆమె తెలిపారు.బైరాన్ పల్లి అమరవీరుల ఆశయాలను కొనసాగించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం గౌడ్, మాజీ జడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి, మాజీ సర్పంచులు బండి శ్రీనివాస్ గౌడ్, కూకట్ల బాలరాజు యాదవ్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం వరద బాధితులకు విద్యార్థుల తల్లిదండ్రుల చేయూత

- విద్యాసంస్థల కరస్పాండెంట్ గోపు ఇన్నారెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

ఖమ్మం వరద బాధితుల కోసం చేయి చేయి కలిపి తోచిన సహాయాన్ని అందజేస్తున్నామని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ సెయింట్ మేరీస్ విద్యానికేతన్ హై స్కూల్ కరస్పాండెంట్ గోపు ఇన్నారెడ్డి అన్నారు. మంగళవారం వరద బాధితుల కోసం పోగుచేసిన నగదు సరుకులతో వెళుతున్న వాహనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని సెయింట్ మేరీస్ విద్యానికేతన్ హై స్కూల్ ప్రజ్ఞాపూర్ లోని ఎస్ఎస్‌సి, సీబీఎస్ఈ కి చెందిన తల్లిదండ్రులు వరద బాధితుల కోసం చేయి చేయి కలిపారన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, యాజమాన్యం అకాల వర్షాలతో నష్టపోయిన ఖమ్మం జిల్లాలోని ప్రజలకు తమ వంతు సహాయంగా నడుం బిగించడం సంతోషకరమన్నారు. వారికి సహాయంగా 46 క్వింటాల్స్ బియ్యం,102 బ్యాగుల బట్టలు, సబ్బులు, పప్పులు, టూత్ పేస్టులు,, మినరల్ వాటర్ బాటిల్స్, చింతపండు,రూ.2 లక్షల నగదు సమకూర్చమన్నారు. ఇవన్నీ ఖమ్మం జిల్లాకు వాహనంలో పంపించడం జరిగిందని, సహాయం అందించిన తల్లిదండ్రులకు, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు పాఠశాల కరస్పాండెంట్ గోపు ఇన్నా రెడ్డి గారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ థామస్ రెడ్డి, ప్రిన్సిపల్స్ విజయపాల్ రెడ్డి, కాటరాయప్ప, ఉపాధ్యాయులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులోకి ఆర్టీసీ క్యూఆర్ కోడ్

- గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపో మేనేజర్ జీవీఎన్ఎస్ పవన్



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

ఆర్టీసీలో రోజురోజుకు అత్యాధునిక టెక్నాలజీ పెరగడంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ డిపో మేనేజర్ జీవీఎస్ఎస్ పవన్ అన్నారు. మంగళవారం ఆర్టీసీ క్యూఆర్ కోడ్ అందుబాటు లోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపోల పరిధిలోని పట్టణ పరిసర ప్రాంత ప్రయాణికులకు తెలంగాణ ఆర్టీసీ శుభవార్త తెచ్చిందన్నారు. గత మూడేళ్ళుగా ఆర్టీసీ రోజు రోజుకు ఆధునికతను అందిపుచ్చుకుంటోదన్న విషయం మీకు తెలిసిందేనని పేర్కొన్నారు. ఇప్పటికే సాంకేతిక ఆధారంగా సీట్ల రిజర్వేషన్లు, వివిధ సందర్భాల్లో డిజిటల్ లావాదేవీలను విజయవంతంగా నిర్వహిస్తుందన్నారు. క్యూఆర్ కోడ్ సాయంతో ఉన్నచోట నుంచే ఆర్టీసీ సేవలు పొందడానికి వీలవుతుందన్నారు. పదిరకాల యాప్‌లు ఒకే చోట ఉంటాయని, మెయిల్ ఐడి, పాస్ వర్డ్ సాయంతో ఒకసారి మన వివరాలను పొందుపరిస్తే ఎప్పుడైనా వినియోగించు కోవడం సులభతరం అవుతుందన్నారు. కొత్త క్యూఆర్ కోడ్ గురించి ప్రజల్లో అవగాహన కల్పిస్తామని ఒక్క స్కాన్ తో సేవలన్నీ చేతిలోకి వస్తాయన్నారు. ప్రయాణికులు ఈ యాప్స్ సమాచారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిపో సిబ్బంది, ఉన్నారు.

మొక్కలు నాటిన ఎంపీడీవో



నవతెలంగాణ-మద్దూరు

స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా మండలంలోని మద్దూరు, రేబర్తి, వల్లంపట్ల, గ్రామాల్లో మొక్కలు నాటినట్లు ఎంపీడీవో రామ్మోహన్, మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు గద్ద వెంకటేశ్వర్లు, మాధవ్ జాదవ్, తదితరులు పాల్గొన్నారు.

దిక్సూచి....



పీడిత తాడిత వర్గాల బంధు
కర దు గట్టిన కమ్యునిజం సింధు
ఆదర్శాలకు అనునిత్యం బంధు
ఆఖరి వరకు అదే తోవ లో నడిచిం దు
పార్లమెంటులో పలు సమస్యల గళం
ప్రభుత కు తానెప్పుడూ గరళం
రాజకీయాలకు స స్నేహ నిర్వచనం
ఆరేష్ న్లో ఆయనది ప్రత్యేక వచనం
నిగర్విగా నిలిచిన రూపం
నిస్వార్థ రాజకీయ దీపం
ఆంగ్లం అయినా ఆంధ్రంబు అయినా
సునామీనీ తలపించె లా
ఆదర్శ పార్టీ కి అతను ఓ నారీ
ఆకాశమంత భావాల ఏచూరీ
పక్క వాళ్లపై భా షణం ఎప్పుడూ అచి..తూచి
అన్ని రాజకీయ పార్టీలకు అతనో దిక్సూచి...

ఎం.ఆర్.మూర్తి
కవి,రచయిత
చేర్యాల

నవతెలంగాణ-చేర్యాల

కేసీఆర్ బిక్ష వలనే రేవంత్ రెడ్డి సీఎం అయ్యాడు

- హైడ్రా హంగామాతో అమలు కానీ ఆరు గ్యారెంటీలు.
- సమస్యలు పక్కదారి పట్టించడానికి రోజుకో డ్రామా ఆడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం.
- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ- రాయపోల్

బీఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బిక్ష వలనే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారని సుదీర్ఘ పోరాటాల ద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ వల్లనే నేడు ముఖ్యమంత్రి కుర్చీలో రేవంత్ రెడ్డి కూర్చున్నాడని, 6 గ్యారంటీలు పక్కదారి పట్టించడానికి హైడ్రా హంగామా సృష్టించారని గ్రామాలలో సమస్యలను గాలికి వదిలేసి రేవంత్ రెడ్డి రోజుకో డ్రామా ఆడుతున్నారని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం రాయపోల్ మండలం ఎల్కల్ గ్రామంలో అనంతపద్మనాభ స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతపద్మనాభ స్వామి ఆశీస్సులతో దుబ్బాక నియోజకవర్గంలో ప్రజలందరూ సుఖ సంతోషంగా ఉండాలని, ప్రజలందరూ పాడి పంటలతో ఆనందంగా ఉండాలని స్వామివారి కృప ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలని కోరుకున్నామన్నారు.అనంతరం విలేకరులతో మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గంలో అనేక సమస్యలు ఉన్నాయని సమస్యలు తెరమీదకి రాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోజుకో డ్రామాలు ఆడుతున్నారని రాష్ట్ర సచివాలయంలో రాజీవ్ గాంధీ విగ్రహం ప్రతిష్టించి తెలంగాణ తల్లిని విస్మరించారు. కెసిఆర్ 14 యేండ్ల పోరాట ఫలితంగానే రాష్ట్రం సాధించుకున్నాం. కెసిఆర్ వల్లనే రేవంత్ రెడ్డి సీఎం అయ్యారని ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, సోనియా గాంధీ వల్ల కాదన్నారు. గ్రామాలలో రోడ్లు చాలా అధ్వానంగా ఉన్నాయని గ్రామ పంచాయతీలలో నిధులు లేక పారిశుద్ధ్యం ఎక్కడికక్కడ అస్తవ్యస్తంగా ఉందన్నారు. రాయపోల్ మండలంలో రోడ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయని ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. నేడు డీడీలు చెల్లించినగానీ ఒక్క ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేయలేని పరిస్థితి కాంగ్రెస్ పాలనలో ఉందన్నారు. రైతు రుణమాఫీ పూర్తి చేయకుండానే మాట తప్పుతున్నారు. సెప్టెంబర్ 17 హైదరాబాద్ విమోచన దినం సందర్భంగా ప్రజా పాలన దినోత్సవం నిర్వహిస్తున్నారు. .ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ, పీఏసీఎస్ చైర్మెన్ వెంకటరెడ్డి, మాజీ జెడ్పీటీసీలు లింగాయపల్లి యాదగిరి, అర్జున్ రెడ్డి, అనంత పద్మనాభ స్వామి ఆలయ కమిటీ చైర్మెన్ రామకృష్ణారెడ్డి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

జీపీపీ ఆర్టీసీ డిపో జేఏసీ కార్మిక చైర్మెన్‌గా జక్కుల నర్సింలు

- కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తా.
- ఆర్టీసీ జేఏసీ చైర్మెన్ జక్కుల నర్సింలు



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

పార్టీలకు అతీతంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ డిపో జేఏసీ కమిటీని ఏర్పాటు చేసుకున్నట్లు కమిటీ చైర్మెన్ జక్కుల నరసింహులు పేర్కొన్నారు. మంగళవారం నూతనంగా ఆర్టీసీ జేఏసీ కార్మిక సంఘం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా కార్మికుల సమస్యలపై పోరాటం చేసేందుకే సంఘం ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి ఆర్టీసీ ని ప్రభుత్వంలో విలీనం చేయాలని కార్మికులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం గుర్తించి ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ డిపోలో కార్మికులు పార్టీలకు సంఘాలకు అతీతంగా నూతనంగా జేఏసీ సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నమన్నారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజ్ఞాపూర్ జీపీపీ డిపో జేఏసీ ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్‌గా శంకర్, కన్వీనర్‌గా రాజయ్య, కో కన్వీనర్‌గా పద్మ,ప్రచార కార్యదర్శిగా నాగరాజు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా బీఆర్ రెడ్డి, కోశాధికారిగా నరేందర్, ముఖ్య సలహాదారులుగా అంబదాస్ ఎల్లాగౌడ్, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్న మన్నారు.

చిరుధాన్యాలు, ఆకుకూరలతో సంపూర్ణ పోషకాహారం

- ఏసీడీపీఓ ఛాయాదేవి



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

చిరుధాన్యాలు సహజ సిద్ధంగా లభించే ఆకుకూరలు తీసుకోవడం వలన శరీరానికి కావలసిన సంపూర్ణ పోషకాహారాలు అందుతాయని ఐసీడీఎస్, ఏసీడీపీఓ ఛాయాదేవి అన్నారు. మంగళవారం సిద్దిపేట అర్బన్ మండలం తడకపల్లి లో సెక్టార్ లేవల్ పోషణ మాస ఉత్సవ కార్యక్రమంలో పాల్గొని ఆమె మాట్లాడారు. అంగన్వాడీ టీచర్స్ బాలింతలకు, గర్భవతులకు పోషణ ఆహారంపై, తీసుకోవలసిన జాగ్రత్తలపై, చిరుధాన్యాలు తీసుకుంటే కలిగే లాభాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. సహజ సిద్ధంగా లభించే ఆకుకూరలను తీసుకోవడం వలన శరీరానికి పౌష్టికాహారం అందుతుందని అన్నారు. వివిధ రకాల ఆకుకూరలతో చిరుధాన్యాలతో తయారుచేసిన పదార్థాలను అక్కడ ప్రదర్శించి తల్లులకు గర్భవతులకు అవగాహన కల్పించారు. అంగన్వాడీ కేంద్రంలో ఉండే పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ వసంత, ఏఎన్ఎం, అంగన్వాడీ టీచర్స్ కృష్ణవేణి ,నిర్మల పాల్గొన్నారు.

మాయమాటలతో రైతులను మోసం చేసిన కాంగ్రెస్ సర్కార్

- ఇచ్చిన మాట మరవడం సరికాదు



నవతెలంగాణ-మిరుదొడ్డి

రైతులకు మాయమాటలు చెప్పి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు తోట కమలాకర్ రెడ్డి, ఆ పార్టీ మండల అధ్యక్షుడు అంజిరెడ్డి అన్నారు. రుణమాఫీ చేస్తానని నేటికీ రెండు లక్ష రుణమాఫీ రైతులకు కాలేదని విమర్శించారు. మిరుదొడ్డి మండల కేంద్రంలో ఈనెల 18 న రైతులతో కలిసి ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి రుణమాఫీ కానీ రైతులు ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. విడుతలవారీగా ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినప్పటికీ, రెండు లక్షల పైన రుణాలు ఉన్న రైతులకు నేటికీ రుణమాఫీ చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. ప్రజా కోర్టులోనే కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పే విధంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని లేదంటే, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పోలీస్ రాజులు, బాలరాజు, పలువురు పాల్గొన్నారు.

బూరుగుపల్లి స్కూల్‌లో వాటర్ ఫిల్టర్ ఏర్పాటు

- ముఖ్యఅతిథిగా వంటేరు ప్రతాప్ రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

విద్యార్థులు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా ఉన్నత విద్యను అభ్యసించాలని బీఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్చార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. మంగళవారం గజ్వేల్ మండల పరిధిలోని బూరుగుపల్లి పాఠశాలలో వాటర్ ఫిల్టర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మరింత స్వచ్ఛమైన త్రాగునీరు అందించడానికి గ్రామ శాఖ అధ్యక్షులు సి.హెచ్ రాజుఆధ్వర్యంలో వాటర్ ఫిల్టర్ ను విద్యార్థుల సౌకర్యార్థం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వాటర్ ఫిల్టర్ ఏర్పాటు చేసినందుకు అభినందించారు . అనవసరమైన ఖర్చులతో డబ్బులను వృధా చేయకుండా ప్రతి పాఠశాలకు చేయుతనివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ అబ్దుల్, నాయకులు కిషోర్ ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాపిరెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఓజోన్ దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

నవతెలంగాణ-వర్గల్



మండలకేంద్రం లోని మహాత్మా జ్యోతిబాపూలే మహిళ డిగ్రీ కళాశాలలో మంగళవారం రోజున ఓజోన్ దినోత్సవం సందర్భంగా అధ్యాపకులు విద్యార్థులకు ఓజోన్ పొర పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ భాస్కర్ రావు, వైస్ ప్రిన్సిపాల్ గోవిందరావు ఓజోన్ పొర యొక్క ఆవశ్యకతను గురించి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఓజోన్ పొర రక్షణ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే ఓజోన్‌కు సంబంధించి సందేశాత్మక నాటిక ను విద్యార్థులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో రసాయన శాస్త్ర అధ్యాపకులు విద్య, జానకి, రాధ, వివిధ శాఖల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిజాం నిరంకుశ పాలనకు చరమగీతం

నవతెలంగాణ-తొగుట



నిజాం నిరంకుశ పాలనకు చరమగీతం పాడుతూ ప్రజాపాలనకు నాంది పలికిన కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయకులు, బూత్ అధ్యక్షులు పంది రాజు అన్నారు. మంగళవారం ప్రజాపాలన దినోత్సవ వేడుకలను మండలంలోని వెంకట్రావుపేట గ్రామం లో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ తల్లి, అంబేద్కర్ విగ్రహాలకు పుష్పాలంకరణ చేసి జాతీ య పతాకావిష్కరణ చేశారు. అనంతరం మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాల ను స్మరించుకున్నామని అన్నారు. కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు అనిల్, సీని యర్ నాయకులు,పాత్కుల వెంకటేశం, యువజననాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌గా బుచ్చిబాబు

నవతెలంగాణ-దుబ్బాక



సిద్దిపేట జిల్లా దుబ్బాక పురపాలిక పరిధిలోని లచ్చపేట మోడల్ స్కూల్ నూతన ప్రిన్సిపాల్‌గా సామలేటి బుచ్చిబాబు మంగళవారం బాధ్యతల్ని స్వీకరించారు. ఇరుకోడు నుంచి లచ్చపేటకు బదిలీపై విచ్చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ బుచ్చిబాబు కు ఉపాధ్యాయ బృందం ఘనస్వాగతం పలికారు. గతంలో ఇక్కడ ప్రిన్సిపాల్ గా పని చేసిన సుప్రియ రంగారెడ్డి జిల్లా ఆరుట్ల కు బదిలీ అయ్యారు.

మర్కుక్ తహసీల్దారుకు మాతృవియోగం

నవతెలంగాణ-మర్కుక్

మర్కుక్ తహసీల్దారుగా విధులు నిర్వహిస్తున్న ఆరిఫా మాతృమూర్తి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందింది మంగళవారం ఈ విషయం తెలుసుకున్న మర్కుక్ మాజీ సర్పంచ్ భాస్కర్ , రజక సంఘం మండల నాయకులు పాపొల్ల రాజు , జర్నలిస్టు జాలని యాదగిరి, కనకరాజులు తహసీల్దారు సొంత గ్రామమైన మహబూబాబాద్ జిల్లా ,డోర్నకల్ మండల పరిధిలోని గార్ల గ్రామంలో ఆమెను వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.

అన్నప్రసాద వితరణలో పాల్గొన్న అధికారులు

నవతెలంగాణ-దుబ్బాక

పట్టణ కేంద్రంలోని 15 వ వార్డులో శ్రీరామసేన యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక మండపం వద్ద మంగళవారం నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి దుబ్బాక మండల డిప్యూటీ తహశీల్దార్ సందీప్ కుమార్,ఆర్ఐ నరసింహారెడ్డి,ఎస్ఐ గంగరాజు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వీరిని వార్డు కౌన్సిలర్ పల్లె మీన రామస్వామి గౌడ్,యూత్ సభ్యులు శాలువాలతో సత్కరించారు.అంతకుముందు సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, యూత్ సభ్యులు,పలువురు పాల్గొన్నారు.

బీజేపీ అధ్వర్యంలో విమోచన దినోత్సవం

నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయం వద్ద బీజేపీ మండలాధ్యక్షుడు కొలిపాక రాజు అధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండల బీజేపీ శ్రేణులు పాల్గొన్నారు.

ఆదర్శ ప్రధానాచార్యులుగా ఖాలీధ శీరీన్

నవతెలంగాణ-బెజ్జంకి



మండల కేంద్రంలోని ఆదర్శ విద్యాలయ నూతన ప్రధానాచార్యులుగా ఖాలీధ శీరీన్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఘన స్వాగతం పలికి శాలువ కప్పి అహ్వానించారు. నూతన భోధన సిబ్బంది విధులకు హాజరైనట్టు ప్రధానాచార్యులు ఖాలీధ శీరీన్ తెలిపారు.

కార్తీక పౌండేషన్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ

నవతెలంగాణ-దుబ్బాక

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు, కత్తి కార్తీక పౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కార్తిక గౌడ్ ఆధ్వర్యంలో దుబ్బాక పట్టణంలోని కార్తీక గౌడ్ క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద మంగళవారం అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సోలిపేట సతీష్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారి వెంట మున్సిపల్ కౌన్సిలర్ బత్తుల స్వామి, పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలున్నారు.

తెలంగాణ విమోచనం పై కాంగ్రెస్ ద్వంద్వ నీతి

నవతెలంగాణ-సిద్దిపేట



తెలంగాణ విమోచన దినోత్సవంపై కాంగ్రెస్ ద్వంద నీతి ప్రదర్శిస్తుందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకొని మంగళవారం సిద్దిపేటలోని ఎన్ ఎస్ వి బ్లడ్ బ్యాంకులో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు నీలం దినేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ఎంపీ పాల్గొన్నారు. అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడు తూ విమోచన దినోత్సవాన్ని కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తే తెలంగాణలో ఎందుకు నిర్వహించడం లేదని ప్రశ్నించారు. తెలంగాణలో బిజెపి అధికారంలోకి రాగానే విమోచన దినం అధికారికంగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. విమోచన దినోత్సవం పేరు పెట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డికి భయమెందుకు అన్నారు. నాడు టీఆర్ఎస్, నేడు కాంగ్రెస్ ఎంఐఎం పార్టీకి భయపడి విమోచన దినోత్సవం జరపడం లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం 1200 మంది ఆత్మ బలిదనాలను అగౌరవ పరిచిందని ఆవేదన చెందారు. మిలాద్ ఉన్ నబీ కి శుభాకాంక్షలు తెలిపిన సిద్దిపేట ఎమ్మెల్యే లిబరేషన్ డే పై శుభాకాంక్షలు ఎందుకు తెలుపలేదో సమాధానం చెప్పాల న్నారు. ఓట్ల కోసం తప్ప హరీశ్ రావు కి తెలంగాణ ప్రజలపై ప్రేమ లేదని దుయ్యబట్టారు. కేటీఆర్ అధికారంలో ఉన్నప్పుడు తెలంగాణ తల్లి విగ్రహం ఎందుకు పెట్టలేదని, మళ్ళీ అధికారంలోకి వస్తే కేటీఆర్ వాళ్ళ నాన్న బొమ్మ పెట్టాలని ఆలోచన చేస్తున్నాడని ఎద్దేవా చేశారు. ప్రధాని జన్మదినం సందర్భంగా వారం రోజులు సేవ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షు డు గంగాడి మోహన్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విద్యాసా గర్, అంబటి బాలేష్ గౌడ్, నాయకులు, పాల్గొన్నారు.

భారత ప్రధాని జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-నంగునూరు

భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 74 వ జన్మ దినోత్సవం పురస్కరించుకుని మంగళవారం నంగునూరు మండలం లోని వివిధ గ్రామాల్లో వేడుకలు నిర్వహించారు. కేక్ ను కట్ చేసి స్వీట్లు ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పప్పు సురేందర్ రెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు వల్లపురెడ్డి రజనీకర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, జిల్లా నాయకులు, పాల్గొన్నారు.

నవతెలంగాణ-మిరుదొడ్డి

బీజేపీ మిరుదొడ్డి మండల పార్టీ అధ్యక్షుడు దేవరాజు ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా సీతారామచంద్ర స్వామి దేవాలయం లో మీరుదొడ్డి గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దేశంలో ఎన్నో ఏళ్లుగా ఉన్నటువంటి కాశ్మీర్ సమస్య 370 ఆర్టికల్ రద్దు చేయడం కావచ్చు, అలాగే కరోనా కష్ట కాలంలో నిరుపేదలే నా కుటుంబమని ఇప్పటివరకు గరీబ్ కళ్యాణ యోజన పథకం(ఉచిత బియ్యం) ప్రపంచ దేశాలలో భారతదేశానికి గుర్తింపు తీసుకొచ్చిన ఘనత నరేంద్ర మోడీ కి దక్కిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కానుగంటి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రోశయ్య, జిల్లా నాయకులు మొగుళ్ళ మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

దేశ హితమే తన అభిమతంగా పాలన

-బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గురువారెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్

దేశ హితమే తన అభిమానంగా సాగుతూ ప్రజాసంక్షేమ కోసం ప్రధాన మంత్రి నరేందర్ మోడీ కృషి చేస్తున్నానని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గురువారెడ్డి అన్నారు. మంగళవారం తెలంగాణ విమోచనదినం సందర్భంగా పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షాల నుంచి ఎన్ని విమర్శలు వచ్చినా పాలన ముందు సాగుతుందన్నారు. దేశ పూర్వ వైభవం కోసం మోడీ కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రామ్ రెడ్డి, రాములు, తదితరులు పాల్గొన్నారు.

పలు మండాలల్లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-మిరుదొడ్డి

మిరుదొడ్డి మండల వ్యాప్తంగా ప్రజా పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలతో పాటు పాఠశాలల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. మిరుదొడ్డి పోలీస్ స్టేషన్ పై ఎస్సై పరశురాం, తహసీల్దార్ కార్యాలయం వద్ద డిప్యూటీ తహసీల్దార్ వీరేష్, మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఎంపీడీవో గణేష్ రెడ్డి, మండల వనరుల కేంద్రం వద్ద ఎంఈఓ ప్రభుదాస్, వ్యవసాయ కార్యాలయం వద్ద ఏవో మల్లేశం త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం మీరుదొడ్డి మండలం లోని లింగుపల్లి గ్రామంలో మొక్కలు నాటి పర్యావరణాన్ని పరికించాలని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివో ఏ మహేష్ ఉపాధ్యాయుడు బాలకిషన్ అంగన్వాడి టీచర్ అనురాధ ఆశ వర్కర్ బాలమణి పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక

సెప్టెంబర్ 17 ను 'తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం' గా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సందర్భంగా మంగళవారం

సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణంలో ప్రజా పాలన వేడుకలను ప్రభుత్వ అధికారులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం, గాంధీ విగ్రహ చౌరస్తా వద్ద మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో వేలేటి భాస్కర శర్మ,ఎంఈఓ కార్యాలయం వద్ద ఎంఈఓ జోగు ప్రభుదాస్, ఐసీడీఎస్ కార్యాలయం వద్ద సీడీపీఓ ఎల్లయ్య, తహశీల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్వో నల్ల వెంకటరెడ్డి, పోలీస్ స్టేషన్‌లో సీఐ పీ.శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కళ్యాణం రమేష్ కుమార్, డీటీ సందీప్ కుమార్, ఆర్ఐ నరసింహారెడ్డి, నరేందర్, ఎస్ఐ వీ.గంగరాజు,మున్సిపల్ కౌన్సిలర్లు, మెప్మా సీఓ రేణుక,ఆయా శాఖల సిబ్బంది, పాల్గొన్నారు.

నవతెలంగాణ-కొండపాక

ప్రజా పాలన దినోత్సవాన్ని కొండపాక మండలంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఎగరవేశారు. గ్రామపంచాయతీల వద్ద స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ స్వభావం స్వచ్ఛ సంస్కారం అని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా పలుచోట్ల మొక్కలు నాటారు.

నవతెలంగాణ-మర్కుక్

ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మంగళవారం మండల కేంద్రమైన మర్కుక్‌లో ప్రభుత్వ కార్యాలయాల వద్ద, మండలంలోని 16 గ్రామ పంచాయతీల వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు.

నవతెలంగాణ-మద్దూరు

ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మద్దూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మేక మల్లేశం, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం గౌడ్, సినీ హీరో జై హింద్ గౌడ్, మండల ఉపాధ్యక్షుడు ముస్త్యాల మనోహర్, మండల ప్రధాన కార్యదర్శి ఉట్ల శ్రీధర్ రెడ్డి, కార్యదర్శి బూర్గు శంకర్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఎఫ్ఎం షౌకత్ అలీ, నాయకులు, తదితరులు హాజరయ్యారు.

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో మంగళవారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా అధికారులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. నంగునూరు మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ వద్ద గ్రామ పంచాయతీ కార్యదర్శి చంద్రకళ, గ్రంథాలయం వద్ద లైబ్రేరియన్ ఉమాపతి, మండల పరిషత్తు కార్యాలయం ఎదుట ఎంపీడీఓ బి.లక్ష్మప్ప, ఎమ్మార్వో కార్యాలయం ఎదుట తహశీల్దార్ జి. సరిత జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట

సెప్టెంబర్ 17 న ప్రజాపాలన దినోత్సవం నిర్వహించాలన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలమేరకు పురపాలక సంఘం కార్యాలయంలో చైర్ పర్సన్ కడవేర్గు మంజుల రాజనర్సు జాతీయ జెండా ఆవిష్కరించారు. తెలంగాణ తల్లి చిత్ర పటానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ అశ్రిత్ కుమార్, కౌన్సిలర్స్, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సిద్దిపేట ఐఎంఎల్ డిపోలో

సిద్దిపేట ఐఎంఎల్ డిపోలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఐఎంఎల్ డిపో మేనేజర్ జీలుగుల రామకృష్ణ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ ఐ వెన్నల, ఐఎంఎల్ డిపో, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ -ములుగు

ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని సిద్దిపేట జిల్లా ములుగు మండల కేంద్రమైన ములుగు గ్రామపంచాయతీ వద్ద పంచాయతీ కార్యదర్శి శోభ అధ్యక్షతన జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ సబిత, నాయకులు సలీం, నరసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కొండు నరసింహులు, కడపల్ల కృష్ణారెడ్డి, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణ కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాలలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో తహసీల్దార్ మహమ్మద్ సమీర్ హైమద్, పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఐ ఎల్. శ్రీను, మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప,వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వద్ద మార్కెట్ చైర్ పర్సన్ నల్లనాగుల శ్వేత- వెంకటాచారి, మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఇంచార్జి ఎంపీడీవో మహబూబ్ అలీ,కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాత బస్ స్టాండ్ వద్ద పార్టీ పట్టణ అధ్యక్షుడు మంచాల చిరంజీవులు తోపాటు గ్రామాలలో పంచాయతీ కార్యాలయాల వద్ద పంచాయతీ కార్యదర్శులు, జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్.నాగేందర్, పలువురు కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

సచివాలయంలో రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు సరికాదు

- రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ప్రతిష్టించినందుకు నిరసన
- తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించడాన్ని వ్యతిరేఖిస్తున్నామని గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అహ్మదీపూర్ గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా ప్రొపేసర్ జయ శంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం జాతీయ జెండా ఆవిష్కరించమన్నారు. తెలంగాణ తల్లి కోసం కేటాయించిన స్థానంలో కేవలం రాజకీయ దురుద్దేశంతో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టడం ఎంతవరకు సమంజసంమన్నారు. సచివాలయం లో రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు సరికాదని మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమానికి ఏమాత్రం సంబంధం లేని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని సచివాలయం లో ఏర్పాటు చేయడం పనికి మాలిన చర్య అన్నారు. వీలైతే మంచి కార్యక్రమలు చేసి ప్రజల మన్ననలు పొందాలన్నారు. కానీ ఇలాంటి విగ్రహాలతో తెలంగాణ రాష్ట్ర చరిత్రను, అస్తిత్వాన్ని మాసకబర్చే ప్రయత్నం చేస్తే మీకు ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు, మద్ది రాజిరెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్ చడా శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేశ్ గౌడ్, మాజీ కో అప్షన్ అహ్మద్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నిజామోద్దీన్, యువకులు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేర్యాల

సచివాలయం ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు పట్ల బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ మంగళవారం చేర్యాల మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ సచివాలయం ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడం తెలంగాణ అస్తిత్వాన్ని అవమానించడమేనని అన్నారు. ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ అస్థిత్వాన్ని దెబ్బతీసి, కేవలం రాజకీయ లబ్ది కోసం రాజీవ్‌గాంధీ విగ్రహం ఏర్పాటు చేశారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప, వైస్ చైర్మెన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, కౌన్సిలర్‌లు, పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు, ఏఎంసీ వైస్ చైర్మెన్ పుర్మ వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్‌వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట

తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ప్రతిష్టించడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్ రావు పిలుపు మేరకు సిద్దిపేట పట్టణ మెదక్ రోడ్‌లో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసినట్లు మున్సిపల్ మాజీ చైర్మెన్ కడవేరుగు రాజనర్సు, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొండం సంపత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు రాపెల్లి విటోభ, దాసరి శ్రీనివాస్ యాదవ్, వరాల సురేష్, తెలజీరు శ్రీనివాస్ యాదవ్, బీఆర్ ఎస్ నాయకులు రెడ్డి ప్రభాకర్ రెడ్డి, జంగిటి నర్సింలు, మహిళ నాయకురాలు అనిత రెడ్డి, అర్చన రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఆవిర్భావం తర్వాతే అభివృద్ధి, సంక్షేమం

- మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి.

నవతెలంగాణ-తొగుట

త్యాగాల చరితను మననం చేసుకుంటూ కొత్త చరితకు దారులు వేసుకుందామని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా మండలంలోని వెంకట్రావు పేట గ్రామ పార్టీ అధ్యక్షులు పులిగారి శివయ్యతో కలిసి జెండా పండుగలో పాల్గొని మాట్లాడారు. సెప్టెంబ ర్ 17, 1948లో హైదరాబాద్ రాష్ట్రానికి స్వాతంత్ర్యం సిద్ధించినప్పటికీ. ఆంధ్రలో విలీనం అయినప్పటి నుండి తెలంగాణ వివక్షకు గురైందన్నారు. కేసీఆర్ అలుపెరుగని పోరాటంతో, అమర వీరుల త్యాగల తోనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని పేర్కొన్నారు. 66 ఏళ్ల స్వతంత్ర భారతంలో తెలంగాణలో జరి గిన అభివృద్ధి అంతంత మాత్రమే నని, గుక్కెడు నీళ్ల, కరెంట్ కోసం, ఉపాధి కోసం అష్ట కష్టాలు పడ్డామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు పులిగారి శివ య్య, యూత్ అధ్యక్షులు ఎంగలి రాజు, నాయ కులు, పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటాం.

నవతెలంగాణ-తొగుట

ఆపదలో ఉన్న ప్రతి కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటామని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కాన్గల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్య కర్త స్వామి మృతి చెందగా వారి కుటుంబ సభ్యు లను పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదే శాల మేరకు రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దొమ్మాట స్వామి కుటుంబానికి పార్టీ పరంగా అన్ని విధాలు గా ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసి పిట్ల సతయ్య, కిసాన్ సెల్ మండల అధ్యక్షడు సిద్ధి శ్రీనాకర్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు లింగాల కృష్ణ, మండల ప్రధాన కార్య దర్శి చిక్కుడు ఉపలయ్య, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య రాముడికి దుబ్బాక చేనేత వస్త్రం

నవతెలంగాణ-దుబ్బాక

అయోధ్యలోని బాల రాముడికి చేతి మగ్గంపై నేసిన లెనిన్ ఫ్యాబ్రిక్ వస్త్రాన్ని అలంకరించారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపల్ కేంద్రంలోని "దుబ్బాక హ్యాండ్ లూమ్ ప్రొడ్యూసర్ కంపెనీ" వారు చేతి మగ్గాలపై తెలుపు వర్ణంలో నేసిన 15 మీటర్ల లెనిన్ ఫ్యాబ్రిక్ వస్త్రాన్ని సోమవారం బాల రాముడికి అలంకరించినట్లు హ్యాండ్లూమ్ ప్రొడ్యూసర్ కంపెనీ సీఈవో బోడ శ్రీనివాస్ తెలిపారు. గతంలో మూన్నెళ్ల కిందట కూడా వీరిచే నేయబడిన లెనిన్ ఫ్యాబ్రిక్ వస్త్రాలను బాలరాముడికి అలంకరించారు.

కానిస్టేబుల్ రమేష్‌కు ప్రశంసా పత్రం

నవతెలంగాణ-జహీరాబాద్



ఆర్టీసీ డిపోలో ఎంతో వినయంతో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ రమేష్‌కు ప్రశంసా పత్రాన్ని డీఎం కరీముల్లా మంగళ వారం అందించారు. మంగళవారం ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ అనంతరం జరిగిన కార్యక్రమంలో రమేష్‌కు ప్రసంశా పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్లు, కండక్టర్లు, డిపో సిబ్బంది పాల్గొన్నారు.

ఆపదలో ఉన్నవారికి సీఎంఆర్ఎఫ్ ఓ వరం

నవతెలంగాణ-జహీరాబాద్



ఆపదలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఓ వరం లాంటిదని ఎమ్మెల్యే మాణిక్యరావు అన్నారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో కోహిర్ మండలానికి చెందిన వివిధ గ్రామాలకు చెందిన 11మంది లబ్ధిదారులకు గాను రూ.3,73,000 విలువ గల చెక్కులను డీసీఎంఎస్ చైర్మెన్ శివకుమార్‌తో కలిసి మంగళవానం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షులు నర్సింలు ,సీనియర్ నాయకులు కలిం, మోళ్ళయ, రైజ్ తదితరులు పాల్గొన్నారు.

విశ్వకర్మ జయంతి వేడుకలు

నవతెలంగాణ -నంగునూరు

విశ్వకర్మ జయంతి పురస్కరించుకొని మంగళవారం నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పంచ వృత్తి కులాల జెండాను ఎగురవేసి పోతులూరి వీర బ్రహేంద్రస్వామి చిత్ర పటానికి పూలమాల వేసి ఉత్సవాలు నిర్వహించుకున్నారు. అనంతరం సంఘం అధ్యక్షుడు శ్రీనివాసాచారి మాట్లాడుతూ కులవృత్తులకు ఆధరణ కరువైనందున రాష్ట్ర ప్రభుత్వం చేతి వృత్తుల పని వారికి ఆర్థికంగా చేయూతనిచ్చి అదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మచారి. వెంకటేశ్వర్లు, రవి, కృష్ణ యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మర్కుక్

ఏ స్వార్థం లేకుండా సమాజానికి నిత్యం సేవ చేసిన వ్యక్తి విశ్వకర్మలు అని, రైతులకు కర్రు నాగలి పనిముట్లు తయారు చేసిన వారు విశ్వకర్మలు అని మర్కుక్ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు రాళ్ల బండి ఆంజనేయులు చారి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన మర్కుక్ లో విశ్వకర్మ జయంతి సందర్భంగా, మర్కుక్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ ఆవరణంలో విశ్వకర్మ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సృష్టికి మూలం విశ్వకర్మ, విశ్వకర్మ లేనిదే విశ్వంబు లేదన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం సభ్యులు రాళ్ల బండి వెంకటేష్ చారి, రాళ్ల బండి మహేష్ చారి,రాళ్ల బండి కనకాచారి, రాళ్ల బండిబ్రహ్మాచారి, తదితరులున్నారు.

నవతెలంగాణ-దుబ్బాక

విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని మంగళవారం దుబ్బాక పట్టణ కేంద్రంలో పట్టణ వడ్రంగి సంఘం ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు సుంకోజు ప్రవీణ్ కుమార్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

ఘనంగా గణేష్ నిమజ్జనోత్సవం

- గజ్వేల్‌లో రూ. 1.6 లక్షలు పలికిన గణేష్ లడ్డు
- గణపతి నిమజ్జనంలో పాల్గొన్న రామకోటి రామరాజు

నవతెలంగాణ -ములుగు

సిద్దిపేట జిల్లా ములుగు మండల కేంద్రమైన ములుగు గ్రామం బీసీ కాలనీలో తాజా మాజీ ఎంపీటీసీ హరిబాబు కుటుంబ సమేతంగా గణనాథునికి ప్రత్యేకమైన పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లంబోదరుని కృప ప్రజలకు ఎల్లవేళలా ఉండాలని ఆయురారోగ్యాలతో సంతోషంగా గడపాలని ఆయన అన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పట్టణ కేంద్రంలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో '18 వ వార్డు గణేష్ ఉత్సవ కమిటీ' ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక మండపం వద్ద సోమవారం గణేష్ నిమజ్జోత్సవ కార్యక్రమాన్ని సభ్యులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ వేడుకలకు మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి దంపతులు హాజరైనారు. వేలం పాటలో రూ. 15,116 కు లడ్డును దక్కించుకున్న చైర్ పర్సన్ దంపతులు ఆ లడ్డు ప్రసాదాన్ని వార్డు ప్రజలకు పంచిపెట్టారు.వారి వెంట ఉత్సవ కమిటీ సభ్యులు తుమ్మ భానుచందర్, గోనె మధుసూదన్ ,హార్డ్ వర్కర్ పండు పలువురున్నారు.

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో భరత్ నగర్ లో సిరి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ లడ్డు పాట ఒక లక్ష 60 వేలు పలికింది. సోమవారం రాత్రి గజ్వేల్ పట్టణానికి చెందిన మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బుక్క శ్రీనివాస్ లడ్డును దక్కించుకున్నారు. ప్రస్తుతానికి గజ్వేల్ పట్టణంలో ఇదే రికార్డు జరగ నిలిచిందని చెప్పాలి. బుక్క శ్రీనివాస్ మాట్లాడుతూ లడ్డును దక్కించుకోవడం సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. రానున్న కాలం మంచిగా జరగాలని భగవంతుని కోరుకున్నట్లు ఆయన చెప్పారు.

నవతెలంగాణ-గజ్వేల్

వినాయక నిమజ్జనం మంగళవారం హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ వద్ద భక్తుల కోలాహలం మధ్య అంగరంగ వైభవంగా నిమజ్జనం జరిగింది.ఈ నిమజ్జన కార్యక్రమంలో గజ్వేల్ కు చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 9 రోజుల పాటు భక్తి, శ్రద్దలతో పూజించామని, చాలా మంది భక్తులు నామ సంకీర్తనలు, భజనలతో గణపతిని చిన్న, పెద్ద తేడా లేకుండా గంగమ్మ చెంతకు నిమజ్జనానికి తీసుకురావడం సంతోషకరం అన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని రెండవ రోజు మంగళవారం వినాయక నిమజ్జనం కొనసాగుతుంది. కమిషనర్ గోల్కొండ నరసయ్య నేతృత్వంలో పాండవుల చెరువులో నిమజ్జనం కావలసిన ఏర్పాట్లను ఇప్పటికే చేశారు. మొదటి రోజు ప్రశాంతంగా కొన్ని వినాయకులు నిమజ్జనం గాక మంగళవారం మరికొన్ని వినాయకులు నిమజ్జనం అయ్యాయి. కాగా బుధవారం వినాయక నిమజ్జనం ముగిసే అవకాశం కనిపిస్తుంది. గజ్వేల్, ప్రజ్ఞాపూర్, సంగాపూర్, ముత్రాజ్పల్లి, రాజిరెడ్డిపల్లి, తదితర గ్రామాల్లో ఇంకా వినాయక మండపాలోనే వినాయకులు ఉన్నాయి. ఇవన్నీ బుధవారం నిమజ్జనం జరిగే అవకాశం ఉంటుందని గ్రామస్తులు అంటున్నారు.

ఫర్టిలైజర్ దుకాణాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

నవతెలంగాణ-జహీరాబాద్



ఫర్టిలైజర్ దుకాణాల యజమా నులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా.. నాణ్యతా ప్రమాణాల ను పాటించాలని ఏవో లావణ్య అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని మల్లికార్జున ఫర్టిలైజర్స్‌లో పెస్టిసైడ్స్ శాంపిల్స్‌ను మంగళవారం తీసుకున్నట్లు ఏఓ చెప్పారు. ఈ శాంపుల్స్‌ని హైదరాబాద్‌లోని మలక్‌పేట్‌లో గల పెస్టిసైడ్ టెస్టింగ్ లాబోరేటరీకి నాణ్యతా ప్రమాణాల నిర్ధారణ కోసం పంపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

భూమి కోసం తండ్రిని హతమార్చిన కొడుకు

నవతెలంగాణ-ఝరాసంగం



ఆస్తుల కోసం మానవత్వాన్ని మరిచి.. కన్నతండ్రినే కొడుకు హతమార్చాడు. ఈ దారుణ ఘటన సంగారెడ్డి జిల్లాలోని బర్దిపూర్ గ్రామంలో సోమవారం అర్ధరాత్రి జరిగింది. ఎస్ఐ నరేష్, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. బర్దిపూర్ గ్రామానికి చెందిన మారుతి(75)కి కుప్పనగర్ గ్రామ శివారులోని 137/3అ సర్వే నంబర్‌లో 0.35 గుంటల భూమి ఉన్నది. వాస్తవానికి ఈ భూమి పట్టా అయినప్పటికీ ధరణిలో ప్రభుత్వ భూమిగా నమోదు కావడంతో అమ్మడానికి, కొనడానికి వీల్లేకుండా పోయింది. అయితే మృతునికి నలుగురు కుమారులు, ఒక కుమార్తెలు ఉన్నారు. రెండో కుమారుడైన శ్రీనివాస్ గత మూడు నెలల నుంచి తన పేరు పై భూమిని చేయించాలని తండ్రిని భయభ్రాంతులకు గురిచేస్తున్నాడు. కాగా ధరణిలో ప్రభుత్వ భూమిగా నమోదు కావడంతో తానేం చేయలేని పరిస్థితి ఉన్నదని.. కొన్ని రోజులు ఓపిక పట్టమని కుమారుడికి మారుతి సూచించారు. ఈ క్రమంలోనే ప్రతిరోజు మాదిరిగా సోమవారం రాత్రి వ్యవసాయ పొలానికి వెళ్లి మారుతి నిద్రిస్తున్నాడు. అదే అదునుగా చూసిన శ్రీనివాస్ తండ్రి ముఖంపై బండరాయితో బలంగా కొట్టి చంపినట్టు ఆనవాళ్లు కనిపిస్తున్నాయి. మృతుడు పెద్ద కుమారుడు నరసింహులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేష్ వివరించారు.

ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-తూప్రాన్

తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలు తూప్రాన్ మహంకాళి దేవాలయం ప్రాంగణంలోని సరస్వతీ సేవా సమితి ఉపాధ్యక్షులు జానకిరామ్ సీఆర్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించి మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలపై పడి ప్రజలను దోచుకొని, హత్యాకాండను కొనసాగించారు అని తెలిపారు. నిజాం ప్రోద్బలంతో రజాకార్ల నాయకుడు కాశీం రజ్వీ ఢిల్లీ ఎర్రకోటపై అసఫ్ జాహీ పతాకాన్ని ఎగురేస్తానని విర్ర వీగాడు. ఇలాంటి పరిస్థితిలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా స్టేట్ కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీ, ఆర్యసమాజ్ తమ తమ మార్గాల్లో పోరాటాన్ని చేపట్టాయి. ఈ సంస్థలన్నింటినీ నిషేధించాడు ఉస్మాన్ అలీఖాన్. ఈ పరిణామాల నేపథ్యంలో 1948 సెప్టెంబరు 13న భారత సైన్యం ఆపరేషన్ పోలో పేరిట హైదరాబాద్ సంస్థానాన్ని ముట్టడించింది. దీనికి పోలీస్ యాక్షన్ అనే పేరు పెట్టారు. ఆ తర్వాత సెప్టెంబరు 17న నిజాం నవాబు లొంగుబాటు ప్రకటన చేశారు. హైదరాబాదు రాష్ట్రం ఏర్పడింది. సెప్టెంబరు 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా పాటిస్తారనీ వివరించారు. ఈ కార్యక్రమంలో ఈసారం వెంకటేష్ గౌడ్, ఎపురి రాజు భయ్యా తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-వెల్దుర్తి

తెలంగాణ విమోచన దినం సందర్భంగా ఉమ్మడి మాసాయిపేట్ వెల్దుర్తి మండలాల్లోని ప్రభుత్వ కార్యాలయాల ఆవరణంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయం ఆ వరణంలో తహసీల్దార్ కృష్ణ ,పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఎస్సై రాజు, ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో ఎంపీడీవో ఉమాదేవి, ఐకెపి శ్రీ శక్తి భవనం వ్యవసాయ కార్యాలయం వద్ద సంబంధిత అధికారులు జాతీయ జెండా ఎగరవేసి జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణ సాయుధ పోరాటంలో అసువులు బాసిన వీర జవాన్లకు జోహార్లు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన సుభిక్షంగా కొనసాగించడం జరుగుతుందన్నారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉన్నారన్నారు.

-అనంత పద్మనాభ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

మండల కేంద్రంలోని అనంత పద్మనాభ స్వామి దేవాలయంలో మహిళా అధ్యక్షురాలు ముక్తా బాయ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి తలారి మల్లేష్ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు నరసింహారెడ్డి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ పట్టణంలోని స్వర్ణకార సంఘం అధ్యక్షులు రామోజు వెంకటాచారి ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ భగవాన్ సృష్టికి కారణం విశ్వాన్ని రూపకల్పన చేయడం, నిర్మాణం చేయడం, సకల జీవరాశులకు నివాసం ఏర్పరచడం. హిందూ పురాణాలలో, విశ్వకర్మను దేవతల శిల్పి, యంత్రవేత్త, ఇంజనీర్‌గా పూజిస్తారు. ఆయన దేవతల నగరాలు, ఆయుధాలు, దేవాలయాలు, వాహనాలను సృష్టించాడని ఆయన సృష్టి వేదాల ప్రకారం ఈ విశ్వాన్ని శ్రేష్టమైన నిర్మాణం, శిల్పం, శాస్త్రాల సమ్మేళనంగా తీర్చిదిద్దడం కోసం జరిగిందని సంఘ అధ్యక్షులు రామోజు వెంకటాచారి తెలిపారు. ఈ వేడుకలలో ప్రధాన కార్యదర్శి కృష్ణ చారి, కోశాధికారి శ్రవణ్ చారి, గౌరవ అధ్యక్షులు అనంత చారి, స్వామి చారి, తెలంగాణ రాష్ట్ర స్వర్ణకార సంఘం కార్యదర్శి సరాఫ్ సతీష్ చారి, తెలంగాణ ఉద్యమకారుడు మన్నె శ్రీనివాస్, సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ -పాపన్నపేట

విశ్వకర్మ జయంతిని పాపన్నపేటలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.మండల లోని విశ్వకర్మ నాయకులు,వివిధ పార్టీల నాయకులతో కలిసి ఉదయం విశ్వకర్మ జెండా ఆవిష్కరించారు.అనంతరం పాతూరు లోని వెంకటేశ్వర ఆలయంలో అట్టహసంగా హెూమం,అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.విశ్వకర్మ భగవానుడికి వేద పండితులు నారాయణ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈసందర్భంగా మండల విశ్వకర్మ నాయకులు మాట్లాడారు.విశ్వకర్మలకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేయూతనందిచాలని వారు కోరారు. కులాలు,వృత్తి వేరైనా సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరు కలిసి పని చేయాలని ఆకాంక్షించారు. ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం కొరకై పాపన్నపేట మండలంలోని 18 గ్రామపంచాయతిలకు లాగిన్ చేయాలని కోరారు.ఇందులో భాగంగా విశ్వకర్మ సంఘం మండల అధ్యక్షుడు వడ్ల కుబేరుడు, పట్టణ అధ్యక్షుడు లక్ష్మణ్ చారీ,సభ్యులు, పాల్గొన్నారు.

మహా అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ-సదాశివపేట



సదాశివపేట పట్టణంలో నాగారం నాగమణి విట్టల్ జ్ఞాపకార్థంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ.. తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా అన్నదానాన్ని నిర్వహించినట్టు చెప్పారు. భారీ సంఖ్యలో ప్రజలు విచ్చేసి.. అన్నదాన్నాని స్వీకరించి వారి ఆశీస్సులు పొందడం తృప్తిగా ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో సోలాపురం సునీత నర్సింలు, బిజ్జ రాజు సంతోష, బాస చంద్రకళ సత్యనారాయణ, అనంత రాములు పద్మావతి, నర్సింలు మాధవి, శ్రీనివాస్ లావణ్య, రామకృష్ణ మౌనిక పాల్గొన్నారు.

ఘనంగా తెలంగాణ ప్రజాపాలనా దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-హవేలిఘనాపూర్

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులకు సిబ్బందికి తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ తెలిపారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణంలో ఎస్పీ సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరిం చారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ హైదరాబాద్ రాష్ట్రం 1948 సెప్టెంబర్ 17న భారతదేశ యూని యన్ నందు విలీనమైన సందర్భంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని తెలిపారు. నేటితో 77 సంవత్సరాలు పూర్తి చేసుకొని తెలంగాణ రాష్ట్రం ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చుకోవడం జరుగుతున్నదన్నారు. తెలంగాణకు స్వాతంత్ర్యం సాధించడానికి కృషి చేసిన మహనీయుల సేవలు చిరస్మణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ అడ్మిన్ ఎస్ మహేందర్, సైబర్ క్రైమ్ డిఎస్పి సుభాష్ చంద్రబోస్, సాయుధ దళ డిఎస్పి రంగనాయక ,ఎస్బీ ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి , సీసీఎస్ ఇన్స్పెక్టర్ తిరుమలేష్, డిసిఆర్ బిసి ఐ మధుసూదన్ గౌడ్ , జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలో జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రజలకు, అధికారులకు సిబ్బందికి తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్, పోలీస్ స్టేషన్, ఎంపీడీవో కార్యాలయం, మండల వ్యవసాయ అధికారి కార్యాలయం, పలు శాఖలలో జాతీయ జెండా ఎగురవేసి ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సింధూ రేణుక ,ఉప తహసీల్దార్ నవీన్ కుమార్, ఎస్సై సత్యనారాయణ, మండల లోని ఆయా శాఖ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నార్సింగి

ప్రజా పాలనా దినోత్సవం సందర్భంగా మండల వ్యాప్త ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో లో ప్రత్యేక అధికారి దయానంద్ రెడ్డి, తహసీల్దార్ కార్యాలయం లో తహసీల్దార్ షేక్ కరీం, పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ అహ్మద్ మొహిఉద్దీన్, రైతు వేదిక లో మండల వ్యవసాయ అధికారి యాదగిరి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రవికుమార్, గ్రామ పంచాయతీ కార్యాలయం లో కార్యదర్శి నాగభూషణం, ఐకేపీ భవనం లో మండల సమైఖ్య అధ్యక్షురాలు అనిత, గాంధీ విగ్రహం వద్ద బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సత్య పాల్ రెడ్డి లు, మండల పరిధి గ్రామాలలోని పంచాయితీ కార్యాలయాలలో కార్యదర్శులు జాతీయ జెండాను ఎగుర వేశారు. ఎందరో అమరుల త్యాగ ఫలితం వల్ల రాష్ట్రం సిద్ధించిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విభిన్న మతాలు కులాలు కలిసి ఉంటాయన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం అందరూ కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార సంఘం తూప్రాన్ కార్యాలయంలో వైస్ చైర్మెన్ కొక్కొండ దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం రోజున జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో దినేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

తూప్రాన్ ఆర్డీవో కార్యాలయంలో

తెలంగాణ రాష్ట్ర విమోచన వేడుకలు ఘనంగా జరిగాయి. తూప్రాన్ ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో జయచంద్రా రెడ్డి మంగళవారం రోజున పథకావిష్కరణ చేశారు. తూప్రాన్ డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ వెంకట్ రెడ్డి, తూప్రాన్ తహశీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ విజయలక్ష్మి, పతాకావిష్కరణ చేశారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో చేశారు.ఆర్డీవో కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ, వైస్ చైర్మెన్ నందాల శ్రీనివాస్, కమిషనర్ ఖాజా మొయినుద్దీన్, కౌన్సిలర్లుపజాపాల దినోత్సవ వేడుకలో అధికారులు, ప్రజాప్రతినిదుల, కాంగ్రెస్ నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పరిషత్ కార్యాలయంలో

తూప్రాన్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మండల పరిషత్ తూప్రాన్ కార్యాలయంలో ఎంపీడీవో కె.శేషాద్రి ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో సతీష్, సీనియర్ అసిస్టెంట్ సుభాషిణి, ఏఈ మధు, ఈజీఎస్, ఐకేపీ, సిబ్బంది, కంప్యూటర్ ఆపరేటర్‌లు పాల్గొన్నారు.

విశ్రాంతి ఉద్యోగస్తుల సంఘం

తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా తూప్రాన్ మండలంలోని విశ్రాంత భవనంలో విశ్రాంతి ఉద్యోగస్తుల సంఘం మండల అధ్యక్షులు ఏ.హరి ప్రసాద్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి విద్యాసాగర్, ఎస్.రాములు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట

మండల వ్యాప్తంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ఆయా గ్రామాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రంలో ని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ కార్యాలయం, గ్రామపంచాయతీ వద్ద తాహసీల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీవో కార్యాలయం ఎంపీడీవో రాజిరెడ్డి, జాతీయ జెండాల ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1948లో సెప్టెంబర్ 17న పూర్తిగా స్వతంత్రం రావడంతో విమోచన దినోత్సవాన్ని నిర్వహించుకోవడం జరుగుతుందని మండల ప్రజలందరికీ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ జయపాల్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మెదక్ టౌన్

స్థానిక మెదక్ ఆర్డీవో కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మంగళవారం ఆర్డీవో రమాదేవి జాతీయ జెండాను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో రమాదేవి మాట్లాడుతూ ఎందరో అమరుల త్యాగ ఫలితం వల్ల రాష్ట్రం సిద్ధించిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విభిన్న మతాలు కులాలు కలిసి ఉంటాయన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, అనధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండల కేంద్రంలో ప్రజా పాలన దినోత్సవంలో భాగంగా వివిధ కార్యాలయాల వద్ద మంగళవారం జండా ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయం ఎంపీడీవో చెన్నారెడ్డి, తహసీల్దార్ కార్యాలయం నారాయణ, ఐకెపి లక్ష్మీ నరసమ్మ మనవ వనరుల కేంద్రం, వ్యవసాయ కార్యాలయం వద్ద ఏవో హరిప్రసాద్, గ్రామపంచాయతీ కార్యాలయం, పిఎసిఎస్ సొసైటీల వద్ద జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మసుల శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ విజయ్, ఆర్ ఐ నర్సింగ్ యాదవ్, సీసీలు రామస్వామి, అంజనాయక్, శ్వేత, పాల్గొన్నారు.

తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం

నవతెలంగాణ-నార్సింగి

డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ సచివాలయం ప్రాంగణం లో తెలంగాణ తల్లి విగ్రహానికి బదులు స్వర్గీయ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహ ఏర్పాటును నిరసిస్తూ మండల పరిధిలోని శేరిపల్లి లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మైలారం బాబు, తాజా మాజీ జెడ్పీటీసీ బాణాపురం కృష్ణా రెడ్డి, తాజా మాజీ ఎంపీపీ చిందం సబితా రవీందర్ లు నిరసన కార్యక్రమంలో పాల్గొని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం దాదాపు పన్నెండు వందల అమర వీరులు ఆత్మ బలిదానాలు చేసేంత వరకు మొండి పట్టు పట్టిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రానికి ప్రతీకగా రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు కోసం మాజీ సీఎం, తెలంగాణ బాపూ కేసీఆర్ కేటాయించిన స్థలంలో తెలంగాణకు సంబంధం లేని నాయకుని విగ్రహ ఏర్పాటు చేయడం తెలంగాణ తల్లికి అవమానంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. సీఎం వెంటనే ఆ నిర్ణయాన్ని మార్చుకొవాలని, వెంటనే తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు ఇండ్ల శ్రీనివాస్, నార్సింగి పట్టణ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, ఉప సర్పంచ్ భాగ్యలక్ష్మీ రమేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- తూప్రాన్

తెలంగాణ సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాలనుకున్న ప్రదేశంలో స్వర్గీయ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్ర అస్తిత్వాన్ని దెబ్బతీసేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించడం పై నిరసన తెలియజేస్తూ మంగళవారం రోజున తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని నర్సాపూర్ చౌరస్తాలోని తెలంగాణ తల్లి విగ్రహానికి బిఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సరాఫ్ సతీష్ చారి, ఉద్యమ నాయకులు మన్నె శ్రీనివాస్ రావు, నాయకులు కిష్టారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, బురాన్, సత్తార్, మామిండ్ల అనిల్ కుమార్, కుమ్మరి చెలిమెల జయరాం, తలారి బాలేష్, కిష్టాపూర్ రవి, తాటి విశ్వం, నాని, బందెల నరేష్ ,తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు, పలు ప్రొసీడింగ్లు అందజేసిన తాజా మాజీ జెడ్పీటీసీ

నవతెలంగాణ - నార్సింగి

మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మైలారం బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలొ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పీటీసీ బాణాపురం కృష్ణా రెడ్డి, తాజా మాజీ ఎంపీపీ చిందం సబిత రవీందర్ ముఖ్య అతిది గా పాల్గొని చెక్కులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలానికి చెందిన పదకొండు మంది లబ్దిదారులకు రూ. 2.5 లక్షల విలువగల చెక్కులను అంద జేసామని తెలిపారు. చెక్కులను మంజూరు చేసిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం తాజా మాజీ జెడ్పీటీసీ కృష్ణా రెడ్డి జెడ్పీ నిధుల నుంచి బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు 4 లక్షలు, గౌడ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు 3 లక్షల ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను గౌడ సంఘం ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిధులు కేటాయించిన మాజీ జెడ్పీటీసీ చైర్మెన్ హేమ లతా శేఖర్ గౌడ్, స్థానిక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాలలో సీనియర్ నాయకుడు శ్రీపతి రావు, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు విష్ణు వర్ధన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ఆకుల మల్లేష్ గౌడ్, పార్టీ ప్రధాన కార్యదర్శి భూపతి రాజు, తాజా మాజీ ఉప సర్పంచ్ యోగి,తదితరులు పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన కార్పొరేటర్

నవతెలంగాణ-రామచంద్రాపురం



రామచంద్రాపురం పట్టణం లోని రాయసముద్రం చెరువు వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లను స్థానిక కార్పొ రేటర్ పుష్ప నగేష్ మంగళవారం పరిశీలించారు. జిహెచ్ఎంసి సిబ్బంది, ఫైర్ డిపార్ట్మెంట్, హాస్పిటల్ సిబ్బందితో వినాయకుని నిమజ్జన ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. అలాగే జలమండలి డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మంచినీటి పంపిణి కార్యక్రమాన్ని పరిశీలించి సిబ్బందికి మంచినీటిని పంపిణి చేశారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించాలని సూచించారు.

బిజినెస్

ఎగుమతుల నేల చూపులు

- పెరిగిన దిగుమతులు
- 10 నెలల గరిష్టానికి వాణిజ్య లోటు




న్యూఢిల్లీ : భారత్ స్వయం సమృద్ధి సాధిస్తోందన్న మోడీ ప్రభుత్వ వర్గాల ప్రకటనలకు.. ఆచరణకు తీవ్ర అంతరం ఉంది. దేశ ఎగుమతులు నేల చూపులు చూస్తోంటే.. మరోవైపు దిగుమతులు ఎగిసిపడటమే ఇందుకు నిదర్శనం. ప్రపంచ మార్కెట్‌లో భారత ఉత్పత్తులకు డిమాండ్ సన్నగిల్లడంతో ప్రస్తుత ఏడాది ఆగస్టులో ఎగుమతులు 9.32 శాతం పతనమై 34.71 బిలియన్ డాలర్లకు క్షీణించాయి. కాగా.. సరుకుల దిగుమతులు మాత్రం 3.3 శాతం పెరిగి 64.36 బిలియన్ డాలర్లకు ఎగిశాయి. మంగళవారం కేంద్ర ఆర్థిక శాఖ వెల్లడించిన గణంకాల ప్రకారం.. ఎగమతులు తగ్గడం.. దిగుమతుల పెరగడంతో ఆగస్టులో దేశ వాణిజ్య లోటు 29.65 బిలియన్ డాలర్లకు పెరిగి.. 10 మాసాల గరిష్ట స్థాయికి చేరింది. దీంతో వరుసగా రెండో మాసంలోనూ అత్యధిక వాణిజ్య లోటు చోటు చేసుకున్నట్లయ్యింది. ఇది అధిక విదేశీ చెల్లింపులకు దారి తీయనుంది.

పసిడి దిగుమతులు రెట్టింపు..

"గడిచిన ఆగస్టులో బంగారం దిగుమతులు రెట్టింపై 10.06 బిలియన్ డాలర్లకు ఎగిశాయి. 2023 ఇదే మాసంలో 4.9 బిలియన్ డాలర్లుగా చోటు చేసుకున్నాయి. 2021 మార్చి తర్వాత తొలిసారి బంగారం దిగుమతులు అమాంతం పెరిగాయి. అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థకు వాణిజ్య లోటు పెద్ద విషయం కాదు. అభివృద్ధి చెందుతున్న భారత్ లాంటి దేశాలను అగ్ర దేశాలతో పోల్చలేము. విదేశీ మారకం సమస్యలేమీ లేము. ఇది పెద్ద విషయమేమీ కాదు." అని వాణిజ్య శాఖ సెక్రటరీ సునీల్ భర్త్వల్ పేర్కొన్నారు.

"ప్రపంచ వ్యాప్తంగా అనిశ్చితి మేఘాలు నెలకొన్నప్పటికీ రత్నాలు, ఆభరణాలు, పెట్రోలియంయేతర భారత ఎగుమతులు మెరుగ్గానే ఉన్నాయి. ఇది కొంత ఉపశమనం కలిగిస్తోంది. పెట్రోలియం ధరలలో క్షీణత చమురు దిగుమతి బిల్లుకు మంచిది. ఇది ఆగస్టులో 11.01 బిలియన్ డాలర్లుగా నమోదయ్యింది. అయితే.. ఇది పెట్రోలియం ఎగుమతుల విలువను దెబ్బతీస్తుంది" అని సునీల్ భర్త్వల్ పేర్కొన్నారు.

మహీంద్రా 'వార్షిక సార్థి అభియాన్'



పుణె: మహీంద్రా గ్రూప్లో భాగమైన మహీంద్రా ట్రక్ అండ్ బస్ డివిజన్, డ్రైవర్స్ డే 2024ని పురస్కరించుకుని తమ మహీంద్రా సార్థి అభియాన్ ద్వారా ట్రక్ డ్రైవర్ల కుమార్తెల కోసం స్కాలర్షిప్ పథకాన్ని ప్రకటించింది. ట్రక్ డ్రైవర్ల ప్రతిభావంతులైన కుమార్తెలు, పై చదువులు చదివేందుకు తోడ్పడటం ద్వారా వారి జీవితాల్లో పరివర్తన తెచ్చే దిశగా ఈ ప్రాజెక్టు ద్వారా కొంత సహాయం అందించేందుకు మహీంద్రా కట్టుబడి ఉంది. ఎంపికైన అభ్యర్థులకు గుర్తింపు సర్టిఫికెట్ ఇవ్వడంతోపాటు రూ.10,000 స్కాలర్షిప్తో సత్కరించే ఇటువంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన మొట్టమొదటి కమర్షియల్ వాహనాల తయారీ సంస్థ మహీంద్రా. 2014లో ప్రారంభమైన మహీంద్రా సార్థి అభియాన్ కింద ట్రక్ డ్రైవర్ల కమ్యూనిటీ శ్రేయస్సుకు తోడ్పడే దిశగా మహీంద్రా ట్రక్ అండ్ డివిజన్ చేస్తున్న కృషిలో ఇది మరొక మైలురాయి.

గ్రాసియాను వినియోగించిన 98% మిరప రైతులు

హైదరాబాద్: మిరప పంటల కోసం 98% మిరప రైతులు గ్రాసియాను ఉపయోగించారని, ఇది మిరప పంటలకు సమర్థవంతమైన



చీడ పీడల నివారిణి అని గోద్రెజ్ అగ్రోవెట్ లిమిటెడ్ (జీఏవీఎల్) వెల్లడించింది. దక్షిణాదిలోని మిరప మార్కెట్లలో నిర్వహించిన సర్వే ఫలితాలను విడుదల చేస్తూ, 57% మంది రైతులు 15-35 రోజులు మధ్య గ్రాసియాను ఉపయోగించారని కంపెనీ వెల్లడించింది. "మిరప పంటలో 15-25 రోజుల దశలో గ్రాసియా ను పిచికారీ చేస్తే తామర పురుగు (త్రిప్స్) నుంచి దీర్ఘకాలిక నియంత్రణను అందిస్తుంది, రైతులు గ్రాసియాను ముందుగానే ఉప యోగించడంలో విలువను కనుగొంటున్నట్లు పరిశోధ నలు స్పష్టంగా చూపిస్తు న్నాయి. అదనంగా, మేము సర్వే చేసిన రైతులలో 71% మంది గత సంవత్సరం 2 సార్లు కంటే ఎక్కువగా గోద్రెజ్ అగ్రోవెట్ వారి గ్రాసియాను ఉపయోగించారు. గ్రాసియా అనేది రైతులకు అత్యంత ప్రజాదరణ పొందిన, గో-టు-బ్రాండ్గా ఇది పునరు ద్ఘాటిస్తుంది" అని గోద్రెజ్ ఆగ్రోవెట్ క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ సీఈఓ రాజవేలు ఎస్.కె అన్నారు.

'నా పాత్రకు మానస శర్మ ఒక సజీవ ఉదాహరణ'

హైదరాబాద్: సోనీ లివ్లో సరికొత్త విడుదల 'బెంచ్ లైఫ్' ఒక ఉద్యోగి కార్పొరేట్ జీవితాన్ని సరికొత్తగా చూపించేందుకు వాగ్దానం చేస్తోంది. ఇది ఏ యాక్టివ్ ప్రాజెక్ట్ లేని ఉద్యోగి బెంచ్గా పిలవబడే ఐటి ప్రపంచంలో అంతగా తెలియని వాస్తవాల కథనాన్ని అందిస్తుంది. దీంట్లో బాలు, మీనాక్షి, ఇషా, రవి ప్రతి ఒక్కరి పాత్ర కూడా తమ క్యారెక్టర్ మార్పు చెందే విధానంతో కథాంశానికి ప్రత్యేకతను తీసుకువస్తుంది. అలాంటి మార్పు మీనాక్షిని కూడా అనుసరిస్తుంది. ఆమె దర్శకురాలు కావాలనుకుంది, కానీ కార్పొరేట్ లూప్లో చిక్కుకుంది. ప్రతిభావంతులైన నటి రితికా సింగ్ ఈ పాత్రను పోషించారు. ఇటీవల తన పాత్ర వెనుక ఉన్న అసలు ప్రేరణను ఆమె వెల్లడించారు. "బెంచ్ లైఫ్లో నా పాత్ర పరివర్తన మా దర్శకురాలు మానసా శర్మ నిజ జీవిత కథ. ఆమె నా ముందు ప్రత్యక్ష ఉదాహరణ. ఆమె సాఫ్ట్వేర్ ఇంజనీర్ నుండి తన స్వంత సిరీస్‌కి దర్శ కత్వం వహించడం చాలా స్ఫూర్తిదాయకంగా ఉంది. సామాజిక నిబంధనలు, అంచనాలను ధిక్కరించడానికి, నిజంగా వారు ఉండాలనుకుం టున్నట్లుగా ఉండటానికి ఎంతో ధైర్యం కావాలి. బెంచ్ లైఫ్లో ఆ పాత్రను పోషించినందుకు నేను చాలా సంతోషించాను" అని అన్నారు.

కన్స్యూమర్ ఎడ్యుకేషన్ క్యాంపెయిన్ని లాంచ్ చేసిన ప్రపంచ అవకాడో సంస్థ

హైదరాబాద్: ప్రపంచ అవకాడో సంస్థ (డబ్ల్యూఏఓ) లాభాపేక్ష లేనటువంటి సంస్థ. ఇందులో ప్రపంచవ్యాప్తంగా ఉన్నటువంటి అవకాడో ఉత్పత్తిదారులు, ఎగుమతిదారులు, దిగుమతిదారులు ఉన్నారు. దీన్ని 2016లో ఏర్పాటు చేశారు. భారతదేశ మార్కెట్ లోకి దక్షిణాఫ్రికాలో పండించిన అవకాడోలను అనుమతించడం పట్ల సౌత్ ఆఫ్రికన్ అవకాడో గ్రోయర్స్ అసోసియేషన్ (ఎస్ఏఏజీ ఏ) సీఈఓ డెరెక్ డాన్ కిన్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత చరిత్ర చూస్తే తమ దేశం నుంచి అవకాడోలు ప్రధానంగా యూరోప్ అండ్ యునైటెడ్ కింగ్ డమ్ లకు ఎక్కువగా ఎగుమతి అవుతాయన్నారు. ఇంకా చెప్పాలంటే మేం పండించే 95 శాతం పంట ఈ ప్రాంతాలకే ఎగుమతి అవుతుం దన్నారు. అయితే ఈ మధ్యకాలంలో తమ దిగుబడి బాగా పెరిగింది. దీంతో తాము తమ ఎగు మతిని భారతదేశానికి కూడా విస్తరించాలని అనుకుం టు న్నామన్నారు. డబ్ల్యూఏఓ ఛైర్మన్ జాక్ బార్డ్ మాట్లా డుతూ... ప్రపంచ అవకాడో సంస్థ తమ ప్రచారాన్ని మరోసారి ముమ్మరంగా నిర్వహించేలా సిద్ధమైనందు కు తమకు చాలా ఆనందంగా ఉందన్నారు. 2023లో తాము ఇక్కడ నిర్వహించిన ప్రచారం తమకెంతో ఉత్సాహాన్ని ఇచ్చిందన్నారు. అన్నింటికి మించి తమ వ్యాపారం మరింత పెరిగేలా చేసిందన్నారు. తాము ఇక్కడ ఉన్నందుకు, తమ వ్యాపారాన్ని మరింతగా పెంచుకుంటున్నందనుకు చాలా సంతోషించాల్సిన సమయమన్నారు. సహజ పోషకాలు, ప్రతీ ఒక్కరూ తినగలిగినటువంటి పండు అయిన అవకాడో.. నేటి ప్రపంచంలో ప్రతీ ఒక్కరి ఆహారంలో భాగమయ్యా యన్నారు. తాము భారతదేశంలో అవకాడోకు పెరుగుతున్న డిమాండ్ ను ముందే గుర్తించామన్నారు.

ప్రజా తీర్పే ఫైనల్

చెప్పినట్టుగానే ఢిల్లీ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఇకపై ప్రజాక్షేత్రంలో అడుగు పెట్టబోతున్నారు. గతంలో మాదిరిగానే మరోసారి వారి ఆశీస్సులు తనకు లభిస్తాయని విశ్వసిస్తున్నారు. ప్రజలే అంతిమ నిర్ణేతలని భావిస్తున్న కేజ్రీవాల్ తనపై పడిన అవినీతి మరకను తుడిచేసుకోవాలని నిర్ణయించుకున్నారు. పనిలో పనిగా తన ప్రతిష్టను దెబ్బతీస్తున్న బీజేపీ దుష్ట పన్నాగాలను ఎండగట్టి రాబోయే శాసనసభ ఎన్నికల్లో ఆ పార్టీని చిత్తు చేయాలని కృతనిశ్చయంతో ఉన్నారు. తాను నిజాయితీపరుడినని నమ్మితేనే ఓటు వేసి ముఖ్యమంత్రి కుర్చీపై కూర్చోబెట్టాలని ప్రజలను కోరబోతున్నారు.



బీజేపీ దాడిని తిప్పికొట్టడం...
నిజాయితీ నిరూపించుకోవడం
ఇదే కేజ్రీవాల్ ద్విముఖ వ్యూహం
దశాబ్ద కాలంలో రెండోసారి సీఎం పదవికి రాజీనామా

న్యూఢిల్లీ : ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయడం ఇది రెండోసారి. పదేండ్ల క్రితం... 2014 ఫిబ్రవరిలో కూడా ఆయన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. అప్పుడు ఆప్ ప్రభుత్వం కేవలం 49 రోజులు మాత్రమే అధికారంలో ఉంది. మద్యం పాలసీ కేసులో సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసిన కొద్ది రోజులకే కేజ్రీవాల్ ఇప్పుడు మరోసారి పదవిని త్యజించారు. ఢిల్లీ శాసనసభకు వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఎన్నికలు జరగాల్సి ఉంది. ఆప్ చేతిలో ఇప్పటికే రెండుసార్లు భంగపడిన బీజేపీ, ఈసారి ఎలాగైనా అధికారాన్ని కైవసం చేసుకోవాలని ఎత్తుగడలు పన్నుతోంది. అందులో భాగంగానే కేజ్రీవాల్‌పై పలు అవినీతి ఆరోపణలు చేసింది. కేజ్రీని అవినీతిపరుడిగా చిత్రీకరించి ఆయన ప్రతిష్టను దెబ్బతీయాలని చూస్తోంది.

కేజ్రీవాల్‌కు ఈడీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. దర్యాప్తు సంస్థ పక్షపాత పూరితంగా వ్యవహరిస్తోందని అక్షింతలు వేసింది. సుప్రీంకోర్టు కూడా ఆయనకు బెయిల్ ఇస్తూ పంజరంలో చిలుకలా వ్యవహరించవద్దని సీబీఐకి చురక వేసింది. 'కేజ్రీవాల్ డబ్బు సంపాదించడానికి రాజకీయాల్లోకి రాలేదు. ఆయన గౌరవం పొందారు' అని ఆప్ ప్రధాన జాతీయ సలహాదారు ప్రియాంక కక్కర్ వ్యాఖ్యానించారు. కేజ్రీవాల్ ఇమేజ్‌ను బీజేపీ దెబ్బతీస్తోందని, అందుకే తిరిగి ఢిల్లీ ప్రజల వద్దకు వెళ్లి తాను నిజాయితీపరుడిని అయితేనే తిరిగి ఎన్నుకోండని కోరతారని తెలిపారు.

నిజాయితీపరుడినని భావిస్తేనే...

సుప్రీంకోర్టు నుంచి బెయిల్ పొందిన తర్వాత కేజ్రీవాల్ పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తూ 'సుప్రీంకోర్టు విధించిన ఆంక్షల కారణంగా మనం పని చేయలేమని కొందరు వ్యక్తులు భావిస్తున్నారు. మనపై ఆంక్షలు పెట్టడానికి అందివచ్చిన ఏ అవకాశాన్నీ వారు వదలడం లేదు. నేను నిజాయితీపరుడినని మీరు అనుకుంటే పెద్ద సంఖ్యలో నాకు ఓటు వేయండి. ఎన్నికైన తర్వాతే ముఖ్యమంత్రి పీఠంపై కూర్చుంటాను' అని చెప్పారు. ఎన్నికలు ఫిబ్రవరిలో జరగాల్సి ఉన్నప్పటికీ మహారాష్ట్రతో పాటే నవంబరులో నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆప్ రాజకీయ వ్యవహారాల కమిటీ సోమవారం సమావేశమై తదుపరి ముఖ్యమంత్రిని ఎన్నుకునే విషయంపై చర్చించింది. మంగళవారం జరిగిన ఆప్ శాసనసభాపక్షం సమావేశంలో విద్యాశాఖ మంత్రి అతిషిని ముఖ్యమంత్రిగా ఎన్నుకున్నారు.

ఒకే దెబ్బకు రెండు పిట్టలు

అవినీతికి వ్యతిరేకంగా ఉద్యమాన్ని నడిపిన తనకు, ఆప్‌కు కళంకాన్ని ఆపాదించి పార్టీ నేతలను జైలుకు పంపారని కేజ్రీవాల్ ప్రజలకు వివరించబోతున్నారు. రాబోయే శాసనసభ ఎన్నికలను ఆయన రిఫరెండంగా భావిస్తున్నారు. ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయడం వెనుక కేజ్రీవాల్ ద్విముఖ వ్యూహాన్ని అమలు చేస్తున్నారని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. ఒక వైపు బీజేపీ దాడిని తిప్పికొట్టడంతో పాటు మరోవైపు ఆ పార్టీ ఆరోపణలతో దెబ్బతిన్న తన ఇమేజ్‌ను పునరుద్ధరించుకోవడమే లక్ష్యంగా కేజ్రీవాల్ అడుగులు వేస్తున్నారు.

ఇక ప్రజాక్షేత్రంలో...

జైలులో ఉన్నప్పుడు కేజ్రీవాల్ రాజీనామా చేయాలని బీజేపీ పదే పదే డిమాండ్ చేసింది. అయినప్పటికీ ఆయన పదవిలో కొనసాగారు. జైలులో ఉన్నప్పుడు ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తే ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళతాయని ఆప్ అభిప్రాయపడింది. జైలులో ఉన్నప్పుడేమో రాజీనామా చేయాలని డిమాండ్ చేశారని, ఇప్పుడు ఆ పని చేస్తే అదో స్టంట్ అంటున్నారని కక్కర్ మండిపడ్డారు. మద్యం పాలసీ కేసులో అరెస్టయిన మాజీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా ఇదివరకే బెయిల్ పొందారు. రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్‌కు కూడా బెయిల్ వచ్చింది. ఇప్పుడు కేజ్రీవాల్ కూడా బయటకు రావడంతో ఆప్ నేతలంతా ప్రజల వద్దకు వెళ్లేందుకు సిద్ధపడుతున్నారు.

అగ్నిపరీక్షే

జన్ లోక్‌పాల్ బిల్లును ప్రవేశపెట్టలేకపోవడంతో 2014 ఫిబ్రవరిలో కేజ్రీవాల్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. అప్పుడు ఢిల్లీలో రాష్ట్రపతి పాలన విధించారు. 2015లో జరిగిన ఎన్నికల్లో ఆప్ అఖండ విజయం సాధించింది. శాసనసభలోని మొత్తం 70 స్థానాలలో ఏకంగా 67 సీట్లను గెలుచుకుంది. బీజేపీని చీపిరితో ఊడ్చిపారేసి కేవలం మూడు స్థానాలకే పరిమితం చేసింది. 2020లో జరిగిన ఎన్నికల్లోనూ ఆప్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టి 62 స్థానాలు అందించారు. బీజేపీకి మరోసారి నిరాశే ఎదురైంది. ఆ పార్టీ ఎనిమిది స్థానాలు మాత్రమే గెలుచుకోగలిగింది. ఇప్పుడు కేజ్రీవాల్, ఆయన ప్రభుత్వ పనితీరుపై ప్రజలు మరోసారి తీర్పు ఇవ్వబోతున్నారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఆప్‌కు చేదు అనుభవాలు ఎదురయ్యాయి. మొత్తం ఏడు స్థానాలనూ బీజేపీ గెలుచుకుంది. ఈ నేపథ్యంలో రాబోయే శాసనసభ ఎన్నికలు ఆప్‌కు అగ్నిపరీక్షేనని చెప్పాలి.

బీజేపీని ఊరిస్తున్న అధికార పీఠం

బీజేపీ విషయానికి వస్తే.. మూడు దశాబ్దాలుగా రాజధానిలో ఆ పార్టీకి భంగపాటు తప్పడం లేదు. అధికారం అందని ద్రాక్షగానే ఊరిస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ విజయాలు సాధిస్తున్నప్పటికీ శాసనసభ వద్దకు వచ్చేసరికి ప్రజలు ఆప్‌కే పట్టం కడుతున్నారు. తనపై పడిన అవినీతి మరకను చెరిపేసుకోవడానికి శాసనసభ ఎన్నికలను కేజ్రీవాల్ అవకాశంగా తీసుకుంటున్నారు. ముందుగానే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేయడం ద్వారా తన విశ్వసనీయతను పునరుద్ధరించుకోవడానికి ఆయన మరోసారి ప్రజల వైపు చూస్తున్నారు.

గాజాలో 11 నెలల్లో 11వేల మంది విద్యార్థులు మృతి



గాజా : గత 11మాసాలకు పైగా గాజాలో, ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లో ఇజ్రాయిల్ కొనసాగిస్తున్న ఊచకోతలో 11వేల మందికి పైగా విద్యార్థులు మరణించారని పాలస్తీనా విద్యా మంత్రిత్వశాఖ పేర్కొంది. ఉత్తర గాజాలో అనేక స్కూళ్లు నేలమట్టమయ్యాయి. వీటిలో ఐక్యరాజ్య సమితి నిర్వహిస్తున్న పాఠశాలలు అనేకం వున్నాయి. ఆ ప్రాంతంలో 9 స్కూళ్ళు పూర్తిగా ధ్వంసం కాగా, మరో మూడు స్కూళ్ళు పాక్షికంగా ధ్వంసమైనట్లు ఉపగ్రహ చిత్రాల ద్వారా వెల్లడైంది. ఈ స్కూళ్ళలో ఎక్కువగా శరణార్థులు తలదాచుకున్నారు. దాదాపు 600కి పైగా నిర్వాసిత కుటుంబాలు ఈ స్కూళ్ళలో జీవిస్తున్నాయి. సెంట్రల్ గాజాలోని బురెజి శరణార్థ శిబిరంపై ఇజ్రాయిల్ బలగాలు బాంబు దాడి జరపడంతో ఏడుగురు మరణించగా, అనేకమంది శిథిలాల్లో చిక్కుకుపోయారని సహాయక కార్యకర్తలు తెలిపారు. వెస్ట్ బ్యాంక్‌లో 30మంది పాలస్తీనియన్లను ఇజ్రాయిల్ బలగాలు అదుపులోకి తీసుకున్నాయి. అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ ఈజిప్ట్‌లో మూడు రోజుల పాటు పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో ఆయన గాజా కాల్పుల విరమణ ఒప్పందాన్ని కుదుర్చుకునేందుకు జరుగుతున్న కృషిని చర్చించనున్నారు. ఇప్పటివరకు గాజాలో 41,252మంది మరణించగా, 95,497మంది గాయపడ్డారు. గాజాలో కొనసాగుతున్న మారణహోమాన్ని అంతర్జాతీయ మీడియా దృష్టికి రానివ్వకుండా పూర్తిగా బహిష్కరించడంపై జర్మనీ తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. ఇటీవలి చరిత్రలో ఇలాంటి ఉదంతాలు అనూహ్యమైనవని పేర్కొంది. గాజా నుండి రిపోర్టింగ్ చేయడానికి జర్మన్ మీడియాను అనుమతించాల్సిందిగాక ఓరింది. ఈ మేరకు పలు వార్తా పత్రికలు, సంస్థలు, బ్రాడ్‌కాస్టర్లు బహిరంగ లేఖ రాశాయి. రాఫా సరిహద్దు గుండా గాజాలోకి వెళ్లడానికి అనుమతించాల్సిందిగా ఈజిప్ట్‌ను కూడా వారు కోరారు.

బెంబేలెత్తిస్తున్న బియ్యం ధరలు

సన్న రకం క్వింటాలు రూ.5,300 పైనే ● రెండు వారాల్లో రూ.200 పెరుగుదల



కృష్ణా : మార్కెట్లో బియ్యం ధర చూస్తే గుండె గుభిల్లుమంటోంది. సన్న బియ్యం ధర వారం రోజుల వ్యవధిలోనే అమాంతం పెరిగి క్వింటాలు ధర రూ.5,300కు చేరింది. ఆర్ఎస్ఆర్ ధాన్యం మార్కెట్లో అవసరమైన స్థాయిలో అందుబాటులో లేకపోవడం, వరదలు, భారీ వర్షాలకు వరి పంటకు నష్టం వాటిల్లిందనే సాకుతో హోల్‌సేల్ మార్కెట్లో ధరలు పెంచారని చిల్లర వర్తకులు చెబుతున్నారు. పెళ్లిళ్ళ, ఇతర శుభకార్యాలులేని అన్ సీజన్లోనూ గతంలో ఎన్నడూ లేనివిధంగా బియ్యం ధరలు పెరగడం ఆందోళన కలిగిస్తోంది. ఈ ధరలు మరింతగా పెరిగే అవకాశం ఉందని వ్యాపారులు చెబుతున్నారు. మేలో కిలో బిపిటి బియ్యం రూ.45, ఆర్ఎస్ఆర్ రూ.46, హెచ్ఎంటి రూ.54లకు విక్రయించారు. మేతో పోలిస్తే బిపిటి, ఆర్ఎస్ఆర్ బియ్యం కిలో రూ.7, హెచ్ఎంటి రూ.14 పెరిగింది. సెప్టెంబర్ ఒకటో తేదీన బిపిటి 5204 (కర్నూలు సోనా, సాంబ మసూరి) క్వింటాలు బియ్యం ధర మార్కెట్లో రూ.5,100 ఉంది. ఏడో తేదీకి రూ.5,200కు, 15వ తేదీకి రూ.5,300కు చేరింది. ఆర్ఎస్ఆర్ రూ.5,300 నుంచి రూ.5,500కు పెరిగింది. హెచ్ఎంటి బియ్యాన్ని ఆగస్టు మొదటి వారంలో రిటైల్‌గా రూ.6,200కు విక్రయించారు. తాజాగా రూ.6,800 వరకు విక్రయిస్తున్నారు. ధరలు పెరగడం ద్వారా వ్యాపారులకు మాత్రమే ప్రయోజనం చేకూరింది. పెరిగిన ధర రైతులకు దక్కడం లేదు. గిట్టుబాటు ధర లభించక నష్టపోతున్నారు. ఆకాశాన్ని అంటుతున్న ధరల వల్ల వినియోగదారులపై మోయలేని భారం పడుతోంది. కేంద్రప్రభుత్వం 25 కిలోలలోపు బియ్యం సంచులపై జీఎస్‌టి విధించింది. ఈ నేపథ్యంలో మార్కెట్లో ఎక్కువగా 26 కిలోల బస్తాలను విక్రయిస్తున్నారు. చిన్న కుటుంబాలు గాయత్రి, లలిత తదితర కంపెనీల పది కిలోల సంచులకు కొనుగోలు చేస్తున్నాయి. అదనంగా రూ.35 జీఎస్‌టి చెల్లించాల్సి వస్తోంది.

కుటుంబాలపై భారం

కృష్ణా జిల్లాలో సగటున 3.50 లక్షల కుటుంబాలు సన్నబియ్యం వినియోగిస్తున్నాయి. రేషన్ దుకాణాల్లో ఇస్తున్న బియ్యాన్ని కొందరు దోసెలు, బియ్యపు పిండి వంటకాలకు వినియోగిస్తున్నారు. చుట్టాలొచ్చినప్పుడు లేదా పండగలు పబ్బాలు, ఫంక్షన్లకు మాత్రమే సన్నబియ్యాన్ని సామాన్యులు వాడుతుంటారు. వాటి ధరలు వీరికి అందుబాటులో లేవు. సెప్టెంబర్ మొదటి వారంతో పోలిస్తే పెరిగిన ధరలతో వినియోగదారులపై రూ.1.80 కోట్ల భారం అదనంగా పడింది.

బిపిటి ధాన్యానికి డిమాండ్

కృష్ణా జిల్లా కోడూరు, నాగాయలంక, అవనిగడ్డ, కృత్తివెన్ను, బంటుమిల్లి, పెడన, గూడూరు తదితర మండలాల్లో బిపిటి ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేస్తున్నారు. రైతు సేవా కేంద్రాల్లో బిపిటిలను సేకరించడానికి అవకాశం కల్పించలేదు. ఈ తరహా ధాన్యానికి మద్దతు ధర కన్నా ఎక్కువగా ధర పలుకుతుంది. ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందు పంట పెట్టుబడి అవసరాలకు ఏప్రిల్, మేల్లో ఎక్కువమంది రైతులు బిపిటి ధాన్యం విక్రయించుకుంటారు. 75 కిలోల బస్తాను వ్యాపారులు సగటున రూ.1800కు కొనుగోలు చేశారు. మార్కెట్ యార్డు గొడౌన్లలో వ్యాపారులు లారీల కొద్దీ నిల్వ ఉంచారు. బిపిటి ధాన్యం నిల్వలు రైతుల దగ్గర పెద్దగా లేవు. తాజాగా బస్తా రూ.2,300కు ధర చేరుకుంది. రైతులకు ఒక్కో బస్తాపై సగటున రూ.500 వరకు నష్టపోయారు.

విశాఖ స్టీల్ ప్రయివేటుపరం కానివ్వం

- వేల కోట్లు నష్టాలు వస్తే ఎవరూ ఆదుకోరు: ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు



అమరావతి : విశాఖ స్టీలు ప్లాంటును ఎట్టి పరిస్థితుల్లో ప్రయివేటుపరం కాకుండా కాపాడుకుంటామని, ఉక్కుఫ్యాక్టరీ రాష్ట్రానికి సెంటిమెంటని, వాజ్‌పేయి హయాంలోనూ తాము అదనపు నిధులు ఇచ్చి ఆదుకున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలిపారు. మంగళవారం వెలగపూడి సచివాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన విశాఖ స్టీలుపై మాట్లాడారు. ఇటీవల కేంద్ర ఉక్కుశాఖ మంత్రితో దీనిపై సమావేశం జరిగిందని తెలిపారు. కొంత డబ్బు విడుదల చేసి ప్లాంటును నిర్వహించేం దుకు కేంద్ర స్టీలు మంత్రిత్వశాఖ ముందుకు పోతోందని తెలిపారు. శాశ్వతంగా దాన్ని లాభాల బాట పట్టించు కోవాల్సిన బాధ్యత రాష్ట్రంపై ఉందని, దీన్ని కూడా ఉద్యోగులు, ట్రేడ్ యూనియన్ నాయకులు ఆలోచిం చాలని సూచించారు. అదే సమయంలో దేశంలో ప్రయివేటు ప్లాంట్లు బాగున్నాయని, మంచి ప్లాంటయిన విశాఖ స్టీలు మాత్రం నష్టాల పాలవుతోందని, ఇలా ఎందుకు జరుగుతుందో యాజమాన్యం ఆలోచించు కోవాలని అన్నారు. ముఖ్యమంత్రిగా తాను కూడా దృష్టి సారిస్తానని పేర్కొన్నారు. అదే సమయంలో వేలకోట్లు నష్టం వస్తే ఎవరో ఒకరు ఆదుకుంటారంటే అది అవివేకమని తెలిపారు. లాభాల బాట పట్టించేందుకు కష్టపడాలని, తెలివి తేటలు ఉపయోగించాలని అన్నారు. "విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు" నినాదాన్ని నిలబెట్టాలంటే అందరిలోనూ మార్పు రావాలని తెలిపారు. ఆ ప్లాంటు రాష్ట్రంలోనే పెద్దదని, ఒక సెంటిమెంటని ముఖ్యమంత్రి అన్నారు. అలాగని ప్రతిరోజూ సెంటిమెంటు అని కూర్చుంటే సహకరించే వారు ఉండరని, ఒకటి, రెండుసార్లు అంటే ఫర్వాలేదని పేర్కొన్నారు. అనునిత్యం అదే మాట్లాడటం కరెక్టు కాదనీ సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్లాంటును ప్రయివేటుపరం కాకుండా కాపాడుకునేందుకు సర్వవిధాలా ప్రయత్నిస్తానని పేర్కొన్నారు. గత ఐదేళ్లలో ఒక్కసారి కూడా ప్రయివేటుపరం కాకుండా ఆపాలని కేంద్రాన్ని కోరని వైసిపి నాయకులు ఇప్పుడు రెచ్చగొట్టి శవాల ముందు చలికాచుకునే పని చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్లాంటు రక్షణ కోసం తాను ప్రతిపక్షంలో ఉండగా ఢిల్లీ వెళితూ రావాలని కోరితే ఎవరూ స్పందించలేదని తెలిపారు. ఏమి చెప్పినా ప్రజలు నమ్ముతారనే ఆలోచనతో వైసిపి నాయకులు ఉన్నారని, అటువంటి రోజులు పోయాయని తెలిపారు. మొన్నటి వరకూ అధికారంలో ఉండి ప్రజలను మభ్య పెట్టారని పేర్కొన్నారు. విశాఖపట్నం స్టీలు ప్లాంటును బాధ్యతో ఎలా కాపాడుకోవాలో అలా కాపాడుకుం టామని తెలిపారు. విశాఖ తెలుగుదేశం పార్టీకి ఎన్‌డిఏ కి గట్టి కేంద్రమనీ అన్నారు. అటువంటి చోట్ల ప్లాంటును కాపాడుకోవడం తమ బాధ్యతని వివరించారు.

ఆస్తులు ప్రకటించారు... కానీ డిక్లరేషన్లు లేవు

- 'స్వచ్ఛందం' అనే వెసులుబాటే కారణం
- 33 మంది జడ్జిల్లో సమాచారమిచ్చింది 27మందే

న్యూఢిల్లీ : సుప్రీంకోర్టులో ప్రస్తుతం 33 మంది న్యాయమూర్తులు ఉండగా వారిలో 27 మంది తమ ఆస్తులు, అప్పుల వివరాలను ప్రధాన న్యాయమూర్తికి అందజేశారు. ఆస్తుల వివరాలు వెల్లడించిన న్యాయమూర్తుల పేర్లను సుప్రీంకోర్టు అధికారిక వెబ్‌సైటులో విడుదల చేశారు. అయితే వారి డిక్లరేషన్లు మాత్రం అందులో లేవు. సుప్రీంకోర్టు, వివిధ హైకోర్టుల్లో పనిచేస్తున్న న్యాయమూర్తులు తమ ఆస్తులు, అప్పులను విధిగా వెల్లడించేలా ఓ చట్టం తీసుకురావాలని ఏడాది క్రితం సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, న్యాయం-చట్టంపై ఏర్పడిన పార్లమెంటరీ కమిటీ సిఫార్సు చేసింది.

సుప్రీంకోర్టు అధికారిక వెబ్‌సైటును గత నెలలో అప్‌డేట్ చేశారు. అందులో ఆస్తులను వెల్లడించిన న్యాయమూర్తుల సమాచారం ఉంది. కొన్ని నెలల క్రితం వరకూ సుప్రీంకోర్టుకు చెందిన 55 మంది మాజీ న్యాయమూర్తుల డిక్లరేషన్లు పబ్లిక్ డొమైన్‌లో అందుబాటులో ఉన్నాయి. అయితే సిట్టింగ్ న్యాయమూర్తులవి మాత్రం కన్పించలేదు. దీనిపై 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' పత్రిక సుప్రీంకోర్టు అధికారిని సంప్రదించగా వెబ్‌సైటులో ఆగస్టు 7న మార్పులు చేశారని తెలిపారు. 'పదవి నుంచి వైదొలిగిన వారి పేర్లను తొలగించడం జరిగింది. ఎవరైనా న్యాయమూర్తి బాధ్యతలు స్వీకరిస్తే ఆస్తుల డిక్లరేషన్ తీసుకొని దానికి సంబంధించిన రికార్డును సుప్రీంకోర్టు కార్యాలయం నిర్వహిస్తుంది. అయితే వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచడం అనేది పూర్తిగా స్వచ్ఛందంగా జరిగే పని' అని వివరించారు.

ఆస్తులు ప్రకటించింది వీరే

సుప్రీంకోర్టు వెబ్‌సైట్ ప్రకారం ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్, న్యాయమూర్తులు సంజీవ్ ఖన్నా, బీఆర్ గవాయ్, సూర్యకాంత్, హృషీకేశ్ రాయ్, అభయ్ ఎస్ ఓకా, విక్రమ్ నాథ్, జేకే మహేశ్వరి, బీవీ నాగరత్న, ఎంఎం సుంద్రేష్, బేలా ఎం త్రివేది, పీఎస్ నరసింహ, సుధాన్షు ధూలియా, జేబీ పార్దివాలా, దీపాంకర్ దత్తా, పంకజ్ మిట్టల్, సంజయ్ కరోల్, సంజయ్ కుమార్, అహ్సనుద్దీన్ అమానుల్లా, మనోజ్ మిశ్రా, అరవింద్ కుమార్, కేవీ విశ్వనాథన్, ఉజ్జల్ భూయాన్, ఎస్.వెంకటనారాయణ భట్టి, అగస్టీన్ జార్జ్ మసీ, సందీప్ మెహతా, ప్రసన్న బలచంద్ర వరాలే తమ ఆస్తులు ప్రకటించారు.

స్వచ్ఛందమే...

2022-24 కాలానికి ఆస్తులు ప్రకటించని న్యాయమూర్తుల వివరాలు అందజేయాలంటూ గతేడాది ఆగస్టు 28న 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' పత్రిక ఆర్‌టీఐ ద్వారా దరఖాస్తు చేసింది. అయితే ఈ సమాచారానికి చట్టం కింద మినహాయింపు ఉన్నదని సమాధానం వచ్చింది. దీనిపై ఫస్ట్ అప్పీలెట్ అథారిటీలో అప్పీలు చేయగా సమాధానం సరిగానే ఉన్నదని రూలింగ్ ఇచ్చింది.

సుప్రీంకోర్టు న్యాయమూర్తులు స్వచ్ఛందంగా తమ ఆస్తుల వివరాలను కోర్టు వెబ్‌సైటులో ప్రకటించవచ్చునని 2009 సెప్టెంబర్ 9న ఫుల్ బెంచ్ రూలింగ్ ఇచ్చింది. దాని ప్రకారం కొందరు న్యాయమూర్తులు స్వచ్ఛందంగా తమ ఆస్తుల వివరాలను వెబ్‌సైటులో ఉంచారు. అయితే 2018 మార్చి 31 తర్వాత ఈ సంప్రదాయానికి స్వస్తి చెప్పారు.

సుప్రీంకోర్టు ఏం చెప్పింది?

ఎంపీలు, ఎమ్మెల్యేలు, అఖిల భారత సర్వీసు అధికారులు, సుప్రీంకోర్టు-హైకోర్టుల న్యాయమూర్తులు తమ ఆస్తులను విధిగా బహిర్గతం చేయాలని గతేడాది డిసెంబర్ 11న బీజేపీ ఎంపీ, పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ దివంగత సుశీల్ కుమార్ మోడీ చెప్పారు. 2019 నవంబర్ 13న సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పును ఇక్కడ ప్రస్తావించాల్సి ఉంది.

జస్టిస్ రంజన్ గొగోయ్ నేతృత్వంలోని ఆ బెంచ్‌లో ఎన్‌వీ రమణ, డీవై చంద్రచూడ్, దీపక్ గుప్తా, సంజయ్ ఖన్నా సభ్యులు. 'ఆర్‌టీఐ చట్టం ప్రకారం భారత ప్రధాన న్యాయమూర్తి కార్యాలయం పబ్లిక్ అథారిటీ, న్యాయ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేయడానికి ఆ కార్యాలయాన్ని ఓ సాధనంగా ఉపయోగించుకోవడాన్ని అనుమతించకూడదు' అని సుప్రీంకోర్టు బెంచ్ స్పష్టం చేసింది.

హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో 1,031 మంది పోటీ

చండీగఢ్ : అక్టోబర్ 5న జరిగే హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 1,031 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. ఈ ఎన్నికల కోసం మొత్తం 1,559 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. అయితే పరిశీలన తరువాత వీటిలో 1,221 మంది నామినేషన్లు మాత్రమే చెల్లుబాటు అవుతాయని అధికారులు గుర్తించారు. అయితే సోమవారం ఉపసంహరణ గడువు పూర్తయ్యే నాటికి వీరిలో 190 మంది తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. హర్యానాలో ఈ నెల 5 నుంచి 12 వరకూ నామినేషన్లు దాఖలు చేయడానికి గడువు ఉండగా, 13వ తేదీన నామినేషన్లు పరిశీలించారు.